RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
నిజం మా విజన్
18వ వసంతంలోకి

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :333 మంగళవారం , మార్చి 31, 2026, పేజీలు -20 వెల :5/-

# ఈగల్, హైడ్రా తరహాలో ఏర్పాటు ఆలోచన



తెలంగాణ పత్రిక ప్రతినిధి : ఈగల్, హైడ్రా తరహాలో ఆహార కల్తీ నియంత్రణకు సరికొత్త వ్యవస్థను తీసుకొస్తామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. దేశంలో చట్టాలను అధ్యయనం చేసి పకడ్బందీ వ్యవస్థను రూపొంది స్తామన్నారు. మరోవైపు పంటకు ధర నిర్ణయించే అవకాశం రైతుకు లేకుండా పోయిందని, వారి అవసరాలను ఆసరాగా చేసుకొని దళారులు దోపిడీ చేస్తున్నారని సీఎం వ్యాఖ్యానించారు. రైతుల హక్కులను కాపాడేందుకు కనీస మద్దతు ధర చట్టం తీసుకొచ్చినట్లు గుర్తు చేశారు. సోమవారం ఆయన మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడారు. నిత్యావసరాలను అక్రమం గా నిల్వ ఉంచడం హత్యానేరం కంటే ఎక్కువే. ప్రజలకు దొడ్డు బియ్యం ఇవ్వడం వల్ల ప్రయోజనం లేదని గ్రహించాం. 86 శాతం ప్రజలు సన్నబియ్యం పొందుతున్నారు. అర్హులందరికీ రేషన్‌కార్డు ఇచ్చాం.

- మిగతా2లో

## చర్చల ద్వారా సమస్యల పరిష్కారం

### నక్సల్స్ పై హోంమంత్రి అమిత్ షా ప్రకటన



తెలంగాణ పత్రిక ప్రతినిధి : చర్చల ద్వారానే ఏ సమస్యకైనా పరిష్కారం సాధ్యమని.. తుపాకులతో కాదని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. ప్రజలను చంపేవారు దేశభక్తులు ఎలా అవుతారని ప్రశ్నించారు. నక్సలైట్లు తమ సిద్ధాంతాన్ని కూడా విదేశాల నుంచి దిగుమతి చేసుకున్నారు' అని అమిత్ షా తెలిపారు. నక్సలైట్లకు ఆదర్శం భారతీయులెవరూ కాదు.. వారికి మావో ఆదర్శమని అమిత్ షా పేర్కొన్నారు. పార్లమెంట్‌లో ఆయన మాట్లాడుతూ.. మాట్లాడితే ప్రజాస్వామ్యం అంటారు కానీ హింసను ఎలా సమర్థిస్తారని ప్రశ్నించారు. కాంబోడియా, పెరూ, కొలంబియాలో భయంకర రక్తపాతం జరిగిందని పేర్కొన్నారు. దేశాభివృద్ధికి మావోయిస్టు సిద్ధాంతాలు, విధానాలు తీవ్ర ఆటంకం అన్నారు.

- మిగతా2లో

## ఖర్గ్ ద్వీపాన్ని స్వాధీనం చేసుకుంటాం

### అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సంచలన ప్రకటన



తెలంగాణ పత్రిక ప్రతినిధి : ఇరాన్‌కు అత్యంత కీలకమైన, ఆర్థిక జీవనాడి అయిన ఖర్గ్ ద్వీపాన్ని అమెరికా స్వాధీనం చేసుకునే అవకాశం ఉందని అగ్రరాజ్య అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. ఒక్కసారి తీవ్ర దాడులు మొదలుపెడితే, ఖర్గ్ ద్వీపాన్ని చాలా తేలికగా స్వాధీనం చేసుకుంటామని అన్నారు. ఖర్గ్ ద్వీపాన్ని స్వాధీనం చేసుకోవడం అమెరికాకు పెద్ద విషయం కాదు. మా ఎదుట చాలా

- మిగతా2లో

## సన్నబియ్యం పథకం క్రెడిట్ సీఎం రేవంత్ రెడ్డిదే



తెలంగాణ పత్రిక ప్రతినిధి : సన్నబియ్యం పథకం క్రెడిట్ సీఎం రేవంత్ రెడ్డిదేనని అన్నారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. మార్చి 30తో సన్నబియ్యం పంపిణీ పథకానికి ఏడాది పూర్తయింది. ఈ సందర్భంగా అసెంబ్లీ హాల్‌లో సీఎం రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు ,ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కలిసి లంచ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఉత్తమ్ సన్నబియ్యం ఆలోచన రేవంత్ రెడ్డిదేనన్నారు. రూ. 14560 కోట్లు సన్న బియ్యం కోసం ఖర్చుచేశామని చెప్పారు.

- మిగతా2లో

## నష్టాల్లో ఉన్న ప్రభుత్వ రంగసంస్థలను సమీక్షించాలి



తెలంగాణ పత్రిక ప్రతినిధి : తెలంగాణ ప్రభుత్వ రంగ సంస్థల కార్యకలపాలు, లాభ నష్టాలపై కాగ్ నివేదిక విడుదల అయింది. 2023 మార్చి వరకు పబ్లిక్ సెక్టార్ పనితీరుపై కంప్ట్రోలర్ అండ్ ఆడిటింగ్ జనరల్ కాగ్ కీలక వ్యాఖ్యలు చేసింది. ప్రభుత్వరంగ సంస్థలకు కాగ్ పలు సిఫారసులు చేసింది. నష్టాల్లో ఉన్న కంపెనీల పనితీరుని సమీక్షించాలని సూచించింది.

- మిగతా2లో

## ముంచుకొస్తున్న మంచినీటి సమస్య

### బాధితులకు కెటిఆర్ పరామర్శ



తెలంగాణ పత్రిక ప్రతినిధి : సీఎం రేవంత్ రెడ్డి పలుకుబడిని అడ్డుపెట్టుకుని అడ్డగోలుగా భూములు గుంజుకుంటున్నారని కేటీఆర్ విమర్శించారు. భూమి బౌండరీలను మార్చే ప్రయత్నం చేశారని ఆరోపించారు. మహేశ్వరం నియోజక వర్గంలో వేల ఎకరాలు కబ్జా చేస్తున్నారని తెలిపారు. అధికారులను అడ్డుపెట్టుకుని అరాచకపర్వం చేపడుతున్నారని మండిపడ్డారు. కోటి ఎకరాల

- మిగతా2లో

## జీవో 317ను వెంటనే రద్దు చేయాలి



తెలంగాణ పత్రిక ప్రతినిధి :

జీవో నం.317 బాధితులకు వన్‌టైం రిలీఫ్ కింద స్వస్థలాలకు ట్రాన్స్‌ఫర్ చేయాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కవిత బహిరంగ లేఖ రాశారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం 2021 డిసెంబర్ 6న జారీ చేసిన జీవో నం.317 వల్ల వేలాది మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని

- మిగతా2లో


## రాఘవ కన్‌స్ట్రక్షన్ అక్రమాల పై మండలిలో ఆందోళన



తెలంగాణ పత్రిక ప్రతినిధి : అసెంబ్లీ సమావేశాల సందర్భంగా శాసన మండలి నుంచి బీఆర్‌ఎస్ సభ్యులను కాంగ్రెస్ ప్రభుత్వం సస్పెండ్ చేసింది. ఒక్క రోజు సమావేశాలకు హాజరుకాకుండా బహిష్కరిస్తున్నట్లుగా మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రకటించారు. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి చెందిన రాఘవ కన్‌స్ట్రక్షన్ అవినీతి, అక్రమాల పై హౌస్ కమిటీ వేయాలని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు డిమాండ్ చేయడం

- మిగతా2లో

## అక్రమాల పొంగులేటిని బర్తరఫ్ చేయాల్సిందే



తెలంగాణ పత్రిక ప్రతినిధి : రాజ్యాంగం మీద ప్రమాణం చేసి ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాల్సిన మంత్రి పొంగు లేటి అవినీతి ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయని శాసన మండలి ప్రతిపక్ష నేత మధుసూదనాచారి అన్నారు. ప్రభుత్వా నికి కట్టాల్సిన డబ్బులు కట్టకుండా, ఎలాంటి అనుమతులు లేకుండా రాఘవ కన్‌స్ట్రక్షన్స్ కంపెనీ మైనింగ్ అక్రమాలకు పాల్పడిందని ఆయన ఆరోపించారు.

- మిగతా2లో

## పొంగులేటిని బర్తరఫ్ చేయండి

### గవర్నర్‌కు బిఆర్ఎస్ విజ్ఞప్తి



తెలంగాణ పత్రిక ప్రతినిధి : ప్రతిపక్షాన్ని సీఎం రేవంత్‌రెడ్డి బెదిరించే ప్రయత్నం చేస్తున్నారని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. రాఘవ కన్‌స్ట్రక్షన్స్ అంశంలో సభా సంఘం వేయాల ని కోరితే సీఐడీని అడ్డుపెట్టుకుని మంత్రి పొంగులేటిని రక్షించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. పార్టీ నేతలతో కలిసి లోక్‌భవన్‌లో గవర్నర్ శివప్రతాప్ శుక్లాను కేటీఆర్ కలిశారు.

- మిగతా2లో

## చిత్తశుద్ధి ఉంటే ఓవైసీ పై చర్య తీసుకోండి



తెలంగాణ పత్రిక ప్రతినిధి : హేట్ స్పీచ్ బిల్లుపై చిత్తశుద్ధి ఉంటే, మొదట తెలంగాణ ప్రభుత్వం అక్బరుద్దీన్ ఓవైసీ పై చర్యలు తీసు కోవాలని ఎంపీ లక్ష్మణ్ డిమాండ్ చేశారు. కానీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు. రాజ్యసభలో ఓబీసీ రిజర్వేషన్ల అంశాన్ని ప్రస్తావనకు తీసుకు వస్తే కాంగ్రెస్ సహా విపక్షాలు

- మిగతా12లో

## చర్చల ద్వారా సమస్యల పరిష్కారం

-మొదటిపేజీ తరువాయి

మావోయిస్టుల రక్తపాత సిద్ధాంతాన్ని ప్రజలంతా వ్యతిరేకిస్తున్నారు. బస్తర్‌లో నక్సల్స్ అనేక ఏళ్లపాటు సమాంతర ప్రభుత్వం నడిపారు. ఆయుధాలు వీడాలని బస్తర్ వెళ్లి పలుసార్లు కోరాం‘ అని అన్నారు. నక్సలిజం నశించాలని గిరిజనులు కూడా కోరుకుంటున్నారని అమిత్ షా స్పష్టం చేశారు. ‘నక్సలిజంపై పోరులో ప్రజలు కూడా మాకు అండగా నిలిచారు. వేల మంది సైనిక బలగాలు, పోలీసులను నక్సల్స్ చంపారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన సైనికులకు శ్రద్ధాంజలి ఘటిస్తున్నాం. ఇప్పుడు ప్రతి ఒక్కరూ అభివృద్ధినే కోరుకుంటున్నారు.. హింస కాదు. బస్తర్ యువకులను కలిశా వాళ్లందరూ నక్సలిజాన్ని వ్యతిరేకించారు. ప్రస్తుత సమాజంలో నక్సలిజానికి తావు లేదు. ఎన్డిఎ పాలనలో మారుమూల ప్రాంతాల్లోనూ అభివృద్ధి జరుగుతోంది. నక్సలైట్ల ఎజెండాలో అభివృద్ధి అన్నది లేదు. నక్సలైట్లు తమ ఉనికి కోసమే పోరాడుతున్నారు. నక్సలైట్లు.. భగత్‌సింగ్, బిర్సాముండా కారు. వాళ్లతో నక్సలైట్లను పోల్చకూడదు. ‘రోడ్లు, విద్యుత్ వంటి సదుపాయాలు లేకుండా గిరిజన ప్రాంతాలు ఎలా అభివృద్ధి చెందుతాయి. నక్సల్స్.. చిన్న పిల్లలకు తుపాకులు, ఆయుధ సామాగ్రి ఇచ్చారు. ఏజెన్సీ ప్రాంతాల యువత జీవితాలను నక్సల్స్ నాశనం చేశారు. నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో నిరక్షరాస్యత ఎక్కువగా ఉంది. విద్య, వైద్య, మౌలిక వసతులను కూడా నక్సల్స్ ధ్వంసం చేస్తున్నారు. మనం ప్రజాస్వామ్య దేశంలో ఉన్నాం.. రాజ్యాంగాన్ని స్వీకరించాం. ఆయుధాలు చేపట్టి ప్రజల ప్రాణాలు తీయాలని ఏ సిద్ధాంతాలు చెప్పాయి? ప్రజల ప్రాణాలు తీసే హక్కు ఎవరికీ లేదని నక్సల్స్ గ్రహించాలి. స్కూళ్లు, బ్యాంకులు, ఆస్పత్రులు తగలబెట్టేవారి వల్ల అభివృద్ధి ఎలా సాధ్యం? ఆయుధాలు చేతుల్లోకి తీసుకోవడం ఏ సమస్యకూ పరిష్కారం కాదు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల నుంచే నక్సలిజం అభివృద్ధి చెందింది. ఇందిరా గాంధీ వల్లే మావోయిస్టు పార్టీ అన్ని ప్రాంతాలకు విస్తరించిందని అమిషా ధ్వజమెత్తారు.

## సన్నబియ్యం పథకం క్రెడిట్ సీఎం రేవంత్ రెడ్డిదే

-మొదటిపేజీ తరువాయి

ఇపుడు పేదలు కడుపునిండా తింటున్నారని అన్నారు. 86 శాతం మంది జనాలకు సన్నబియ్యం ఇస్తున్నామని చెప్పారు. ఫుడ్ సెక్యూరిటీ చట్టానికి తెలంగాణలో న్యాయం చేస్తామన్నారు. ఎంత ఖర్చైనా సన్నబియ్యం పథకం కొనసాగిస్తామని తెలిపారు. రైతుల ఖాతాలో ఇప్పటి వరకు రూ.40వేల కోట్లు వేశామన్నారు ఉత్తమ్. ధాన్యం డబ్బులు 48 గంటల్లో రైతులకువేస్తున్నామని తెలిపారు.అడిగిన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇస్తున్నామన్నారు.

## ఖర్గ్ ద్వీపాన్ని స్వాధీనం చేసుకుంటాం

-మొదటిపేజీ తరువాయి

ఇరాన్ వద్ద ఆత్మరక్షణ కోసం ఇంకేమీ మిగలలేదని అనుకోవడం లేదు. కానీ, ఒక్కసారి మేం దాడి మొదలుపెడితే.. ఖర్గ్ ద్వీపాన్ని చాలా సులభంగా స్వాధీనం చేసుకుంటాం. ఇరాన్‌పై భూతల దాడులు చిట్టచివరి ఆప్షన్ మాత్రమే’ అని ట్రంప్ పేర్కొన్నారు  అంతేకాదు.. ఇరాన్ హర్మూజ్‌లో టోలు వసూలుచేస్తున్నట్లు వచ్చిన వార్తల పైనా ట్రంప్ స్పందించారు. అదే నిజమైతే అమెరికా దానిని రెండు నిమిషాల్లో మూసేయిస్తాయని భరోసా ఇచ్చారు. సౌదీ, ఖతార్, యూఏఈ, బహ్రెయిన్ దేశాలు ఇరాన్‌పై తిరగబడుతున్నాయన్నారు. ఇక అమెరికా యుద్ధనౌక యూఎస్ఎస్ ట్రిపోలి దాదాపు 3,500 మంది మెరైన్లతో పశ్చిమాసియాకు చేరుకొంది. ఇది ఈనెల 27న తమ సెంట్రల్ కమాండ్ పరిధిలోకి వచ్చినట్లు అధికారులు ధ్రువీకరించారు. యూఎస్ఎస్ ట్రిపోలిపై ఎఫ్-31లు సహా పలు యుద్ధ విమానాలను మోహరించవచ్చు. యూఎస్ఎస్ బాక్సర్‌తోపాటు శాన్‌డిగో నుంచి వచ్చిన ఇతర నౌకాదళ యూనిట్లు, అదనపు బలగాలూ పశ్చిమాసియాకు చేరుకున్నాయి.

## నష్టాల్లో ఉన్న ప్రభుత్వ రంగసంస్థలను సమీక్షించాలి

-మొదటిపేజీ తరువాయి

నష్టాల్లో ఉన్న కంపెనీలను ప్రోత్సాహకాలు ఇవ్వడం లేదా పూర్తిగా మూసివేయడం చేయాలని పేర్కొంది. అలాగే సింగరేణి కంపెనీకి కూడా పలు సూచనలు చేసింది. ఓబీఆర్ కాంట్రాక్టుల్లో భద్రతా నిబంధనలు మార్చాలని, బొగ్గు రవాణా ఛార్జీలను సమీక్షించాలని సూచించింది. తవ్విన గనులను తిరిగి నింపడానికి నది ఇసుకకు బదులు ప్రాసెస్ చేసిన బూడిద లేదా గనుల ఉపరితల పదార్థాలను వాడాలని తెలిపింది.రాష్ట్రంలో మొత్తం 83 ప్రభుత్వ రంగ సంస్థలు ఉన్నట్లు, వాటిలో 16 సంస్థలు మూతపడినట్టు లేదా లిక్విడేషన్‌లో ఉన్నట్టు నివేదిక వెల్లడించింది. మిగిలిన 67 సంస్థల్లో 49ఖాతాలు సమర్పించడంలో ఆలస్యం చేశాయని పేర్కొంది. దీంతో కేవలం 18 సంస్థల పనితీరే విశ్లేషణకు తీసుకున్నట్టు కాగ్ వెల్లడించింది. విశ్లేషణకు తీసుకున్న 18 సంస్థల్లో 11 నష్టాల్లో ఉన్నాయని, కేవలం 6 సంస్థలు మాత్రమే లాభాల్లో ఉన్నాయని కాగ్ తెలిపింది. తొమ్మిది సంస్థల నెట్ విలువ పూర్తిగా నష్టాలతో కరిగిపోయినట్టు వెల్లడించింది.71 సంస్థలు సమయానికి ఖాతాలు సమర్పించకపోవడంపై ఆందోళన వ్యక్తం చేసింది. 15 సంస్థల్లో 9 స్వతంత్ర డైరెక్టర్ల నియామకం చేయలేదని, ఎక్కడా ఇండిపెండెంట్ డైరెక్టర్ల సమావేశాలు నిర్వహించలేదని పేర్కొంది. 5 సంస్థల్లో ఆడిట్ కమిటీ లేదని, 9 సంస్థల్లో ఎన్ఆర్‌సీ కమిటీ ఏర్పాటు కాలేదని తెలిపింది.

## పొంగులేటిని బర్తరఫ్ చేయండి

-మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా పొంగులేటిపై ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ పెద్దలే గద్దలుగా మారి అవినీతికి పాల్పడుతున్నారని కేటీఆర్ విమర్శించారు. ఈ అంశంపై గవర్నర్‌కు ఫిర్యాదు చేశామని.. స్వతంత్ర విచారణకు ఆదేశించాలని కోరినట్లు చెప్పారు. మంత్రి పొంగులేటిని బర్తరఫ్ చేయాలని గవర్నర్‌ను కోరామన్నారు. గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాతో సోమవారం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు భేటీ అయ్యారు. లోక్ భవన్‌కు వెళ్లిన బీఆర్ఎస్ బృందం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మైనింగ్ అక్రమాలపై చర్యలు తీసుకోవాలని గవర్నర్‌కు వినతి పత్రం అందజేశారు. హైకోర్టు జడ్జితో విచారణ చేయించాలని విజ్ఞప్తి చేశారు. వేల కోట్ల ప్రజా సంపదను మంత్రి పొంగులేటి అక్రమ మైనింగ్ ద్వారా కొల్లగొడుతున్నారని బీఆర్ఎస్ శాసన సభా పక్ష బృందం ఆరోపించింది. ఈ సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, బీఆర్ఎస్ ఎల్పీ డిప్యూటీ లీడర్ హరీష్ రావు, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. ఆదివారం కూడా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మైనింగ్ వ్యవహారంపై అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఆందోళన చేసిన విషయం తెలిసిందే. మంత్రి పొంగులేటి రాఘవ కన్ స్ట్రక్షన్ ద్వారా అక్రమ మైనింగ్?కు పాల్పడుతూ ప్రభుత్వానికి ఆదాయానికి గండి కొడుతున్నారని బీఆర్ఎస్ ఆరోపించింది. రాఘవ కన్‌స్ట్రక్షన్స్ మైనింగ్‌పై వ్యవహారాలపై హౌస్ కమిటీ వేయాలని బీఆర్ఎస్ డిమాండ్ చేసింది. ఈ నేపథ్యంలో గత పదేండ్ల కాలంలో జరిగిన ప్రతి అక్రమ మైనింగ్ పై పూర్తిస్థాయిలో సీబీ సీ-ఐడీ విచారణకు ఆదేశిస్తున్నట్టు అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు.

# ఈగల్, హైడ్రా తరహాలో ఏర్పాటు ఆలోచన

-మొదటిపేజీ తరువాయి

రైతులకు లాభం చేకూర్చడమే కాదు..పేదల ఆకలి తీరుస్తున్నాం. సన్నబియ్యం పంపిణీతో బ్లాక్ మార్కెట్ మాఫియా తగ్గింది. వాణిజ్య పంటలవైపు రైతులను ప్రోత్సహిస్తున్నాం అని అన్నారు.పంట మార్పిడి విషయంలో రైతులపై ఒత్తిడి తీసుకురామని.. వారికి అవగాహన కల్పిస్తామని తెలిపారు. పేదలకు ఇచ్చే సన్న బియ్యం కోసం రూ.14,560 కోట్లు ఖర్చు పెడుతున్నామని, దాంట్లో కోతలు పెట్టమని స్పష్టం చేశారు. సన్న బియ్యం పక్కదారి పట్టడం లేదని తెలిపారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సన్న బియ్యంతో అసెంబ్లీలో అందరికీ మంచి భోజనం పెట్టారన్నారు. పేదలందరికీ ప్రభుత్వ పథకాలు కచ్చితంగా అందుతాయని పేర్కొన్నారు ముఖ్యమంత్రి. వరి వేస్తే ఉరే అని కేసీఆర్ అన్నారని.. తాము మాత్రం వరి వేస్తే బోనస్ ఇస్తున్నామని ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణలో భాగంగా 50 శాతం సీట్లు పెంచితే.. దక్షిణభారతదేశానికి తీవ్ర అన్యాయం జరుగుతుందని పునరుద్ఘాటించారు. దక్షిణాదిపై ఉత్తరాది ఆధిపత్యం చెలాయిస్తుంది. దక్షిణాదిలో ఒక్క సీటు రాకున్నా కేంద్రంలో సర్కారు ఏర్పాటు చేసుకోవచ్చు. రాష్ట్రాల సీట్ల మధ్య అంతరం.. పెంచిన తర్వాత కూడా అంతే ఉండాలి. నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణ పార్టీల సమస్య కాదు. 50శాతం సీట్ల పెంపుపై విస్తృతంగా చర్చ జరగాలన్నారు. పార్టీలకు అతీతంగా దక్షిణాదిలో కార్యాచరణ ఉండాలి. దేశంలో నియంత పాలన రాకూడదన్నదే నా ఉద్దేశం. దక్షిణాదికి బలం లేదని పెత్తనం చేస్తామంటే.. అది ఎంతకాలమో కొనసాగదు. జాతీయ పార్టీ అయినా, అన్యాయంపై మాట్లాడే స్వేచ్ఛ మాకుందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. దేశంలో నియోజకవర్గాల పునర్విభజనపై బీజేపీ ఎంపీ లక్ష్మణ్ ఏదేదో మాట్లాడుతున్నారని.. తెలంగాణలో రాష్ట్రపతి పాలన పెడతామని ఆయన అంటున్నారని మండిపడ్డారు. మరి బీజేపీ పాలిత రాష్ట్రాల్లో పెట్టరా? అంటూ ప్రశ్నించారు. నియోజకవర్గాల పునర్విభజనను 50 శాతం సీట్ల ప్రాతిపదికన చేస్తే దక్షిణ భారతదేశానికి అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ ఎంపీ లక్ష్మణ్ దీనిపై వితండవాదం చేస్తున్నారని ఆగ్రహించారు. 50 శాతం సీట్లు పెంచుతున్నామని చెప్పినా ఉత్తర భారతదేశానికి నేరుగా లాభం జరుగుతుందని ఆరోపించారు. యోజకవర్గాల పునర్విభజన జరిగితే సౌత్ ఇండియా అవసరం లేకుండా పోతుందని విమర్శించారు. ఇది పార్టీల సమస్య కాదని.. సౌత్ ఇండియా, ప్రజా సమస్యని చెప్పుకొచ్చారు. దక్షిణ భారత ప్రజల కోసం లక్ష్మణ్ రాజీనామా చేయాలని.. సౌత్, నార్త్ మధ్య అంతరం పెరగొద్దని హితవుపలికారు. తిరుగులేని పాలన వస్తే నియంతృత్వం వస్తుందని.. అది జరగటానికి వీల్లేదని తేల్చి చెప్పారు. దేశంలో బ్రూటల్ మెజార్టీ కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయని.. బీజేపీ నాయకులు దీనిపై అవగాహన తెచ్చుకోవాలని హితవుపలికారు. బాగా పని చేస్తున్న సౌత్ ఇండియాను శిక్షించాలని చూస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వల్లే తనకు గుర్తింపు వచ్చిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేసీఆర్ లేకపోతే తాను చేసిన మంచి పనులు ప్రజలకు తెలిసేవి కాదని చెప్పారు. రావణుడి చెడు వల్లే రాముడి గొప్పతనం తెలిసిందని చెప్పుకొచ్చారు. కేసీఆర్ విశ్రాంతి తీసుకొంటున్నారని అందరూ అంటున్నారని.. ఆయన్ను గృహ నిర్బంధం చేశారని తనకు అనుమానంగా ఉందన్నారు. రేపటి నుంచి రెండు రోజుల పాటు తాను కేరళలో ఎన్నికల ప్రచారం చేయనున్నట్లు తెలిపారు. తనకు, కేసీఆర్‌కు పోలిక లేదని.. ఎన్నికల వేళ తాము ఏం చెప్పామో అదే చేస్తున్నట్లు తేల్చి చెప్పారు. కేసీఆర్ చెప్పిన దానికి చేసిన దానికి సంబంధం లేదని.. ఆయన ఉండటం వల్లే తనకు పేరొచ్చిందని ఎద్దేవా చేశారు. అన్ని పథకాలు కలిపితేనే ప్రజాపాలన అని, రైతులకు అవగాహన కల్పించడంలో మీడియా కీలకపాత్ర పోషించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మీడియా సామాజిక బాధ్యత తీసుకోవాలని సూచించారు. రూ.500ల గ్యాస్ విధానంలో ఎలాంటి మార్పులు లేవని గుడ్ న్యూస్ చెప్పారు. కేంద్రం సెస్ పేరుతో వసూలు చేస్తున్న డబ్బులు రాష్ట్రానికి ఇవ్వడం లేదని.. 34 శాతం మాత్రమే తిరిగి ఇస్తున్నారని మండిపడ్డారు. కేంద్రానికి నచ్చిన రాష్ట్రాలకు మాత్రమే సెస్ ఇస్తున్నారని ఆరోపించారు.

# జీవో 317ను వెంటనే రద్దు చేయాలి

-మొదటిపేజీ తరువాయి

ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని లేఖలో పేర్కొన్నారు. జీవో 317ను వెంటనే రద్దు చేసి ఉద్యోగులకు సొంత జిల్లాల్లో పోస్టింగ్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. పీసీసీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు సీఎం రేవంత్ రెడ్డి కూడా ఈ అంశంపై అప్పటి సీఎం కేసీఆర్ లేఖ రాసిన విషయాన్ని కవిత గుర్తు చేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ.. జీవో 317ను సమీక్షించి బాధితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చిందన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో కూడా ఈ విషయాన్ని కాంగ్రెస్ స్పష్టంగా పొందుపరిచినట్లు కవిత పేర్కొన్నారు. ప్రస్తుత మంత్రివర్గంలో ఉన్న పలువురు నాయకులు గతంలో ఈ బాధితులకు న్యాయం చేస్తామని హామీలు ఇచ్చిన విషయాన్ని కవిత లేఖలో గుర్తు చేశారు. జీవో 317 వల్ల ఉద్యోగులు మానసిక క్షోభకు గురవుతున్నారని పేర్కొన్నారు. వెంటనే వన్ టైం రిలీఫ్ కింద ఉద్యోగులు, ఉపాధ్యాయులను స్థానికత ఆధారంగా స్వస్థలాలకు బదిలీ చేయాలని కోరారు. స్థానికతను గుర్తించే నిబంధనల్లో సమూల మార్పులు చేసి.. ఉద్యోగులకు సొంత జిల్లాల్లో పోస్టింగ్‌లు ఇవ్వాలని కవిత లేఖలో పేర్కొన్నారు. పీసీసీ అధ్యక్షుడి హోదాలో మీరు, ప్రస్తుత మీ మంత్రివర్గంలో ఉన్న పలువురు నాయకులు ప్రభుత్వ ఉద్యోగులను మానసిక క్షోభకు గురి చేస్తున్న జీవో నం.317 బాధితులకు న్యాయం చేస్తామని పలు సందర్భాల్లో హామీ ఇచ్చారని లేఖలో గుర్తు చేశారు. వెంటనే జీవో నం.317 బాధిత ఉద్యోగ, ఉపాధ్యాయులకు వన్ టైం రిలీఫ్ కింద వారి స్థానికత ఆధారంగా వారి స్వస్థలాలకు బదిలీ చేసేలా ఆదేశాలు జారీ చేయాలని కోరారు. అలాగే స్థానికతను గుర్తించే నిబంధనల్లోనూ సమూల మార్పులు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో జిల్లాల పునర్వ్యవస్థీకరణ తర్వాత అప్పటికే వివిధ ఉమ్మడి జిల్లాల్లో పని చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు సీనియారిటీ ప్రాతిపాదికన కొత్త జిల్లాల్లో పోస్టింగ్స్ ఇచ్చారు. సీనియారిటీకి ప్రాధాన్యత ఇచ్చే క్రమంలో ఎనిమిదేళ్లు, అంతకన్నా తక్కువ సర్వీస్ ఉన్న ఉద్యోగులు, టీచర్లు ఆయా ఉమ్మడి జిల్లాల్లో కొత్తగా ఏర్పాటు చేసిన ఏదో ఒక జిల్లాకు అలాట్ అయ్యారు. ఇలా ఉద్యోగులను కొత్త జిల్లాల వారీగా సర్దుబాటు చేయడానికి జీవో నం.317 తీసుకు వచ్చారు. . 2021 డిసెంబర్ 6న అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం జారీ చేసిన జీవో నం.317 ద్వారా వేలాది మంది ఉద్యోగులు ఇబ్బంది పడుతున్నారని, వెంటనే ఆ జీవోను రద్దు చేసి ఉద్యోగులకు వారి సొంత జిల్లాల్లో పోస్టింగ్స్ ఇవ్వాలని కోరుతూ పీసీసీ అధ్యక్షుడి హోదాలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్‌కి మీరు లేఖ రాసిన విషయం గుర్తు ఉండి ఉంటుందని భావిస్తున్నాం. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే జీవో నం.317ను సమీక్షించి బాధిత ఉద్యోగులకు న్యాయం చేస్తామని మీరు హామీ ఇచ్చారు. జీవో నం.317 బాధితుల సమస్యలకు పరిష్కారం కనుగొనేందుకు అప్పటి సీఎస్ శాంతి కుమారి ఆధ్వర్యంలో సబ్ కమిటీని ఏర్పాటు చేశారు. కానీ ఇప్పటి వరకు ఆ సబ్ కమిటీ నివేదిక ఏమయ్యిందో అర్థం కాని పరిస్థితి. శాంతి కుమారి కమిటీ ఇచ్చిన నివేదిక బయట పెడితే తప్ప జీవో నం.317 బాధితులు ఎంతమంది అనే విషయంపై స్పష్టత వచ్చే అవకాశం లేదు. సబ్ కమిటీ తన నివేదిక సమర్పించి ఏళ్లు గడుస్తున్నా ప్రభుత్వం దానిని బయట పెట్టకపోవడంలో ఆంతర్యం ఏమిటో చెప్పాలని కవిత తెలిపారు.

# ముంచుకొస్తున్న మంచినీటి సమస్య

-మొదటిపేజీ తరువాయి

రంగారెడ్డి జిల్లా వట్టినాగులపల్లిలో కేటీఆర్ సహా, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పర్యటించారు.మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి భూకబ్జా బాధితులను పరామర్శించారు. భూ కబ్జాలకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ పోరాడుతుందని బాధితులకు భరోసానిచ్చారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. వట్టనాగులపల్లిలో సతీశ్ షా కుటుంబం 60 ఏళ్లుగా ఉంటుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. రూ.1400 కోట్ల విలువ చేసే భూమిపై పొంగులేటి కన్ను పడిందని పేర్కొన్నారు. స్థలం ఇచ్చే ఉద్దేశం లేదని షా కుటుంబం తెలిపిందని అన్నారు. ఔటర్ రింగ్ రోడ్డులో మీ ల్యాండ్ పోయిందని బెదిరింపులకు గురి చేశారని చెప్పారు. ఓ అక్రమార్కున్ని అడ్డం పెట్టుకుని 27 ఎకరాల భూమిని గుంజుకునే ప్రయత్నం చేశారని మండిపడ్డారు. జేసీబీలతో వచ్చి గోశాలను కూల్చేశారని.. కాంపౌండ్ వాల్ కూలగొట్టారని అన్నారు. సతీశ్ షాను ఇక్కడే సజీవంగా పాతిపెడతామని బెదిరించారని తెలిపారు. అజీబుల్లా ఖాన్ అనే సిన్సియర్ అధికారి వీరికి రక్షణ కల్పించారని పేర్కొన్నారు. తెల్లారే ఆ నిజాయితీ పోలీసు అధికారిని ట్రాన్స్‌ఫర్ చేశారని చెప్పారు. దశాబ్దాలుగా ఇక్కడే ఉంటున్నామని వట్టినాగులపల్లి బాధితుడు సతీశ్ షా తెలిపారు. 1968 నుంచి భూములను సాగు చేసుకుంటున్నామని పేర్కొన్నారు. పొంగులేటి హర్ష రెడ్డి వచ్చి రోడ్డుకు స్థలం ఇవ్వాలని అడిగాడని చెప్పారు. అందుకు నిరాకరించడంతో కొన్ని రోజుల తర్వాత శ్రీనివాస్ రెడ్డి వచ్చారని తెలిపారు. ఒక్క నోటీసు కూడా ఇవ్వకుండా మా భూమి సర్వే చేయించాడని అన్నారు. సర్వే నోటీసులను హైకోర్టు కూడా కొట్టివేసిందని పేర్కొన్నారు. మా మనుషులపై దాడులు చేసి గూండాలు బెదిరించారని తెలిపారు. హైకోర్టుకు వెళ్తే పోలీస్ ప్రొటెక్షన్ ఇవ్వాలని ఆదేశించిందని తెలిపారు.దీపావళి పండుగ తర్వాత నుంచి చాలా ఆందోళనగా ఉన్నామని వట్టినాగులపల్లి బాధితురాలు పల్లవి షా తెలిపారు. మా భూమి ఇవ్వాలని పొంగులేటి మనుషులు కోరినా నిరాకరించామని పేర్కొన్నారు. మేం 50 ఏళ్లుగా ఇక్కడే ఉంటున్నాం.. మాకు వేరే జాగా వద్దని అన్నామని చెప్పారు. అక్కడిస్తాం.. ఇక్కడిస్తామని మమ్మల్ని ఎంతో మభ్యపెట్టారని తెలిపారు.

## అక్రమాల పొంగులేటిని బర్తరఫ్ చేయాల్సిందే

-మొదటిపేజీ తరువాయి

రాజ్యాంగం మీద ప్రమాణం చేసి ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాల్సిన మంత్రి పొంగులేటి అవినీతి ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయని శాసనమండలి ప్రతిపక్ష నేత మధుసూదనాచారి  అన్నారు. ప్రభుత్వానికి కట్టాల్సిన డబ్బులు కట్టకుండా, ఎలాంటి అనుమతులు లేకుండా రాఘవ కన్‌స్ట్రక్షన్స్ కంపెనీ మైనింగ్ అక్రమాలకు పాల్పడిందని ఆయన ఆరోపించారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై మధుసూదనాచారి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. సోమవారం ఉదయం గన్‌పార్క్ వద్ద మీడియాతో మాట్లాడుతూ.. మంత్రి పొంగులేటి అవినీతి మొత్తం సాక్ష్యాలతో సహా హరీశ్ రావు బయటపెట్టారని ఆయన తెలిపారు. ఈ ప్రభుత్వం దుర్మార్గ వైఖరితో బీఆర్ఎస్ శాసనసభ్యులను సస్పెండ్ చేసిందని మధుసూదనాచారి మండిపడ్డారు. ప్రభుత్వ ఆస్తులను కాజేస్తూ అక్రమాలకు పాల్పడుతున్న పొంగులేటిని వెంటనే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. స్వయంగా సీఎం కూడా ఈ అక్రమాల్లో భాగస్వామ్యంగా ఉన్నారని ఆరోపించారు. పొంగులేటిని తక్షణమే బర్తరఫ్ చేయాలని శాసన మండలిలో డిమాండ్ చేస్తామని తెలిపారు. ఈ ప్రభుత్వం రాజశేఖర్ రెడ్డిని ఆదర్శంగా తీసుకుంటున్నామని పదే పదే చెబుతోందని.. కానీ ఓబులాపురం మైనింగ్ కేసులో అక్రమాలు జరిగాయని చెప్పడంతో నాగం జనార్ధన్ రెడ్డితో సభా సంఘం వేశారని గుర్తు చేశారు. అదే విధంగా పొంగులేటి అక్రమాలపై కూడా సభా సంఘం వేయాలని మధుసూదనాచారి డిమాండ్ చేశారు. ఉదయం గన్‌పార్క్ వద్దకు చేరుకున్న బీఆర్ఎస్ శాసనమండలి సభ్యులు.. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్లకార్డుల ప్రదర్శిస్తూ నిరసన తెలిపారు. మంత్రుల అవినీతిపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరపించాలని డిమాండ్ చేశారు. అక్రమ మైనింగ్‌కు పాల్పడిన మంత్రి పొంగలేటి శ్రీనివాస్ రెడ్డిని వెంటనే బర్తరఫ్ చేయాలంటూ ప్లకార్డులతో బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు నిరసన తెలిపారు.

## రాఘవ కన్‌స్ట్రక్షన్ అక్రమాలపై మండలిలో ఆందోళన

-మొదటిపేజీ తరువాయి

అసెంబ్లీ సమావేశాల సందర్భంగా శాసన మండలి నుంచి బీఆర్ఎస్ సభ్యులను కాంగ్రెస్ ప్రభుత్వం సస్పెండ్ చేసింది. ఒక్క రోజు సమావేశాలకు హాజరుకాకుండా బహిష్కరిస్తున్నట్లుగా మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రకటించారు. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి చెందిన రాఘవ కన్‌స్ట్రక్షన్ అవినీతి, అక్రమాలపై హౌస్ కమిటీ వేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు డిమాండ్ చేయడంతో కాంగ్రెస్ ప్రభుత్వం వారిని సస్పెండ్ చేసింది. అసెంబ్లీ సెషన్ ముగిసేవరకూ సమావేశాలకు హాజరుకాకుండా బహిష్కరించింది. దీంతో పొంగులేటి కంపెనీ అవినీతిపై మండలిలో బీఆర్ఎస్ సభ్యులు డిమాండ్ చేశారు. పొంగులేటిని మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో అవినీతిపై సమాధానం చెప్పలేని కాంగ్రెస్ ప్రభుత్వం ఏకంగా మండలి బీఆర్ఎస్ సభ్యులను సస్పెండ్ చేసింది. తెలంగాణ రాష్ట్ర చరిత్రలోనే ఇలా మండలి సభ్యులపై సస్పెన్షన్ వేటు పడటం ఇదే తొలిసారి కావడం గమనార్హం. కాగా, సస్పెన్షన్‌కు నిరసగా బీఆర్ఎస్ మండలి సభ్యులు చైర్మన్ పోడియం వద్ద నిరసన తెలిపారు. ఈ క్రమంలో మండలి సభ్యులను మార్షల్స్ బలవంతంగా లాక్కెళ్లారు. అక్రమ మైనింగ్ అంశంలో రాఘవ కన్‌స్ట్రక్షన్స్ వ్యవహారంపై సభా సంఘం వేయాని.. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని బర్తరఫ్ చేయాలని నినాదాలు చేశారు. ఛైర్మన్ పోడియం వద్దకు వచ్చి ప్లకార్డులు పట్టుకుని ఎమ్మెల్సీలు నిరసన తెలిపారు. దీంతో మంత్రి శ్రీధర్‌బాబు స్పందిస్తూ ఈ అంశంపై సీఐడీ విచారణకు ఆదేశిస్తున్నట్లు శాసనసభలో సీఎం రేవంత్ స్పష్టం చేశారని చెప్పారు. సభ సజావుగా సాగేందుకు బీఆర్ఎస్ సభ్యులు సహకరించాలని కోరారు. మరోవైపు మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి కూడా సభా కార్యక్రమాల నిర్వహణకు సహకరించాలని పదే పదే కోరారు. పెద్దల సభ గౌరవాన్ని కాపాడాలని శ్రీధర్‌బాబు విజ్ఞప్తి చేశారు. సోమవరంతో అసెంబ్లీ సమావేశాలు ముగియనున్నాయి.

# ఆర్టీఐ చట్టానికి తూట్లు పొడుస్తున్న అధికారులు

**-నాగిరెడ్డిపేట్ మండలంలో వింత ధోరణి...**


**ఇష్టా రీతిన డబ్బులు అడుగుతూ బేదరకొడుతున్న అధికారులు..**

**- కరువైన జిల్లా అధికారుల పర్యవేక్షణ..**

కామారెడ్డి మార్చి 30 (జిల్లా ప్రతినిధి)



ప్రజాస్వామ్యంలో పారదర్శకత, జవాబుదారీతనం కోసం తీసుకువచ్చిన సమాచార హక్కు చట్టం-2005 నాగిరెడ్డిపేట్ మండలంలో అభాసుపాలవుతోంది. చట్టంపై కనీస అవగాహన లేని అధికారుల వల్ల సమాచారం కోరిన సామాన్యులు, సామాజిక కార్యకర్తలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోంది. నిబంధనలను తుంగలో తొక్కి, వింత పోకడలతో కాలయాపన చేస్తున్న అధికారుల తీరుపై ఇప్పుడు సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.వివరాల్లోకి వెళితే నాగిరెడ్డిపేట్ మండలం, జప్తి జన్కంపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ ఆర్టీఐ కార్యకర్త రమేష్, గ్రామ పంచాయతీకి సంబంధించిన కొన్ని కీలక రికార్డులు మరియు నిధుల వినియోగంపై సమాచారం కోరుతూ పౌర సమాచార అధికారి కి దరఖాస్తు చేసుకున్నారు. చట్టం ప్రకారం.. ఏదైనా దరఖాస్తు అందిన 30 రోజుల వ్యవధిలో కోరిన సమాచారాన్ని అందించాలి. ఒకవేళ ఆ గడువు దాటితే, సదరు సమాచారాన్ని దరఖాస్తుదారునికి పూర్తి ఉచితంగా అందజేయాలన్నది చట్టంలోని సెక్షన్ 7(6) స్పష్టంగా చెబుతోంది. కానీ, జప్తి జన్కంపల్లి పంచాయతీ అధికారి 30 రోజుల గడువు ముగిసిన తర్వాత నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడమే కాకుండా, సమాచారం కావాలంటే నిర్దేశించిన రుసుము చెల్లించాలని రమేష్‌కి గడువు దాటిన తర్వాత సమాధానం ఇచ్చాడు. ఇది చట్ట ఉల్లంఘన అని తెలిసినా, అధికారులు మొండిగా వ్యవహరించడం గమనార్హం. మొదటి అప్పీలేట్ అధికారి 'విడ్డూరపు' ఆదేశాలు పౌర సమాచార అధికారి తీరుపై అసంతృప్తి చెందిన రమేష్, న్యాయం కోసం మండల స్థాయిలోని మొదటి అప్పీలేట్ అధికారిని ఆశ్రయించారు. క్షేత్రస్థాయి అధికారి చేసిన తప్పు నిర్ణయాన్ని వెలువరించారు. ”అనివార్య కారణాల వల్ల మీకు సమాచారం ఇవ్వడంలో ఆలస్యం జరిగింది. కావున మీరు అధికారి నిర్ణయించిన రుసుము చెల్లించి సమాచారం పొందండి” అని సదరు అధికారి తీర్పునివ్వడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. చట్టంలో ఎక్కడా లేని "అనివార్య కారణాలు" అనే పదాన్ని వాడుతూ, చట్టబద్ధమైన హక్కును కాలరాయడంపై కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల మధ్య ఉన్న అంతర్గత ఒప్పందాల వల్లే ఇలాంటి వింత తీర్పులు వస్తున్నాయని రమేష్ ఆరోపించారు. జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు: పారదర్శకత ఏది? ఈ వ్యవహారంపై కార్యకర్త రమేష్ జిల్లా కలెక్టర్‌కు అధికారికంగా ఫిర్యాదు చేశారు. జిల్లా వ్యాప్తంగా ఇదే తరహా ధోరణి కొనసాగుతోందని, సమాచార



దరఖాస్తుదారులను భయపెట్టడానికో లేదా విసిగించడానికో "డబ్బుల సాకు" చెప్తున్నారని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. చట్టాన్ని తప్పుగా వివరిస్తూ, నిబంధనలు ఉల్లంఘించిన నాగిరెడ్డిపేట్ మండల అధికారి మరియు పంచాయతీ కార్యదర్శిపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలి అని ఆయన కోరారు. అలాగే అతనికి కావాల్సిన న్యాయం చట్టప్రకారం 30 రోజులు దాటినందున, వెంటనే ఉచితంగా సమాచారం అందజేయాలి అని విన్నవించుకున్నాడు. రమేష్ మాట్లాడుతూ జిల్లాలోని మండల, గ్రామ స్థాయి అధికారులకు సమాచార హక్కు చట్టంపై ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించాలి అలా చేయడం వలన ప్రభుత్వ అధికారులకు అవగాహన పెరిగి ఈ చట్టాన్ని పారదర్శకంగా అమలు చేసే అవకాశం ఉంటుంది అని కోరారు. ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచారాన్ని పారదర్శకంగా ఉంచి, సామాన్యులకు సమాచార హక్కు చట్టానికి లోబడి జవాబుదారీగా ఉండేలా చూసుకోవాలని జిల్లా అధికారులకు విన్నవించుకున్నాడు.అధికారులు చట్టాన్ని చుట్టంగా మార్చుకుంటే ప్రజాస్వామ్యానికి అర్థం ఉండదు. ఒక సామాజిక కార్యకర్తకే ఇలాంటి చేదు అనుభవాలు ఎదురైతే, ఇక సామాన్యుడి పరిస్థితి ఏంటన్నది ప్రశ్నార్థకంగా మారింది. జిల్లా కలెక్టర్ ఈ విషయంలో జోక్యం చేసుకుని, నాగిరెడ్డిపేట్ మండలంలో జరుగుతున్న ఈ "వింత ధోరణి"కి అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు.

# ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**-అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి**

పెద్దపల్లి,ప్రతినిధి మార్చి 30 ( తెలంగాణ పత్రిక )

అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షసంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి.వేణుతో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. పెద్దపల్లి మండలం రంగా పూర్ గ్రామానికి చెందిన గండు రాజయ్య గ్రామంలో తనకు ఎకరం 5 గంటల వ్యవసాయ భూమి ఉందని, వి ఎస్ బి బ్రిక్స్ నుంచి వచ్చే దుమ్ము ధూళి బూడిద వల్ల తన పొలంలో పండే కూరగాయల పంటకు నష్టం వస్తుందని, వి ఎస్ బి బ్రిక్స్ పై చట్టరిత్యా చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ పెద్దపల్లి కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పెద్దపల్లి పట్టణం హనుమాన్ నగర్ కు చెందిన ఎర్రం వర లక్ష్మి తనకు ఇద్దరు కుమారులు ఇద్దరు కుమార్తెలు ఉన్నారని, తనను ఎవరు చూసుకోవడం లేదని వృద్ధుల పోసిన సంరక్షణ చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఆర్డిఓ పెద్దపల్లి కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.పెద్దపల్లి పట్టణానికి చెందిన కుమారస్వామి తమకు అనేక ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయని ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పీడీ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.సుల్తానాబాద్ మండలం నీరుకుల గ్రామానికి చెందిన ఎర్రబెల్లి



రాజేశ్వర రావు గ్రామ శివారు సర్వే నెంబర్ 330 నుంచి 331 లో గల కాలువలో మట్టి తీయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఈఈ ఇరిగేషన్ అధికారి కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి పట్టణం విద్యానగర్ కు చెందిన విటల్ తమకు గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు అమలు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా మున్సిపల్ కమిషనర్ కు రాస్తూ విచారించి అర్హత మేరకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# యువతకు చెల్లింపు ఇంటర్న్‌షిప్ అవకాశాలను... సద్వినియోగం చేసుకోవాలి

**-జిల్లా పరిశ్రమల అధికారి ఎ. కీర్తి కాంత్**

పెద్దపల్లి, ప్రతినిధి మార్చి-30 ( తెలంగాణ పత్రిక )

జిల్లా పరిశ్రమల కేంద్రం, పెద్దపల్లి పరిధిలోని అర్హత కలిగిన యువతకు ప్రైమ్ మినిస్టర్ ఇంటర్న్‌షిప్ స్కీమ్ (రౌండ్-3) కింద దరఖాస్తులు ఆహ్వానించబడుతున్నాయని జిల్లా పరిశ్రమల అధికారి ఎ. కీర్తి కాంత్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకం మినిస్ట్రీ ఆఫ్ కార్పొరేట్ అఫైర్స్ ఆధ్వర్యంలో అమలు చేయబడుతూ, దేశంలోని ప్రముఖ కంపెనీలలో చెల్లింపుతో కూడిన ఇంటర్న్‌షిప్ అవకాశాలు కల్పించబడుతున్నాయని, దీని ద్వారా యువతకు పరిశ్రమల అనుభవం మరియు నైపుణ్యాభివృద్ధి పొందే అవకాశం లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ పథకం కింద ఎంపికైన అభ్యర్థులకు చేరిక సమయంలో ఒకమారు 6,000 గ్రాంట్, ప్రతి నెల 9,000 ఆర్థిక సహాయం అందించబడుతుందని తెలిపారు. ఇంటర్న్‌షిప్ కాలం 6 లేదా 9 నెలలు ఉండి, ప్రముఖ సంస్థల్లో ప్రత్యక్ష అనుభవం పొందే అవకాశం ఉంటుందని వివరించారు. అభ్యర్థుల వయస్సు 18 నుండి 25 సంవత్సరాల మధ్య ఉండాలని, పూర్తికాల ఉద్యోగంలో ఉండకూడదని సూచించారు. 2026-27 సంవత్సరానికి దరఖాస్తులు ప్రారంభమైనందున అర్హత కలిగిన యువత https://pminternship.mca.gov.in వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలని తెలిపారు.



మరింత సమాచారం కోసం టోల్ ఫ్రీ నంబర్ 1800 116 090 ద్వారా సంప్రదించవచ్చని, జిల్లాలోని యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ భవిష్యత్తుకు బలమైన పునాది ఏర్పరచుకోవాలని జిల్లా పరిశ్రమల అధికారి ఎ.కీర్తి కాంత్ ఒక ప్రకటనలో కోరారు.

## మాజీ జడ్పీటీసీ, ఏఎంసీ చైర్‌పర్సన్ గ్యార లక్ష్మి మృతి

కామారెడ్డి, మార్చి 30, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లాఉమ్మడి మాచారెడ్డి మండల మాజీ జడ్పీటీసీ, కామారెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్‌పర్సన్ గ్యార లక్ష్మి సోమవారం ఉదయం మృతి చెందారు. కామారెడ్డి జిల్లాఉమ్మడి మాచారెడ్డి మండల మాజీ జడ్పీటీసీ, కామారెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్‌పర్సన్ గ్యార లక్ష్మి సోమవారం ఉదయం మృతి చెందారు. వారం రోజుల క్రితం గ్యార లక్ష్మికి బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో హైదరాబాద్‌లోని కిమ్స్ ఆస్పత్రిలో చేర్పించారు. అయితే చికిత్స పొందుతూ ఈ రోజు(మార్చి 30) ఉదయం 10 గంటల ప్రాంతంలో ఆమె తుది శ్వాస విడిచారు. ఇటీవల ఆమె కూతురు గ్యార అఖిల కామారెడ్డి మున్సిపల్ కౌన్సిలర్ గా గెలుపొందారు. దీంతో ఆమె స్వగ్రామం పోతారంతో పాటు ఉమ్మడి మాచారెడ్డి మండలంలో, కామారెడ్డి జిల్లా కేంద్రంలో విషాదఛాయలు అలుముకున్నాయి. కాగా మంగళవారం ఆమె స్వగ్రామమైన పోతారంలో అంత్యక్రియలు జరగనున్నాయి.

## మాజీ జడ్పీటీసీ, ఏఎంసీ చైర్‌పర్సన్ గ్యార లక్ష్మి మృతి

కామారెడ్డి, మార్చి 30, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లాఉమ్మడి మాచారెడ్డి మండల మాజీ జడ్పీటీసీ, కామారెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్‌పర్సన్ గ్యార లక్ష్మి సోమవారం ఉదయం మృతి చెందారు. కామారెడ్డి జిల్లాఉమ్మడి మాచారెడ్డి మండల మాజీ జడ్పీటీసీ, కామారెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్‌పర్సన్ గ్యార లక్ష్మి సోమవారం ఉదయం మృతి చెందారు. వారం రోజుల క్రితం గ్యార లక్ష్మికి బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో హైదరాబాద్‌లోని కిమ్స్ ఆస్పత్రిలో చేర్పించారు. అయితే చికిత్స పొందుతూ ఈ రోజు(మార్చి 30) ఉదయం 10 గంటల ప్రాంతంలో ఆమె తుది శ్వాస విడిచారు. ఇటీవల ఆమె కూతురు గ్యార అఖిల కామారెడ్డి మున్సిపల్ కౌన్సిలర్ గా గెలుపొందారు. దీంతో ఆమె స్వగ్రామం పోతారంతో పాటు ఉమ్మడి మాచారెడ్డి మండలంలో, కామారెడ్డి జిల్లా కేంద్రంలో విషాదఛాయలు అలుముకున్నాయి. కాగా మంగళవారం ఆమె స్వగ్రామమైన పోతారంలో అంత్యక్రియలు జరగనున్నాయి.

## సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం కోసం విరాళాల సేకరణ



ఇల్లంతకుంట మార్చి 30 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండల కేంద్రంలో నిర్మించ తల ెట్టిన సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ప్రతిష్ఠ కోసం గౌడ సంఘం ఆధ్వర్యంలో విరాళాల సేకరణ కొనసాగుతోంది. మండలంలోని ప్రతి గ్రామాన్ని సందర్శించి విరాళాలు సేకరించాలని నిర్ణయించిన నేపథ్యంలో సోమవారం జవారిపేట గ్రామంలో విరాళాల సేకరణ చేపట్టారు.మండల గౌడ సంఘ అధ్యక్షుడు గజ్జల రాజశేఖర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి కొయ్యడ రాజయ్య ఆధ్వర్యంలో సభ్యులు ముంజ భాస్కర్, బండారి శ్రీనివాస్ తదితరులు గ్రామాన్ని సందర్శించారు. గ్రామ గౌడ సంఘ అధ్యక్షుడు మెరుగు తిరుపతి గౌడ్, ఉపాధ్యక్షుడు ముత్యం బాలగౌడ్ తదితరుల సహకారంతో జవారిపేట గ్రామ గౌడ సంఘ సభ్యులు రూ.10,116 విరాళంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో మెరుగు భాస్కర్ గౌడ్, మెరుగు లక్ష్మిరాజం గౌడ్, మెరుగు రాజు గౌడ్, ముత్యం రాజు గౌడ్, ముత్యం రాములు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ముధోల్ వారపు సంత వేలం రూ.2.21 లక్షలు



ముధోల్:30మార్చి(తెలంగాణ పత్రిక)

ముధోల్ వారపు సంత (కూరగాయాల సంత) రూ.2.21 లక్షలకు బోస్కె సాయినాథ్ దక్కించుకున్నాడు. సోమవారం మండలకేంద్రమైన ముధోల్‌లో 2026-2027 సంవత్సరానికి గాను వారపు సంత వేలంపాటను ఈఓ అన్వర్ అలీ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ ఆవరణలో బహిరంగ వేలం నిర్వహించారు. గ్రామానికి చెందిన నలుగరు వేలం పాటలో పాల్గొన్నారు. దింతో బోస్కె సాయినాథ్ రూ.2.21 లక్షలకు దక్కించుకున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలోసర్పంచ్ షబానా ఎజాజ్ ఉద్దీన్, ఉప సర్పంచ్ కోరి లావణ్య సాయినాథ్, వార్డ్ సభ్యులు విశ్వంబర్,బాసీర్, ముజీబ్, జానిక్,అబ్దుల్ ఖాళీక్, ముత్యాల ముత్తవ్వ సతీష్,నర్మదా గంగాధర్, లక్ష్మి విష్ణు,నాజీయా బేగం అఫ్రోజ్ ఖాన్, రేణుక సాయినాథ్, వీడిసీ అధ్యక్షులు విట్టల్, మాజీ ఉప సర్పంచ్ దశరథ్,నాయకులు కిషన్ పటేల్, ఇమ్రాన్ ఖాన్,పంచాయతీ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ లలో సమస్యల గురించి ప్రజావాణిలో వినతిపత్రం

-కలెక్టర్ కు వినతి పత్రం అందించిన మాజీ కౌన్సిలర్ హనుమాండ్ల జయశ్రీ

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) మార్చి 30



డబుల్ బెడ్ రూం లోని 520 లొకేషన్ లో గల సమస్యల గురించి కాలనీవాసులతో కలిసి కలెక్టర్ కి ప్రజావాణిలో వినతి పత్రం అందించిన మాజీ కౌన్సిలర్ హనుమాండ్ల జయశ్రీ. ఈ సందర్భంగా జయ శ్రీ మాట్లాడుతూ డ్రైనేజీ నిర్మాణం చేసి మురికి నీరు బయటకు పంపే విధానం ఎండ్లు గడుస్తున్న పూర్తి చేయకపోవడం మూలాన దోమలు పెరిగి పిల్లలకి పెద్దలకి జ్వరాలు వ్యాప్తి చెందుతున్నాయని, కరెంటు పోల్స్ ఉన్నా కూడా వాటికి కనెక్షన్ ఇవ్వకపోవడం మూలాన కాలనీ అంధకారమయంగా మారిందని, బోర్ వేసి దానికి కనెక్షన్ ఇవ్వకపోవడం మూలాన మిషన్ భగీరథ నీరు రాక వేసవికాలంలో నీటికి ఇబ్బందిగా ఉందని, అలాగే గతంలో స్థల సేకరణలో భాగంగా రోడ్డుకు అడ్డంగా ఉందని ఒకచోట గోడ కట్టగా అది తీసివేయాలని, మున్సిపల్ అధికారులు 99 రోజుల కార్యక్రమంలో భాగంగా డబుల్ బెడ్ రూమ్ కాలనీలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని ఈ సందర్భంగా కాలనీవాసులు కలెక్టర్ కి విన్నవించారు. ఈ కార్యక్రమంలో కిషన్, గణేష్, స్వామి, సుమన్,పవన్, విమల, పరుశురాం, సోహెల్, లావణ్య, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి

-పలు సమస్యలపై వినతులు స్వీకరించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్.



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) మార్చి 30

సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపుకలెక్టర్ ఆర్డీఓలతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు మండలాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు, సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈరోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 74 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ బి.ఎస్.లత,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.రాజ గౌడ్, జగిత్యాల, కోరుట్ల,మెట్ పెల్లి ఆర్డీవోలు మధు సూదన్, జీవాకర్ రెడ్డి నరసింహారావు,వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ రోజు మాజీ సర్పంచ్ లు ఇచ్చిన అసెంబ్లీ ముట్టడి పిలుపు మేరకు పోలీసులు ముందస్తు అరెస్ట్ చేయడం సిగ్గుచేటు



తెలంగాణ పత్రిక బోధన్ మండలం. మార్చి 30.

బోధన్ మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులను అసెంబ్లీ ముట్టడి కారణంగా ముందస్తు అరెస్టు తీసిన బోధన్ రూరల్ ఎస్సై మ చందర్ రెడ్డి చేతకాని ప్రభుత్వం,సిగ్గుశరం లేని ప్రభుత్వం, మాజీ సర్పంచ్ల పదవీ కాలం ముగిసి రెండున్నర సంవత్సరాలు గడిచిన పెండింగ్ బిల్లులు చెల్లించకుండ మాటి,మాటికి అరెస్ట్ లు చేయడం పిరికిపంద చర్య. దమ్ముంటే చేతనైతే పెండింగ్ బిల్లులు చెల్లించి చూపించండి. చేతకాక పోతే రాజీనామా లు చేసి మూసుకొని ఇండ్లల్లో కూర్చోండి. కేంద్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు వేల కోట్ల రూపాయలు నిధులు విడుదల చేసినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం మాజీ సర్పంచ్లకు ఇవ్వాల్సిన పెండింగ్ బకాయిలు చెల్లించక పోగా ఈ అరెస్ట్లు చేయడం చాలా దురదృష్టం. ఈ అసెంబ్లీ సమావేశాలు ముగిసే లోపు మాజీ సర్పంచ్ల పెండింగ్ బిల్లులు చెల్లించక పోతే అసెంబ్లీ ముట్టడి కాదు ఇంకా తీవ్ర మైన చర్యలు చేపడతాం అని డిమాండ్ చేస్తున్నాం. అరెస్ట్ చేసిన మాజీ సర్పంచ్లలో సిర్ప సుదర్శన్, నానా పటేల్,కోర్వ గంగాధర్, తారాచంద్, గంగారాం లు ఉన్నారు.

# ఐజ పట్టణ పలు సమస్యలపై కలెక్టర్ గారిని కలిసిన ప్రజాసంఘాల నాయకులు, అఖిలపక్ష కమిటీ నాయకులు



జోగులాంబ గద్వాల జిల్లా, (తెలంగాణ పత్రిక)మార్చి 30

ఐజ అఖిలపక్ష కమిటీ నాయకులం గత 3 సంవత్సరాల నుండి నేటి వరకు ఐజ పట్టణంలో ప్రధాన సమస్యలను ప్రతి ఆరు నెలలకు ఒకసారి కలెక్టర్ గారీ దృష్టికి తీసుకెళ్తున్నాం. అయినా ప్రభుత్వం నుండి పాలకుల నుండి ఎలాంటి స్పందన లేదు. మళ్లీ ఈ సమస్యలను మీ దృష్టికి తీసుకు వస్తున్నాం. కనక మానవతా దృక్పథంతో మీకున్న అధికారంతో సమస్యలను పరిష్కరిస్తారని కోరుకుంటున్నాం. ఐజ మున్సిపాలిటీ కేంద్రం రోజురోజుకు జనాభాపరంగా, ఆర్థిక పరంగా అభివృద్ధి చెందుతూనే ఉంది. అయితే పట్టణ అభివృద్ధిలో వెనకబడి ఉందని చాలా స్పష్టంగా కనిపిస్తున్నది. ఐజ పట్టణ కొత్త బస్టాండ్ ప్రాంతం వేల కోట్ల రూపాయల ఆదాయం ఉన్న సిసి రోడ్డు కరివై ఉన్నది. అలాగే ఐజ మున్సిపాలిటీ కేంద్రంలో 30 పడకల ఆసుపత్రిని నిర్మించారు. ఇప్పటివరకు ప్రారంభానికి నోచుకోలేక రోగులు ప్రైవేటు దావకానలకు వెళ్లి వేలకు వేల రూపాయలు చెల్లించి రావాల్సివస్తుంది. అలాగే పట్టణంలో బస్తీ దావకానలను నిర్మించారు. వాటిని ప్రారంభించలేదు. అలాగే ఐజ అంబేద్కర్ విగ్రహం సర్కిల్ లో ముందున్న సామూహిక మార్కెట్ సముదాయాన్ని గత ప్రభుత్వం హడావిడిగా ప్రారంభించారు. కానీ అది ఇంత వరకు ప్రజలకు వినియోగములో లేదని మీకు మళ్లీ ఒకసారి గుర్తు చేస్తున్నాం. కనుక ఈ సమస్యలపై మీరు వెంటనే స్పందించి సకాలంలో వీటన్నిటిని కూడా ప్రజలకు వినియోగం లోకి తీసుకొస్తారని ఆశిస్తున్నాం. 30 పడకల ఆసుపత్రి ప్రారంభం మాదిగ వాడలోని 4వ వార్డులో బస్తీ దవాఖాన ప్రారంభం. మన ఊరు మన బడి పథకం కింద మాదిగ వాడలోని స్కూల్ భవనము నిర్మాణం మధ్యలోనే నిలిచిపోవడం. ఐజ కొత్త బస్టాండ్ లో సీసీ రోడ్లు నిర్మాణం. కొత్త బస్టాండులో ప్రయాణికులకు నీడ కొరకు నెట్టును ఏర్పాటు



చేయడం. అలాగే అంబేద్కర్ విగ్రహం ఎదురుగా ఉన్న సామూహిక మార్కెట్ సముదాయాన్ని ప్రజలకు వినియోగం లోకి తీసుకురావడం. పై సమస్యలపై మీరు దృష్టి సారించి ప్రజలకు వినియోగంలోకి తీసుకొస్తారని కోరుచు ఆశిస్తున్నాం. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఐజ ఆంజనేయులు, ఎస్పీ హనుమంతు, ఐజ మున్సిపల్ కౌన్సిలర్ యోగేంధర్, కాంగ్రెస్ నాయకులు మైనర్ బాబు, ఉప్పల దేవన్న, బేడ బుడగ జంగం జిల్లా అధ్యక్షులు అశ్వ మారెప్ప, గాజుల వెంకటేష్, భాస్కర్ భీమ్ ఆర్మీ నాయకులు మాచర్ల ప్రకాష్, బీఎస్పీ నాయకులు, ఎస్ రాజు, మోజెస్, పచ్చర్ల రాజు, కొత్తపల్లి జమ్మన్న, విశ్రాంత ఉద్యోగులు ప్రభాకర్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ పి వి వ్యాక్సిన్ వేయిద్దాం

-గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ ను నివారిద్దాం..

-మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు

-హెచ్‌పివి వ్యాక్సిన్‌ను సద్వినియోగం చేసుకోవాలి

చండూర్ తెలంగాణ పత్రిక మార్చి 30

చండూరు మహిళల్లో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణకు ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తున్న హెచ్ పి వీ వ్యాక్సిన్ కేంద్రాన్ని సోమవారం నాడు చండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు ప్రారంభించారు.,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హెచ్‌పివి వ్యాక్సిన్ తీసుకోవడం ద్వారా మహిళల్లో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌ను సమర్థవంతంగా నివారించవచ్చని తెలిపారు. ప్రైవేట్ ఆసుపత్రులలో ఈ వ్యాక్సిన్‌కు వేల రూపాయలు ఖర్చవుతుండగా,



ప్రభుత్వ ఆసుపత్రులలో దీనిని పూర్తిగా ఉచితంగా అందిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. అర్హులైన బాలికలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. చండూరు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మాస రాజు మాట్లాడుతూ, 14 నుంచి 15 ఏళ్ల వయస్సు గల బాలికలకు వారి తల్లిదండ్రుల సమక్షంలో



హెచ్‌పివి వ్యాక్సిన్ వేయనున్నట్లు వివరించారు. అర్హులైన బాలికలు తమ ఆధార్ కార్డు ఫోటోకాపీని సమర్పించి, అన్ని పనిదినాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టీకా తీసుకోవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సంధ్యా బ్లెస్సి, సూపర్వైజర్ ఝాన్సీ, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది రజిని, మెహబూబి, మంగమ్మ, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# అవగాహనతో డిజిటల్ మోసాలను అధిగమించండి

-గీతం విద్యార్థులకు సైబర్ నిపుణుల సూచన

పటాన్చెరు నియోజకవర్గ మార్చి 30 తెలంగాణ పత్రిక

డిజిటల్ ప్రపంచంలో పెరుగుతున్న సైబర్ నేరాలను ఎదుర్కొనేందుకు అవగాహన అత్యవసరమని నిపుణులు స్పష్టం చేశారు. సైబర్ భద్రతపై సరైన జ్ఞానం సంపాదించి, జాగ్రత్తగా వ్యవహరించడం ద్వారా డిజిటల్ మోసాలను అధిగమించవచ్చని సూచించారు. హైదరాబాద్‌లోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో సోమవారం నిర్వహించిన 'సైబర్ అవగాహన, చైతన్య సదస్సు'లో పాల్గొన్న సైబర్ నిపుణులు ఈ విషయాలను వెల్లడించారు. ఈ కార్యక్రమాన్ని గీతం స్పార్క్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించగా, తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో, న్యూఢిల్లీకి చెందిన ఇండియా ఫ్యూచర్ ఫౌండేషన్ (ఐఎఫ్ఎఫ్), సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ (ఎస్సీఎస్సీ) సంయుక్తంగా సహకరించాయి. శిక్షణా కార్యక్రమంలో తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డీఎస్పీ ఎస్.వి. హరికృష్ణ, సంగారెడ్డి డీఎస్పీ వేణుగోపాల్ రెడ్డి, ఎస్సీఎస్సీకి చెందిన రష్మి శ్రీవాస్తవ, ఐఎఫ్ఎఫ్ ప్రతినిధులు శాలిని రాథోర్, శిఖర్ ద్వివేది





పాల్గొని విద్యార్థులకు సైబర్ భద్రతపై సమగ్ర అవగాహన కల్పించారు. నిపుణులు మాట్లాడుతూ, బాధ్యతాయుతమైన డిజిటల్ పౌరులుగా మారాలని, హానికరమైన లేదా అనైతిక ఆన్‌లైన్ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఏదైనా సైబర్ మోసం జరిగిన వెంటనే జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930కు ఫోన్ చేయడం లేదా అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఫిర్యాదు చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా సైబర్ హైజీన్, పాస్‌వర్డ్ నిర్వహణ, ద్వంద్వ ప్రమాణీకరణ (టూ-ఫ్యాక్టర్ ఆథెంటికేషన్), ఈ-మెయిల్, సోషల్ మీడియా వినియోగంలో పాటించాల్సిన జాగ్రత్తలు వంటి అంశాలపై ప్రాక్టికల్



శిక్షణ అందించారు. 'సైబర్ హైజీన్ ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్' ద్వారా విద్యార్థులను సమాజంలో సైబర్ అవగాహన వ్యాప్తి దిశగా చైతన్యపరిచారు. గీతం కోర్ ఇంజనీరింగ్ డైరెక్టర్ ప్రొఫెసర్ రమేష్ వడ్డి మాట్లాడుతూ, పరిశ్రమ నిపుణుల నుంచి నేర్చుకునే అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సీఎస్ఈ విభాగాధిపతి ప్రొఫెసర్ షేక్ మహబూబ్ బాషా, గీతం సైబర్ సెక్యూరిటీ ల్యాబ్‌లను సందర్శించేందుకు నిపుణులను ఆహ్వానించారు. ఈ కార్యక్రమాన్ని ఏఐ డేటా సైన్స్ విభాగాధిపతి డాక్టర్ వి. శిరీష నిర్వహించగా, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ టి. శశివర్ధన్ సమన్వయం చేశారు.

## ప్రజావాణిలో దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు తగు చర్యలు తీసుకోవాలీ

-జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

మెదక్ జిల్లా, (తెలంగాణ పత్రిక) 30 మార్చి

ప్రజావాణిలో సమస్య పరిష్కారానికి ప్రజలు అందచేసిన దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు నుండి మొత్తం 81 దరఖాస్తులు స్వీకరించి సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. అందిన ప్రతి దరఖాస్తును నిశితంగా పరిశీలించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని పరిష్కార స్వభావం దరఖాస్తు దారునికి తెలియచేయాలని ఆదేశించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు వచ్చే సోమవారం నిర్వహించనున్న ప్రజావాణి నాటికి పూర్తిగా పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం సుదూర ప్రాంతాల నుంచి కార్యాలయానికి వస్తున్నారని, వారి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని అధికారులు ప్రాధాన్యతతో స్పందించాలని ఆయన సూచించారు. దరఖాస్తుల పరిష్కారంలో ఎటువంటి పర్యవేక్షణ



లోపం ఉన్నా చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జెడ్పీ సీఈవో ఎల్లయ్య,డి. ఆర్.డి. ఓ శ్రీనివాసరావు, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విజయలక్ష్మి ఆస్పత్రిపై చర్యలేవి..

-నోటీసులతోనే సరిపెడుతున్న డీఎంహెచ్ వో
-ఇటీవలే ఓ మహిళ పట్ల వైద్యుడి అసభ్య ప్రవర్తన
-ఇంకా చర్యలు లేకపోవడంపై స్థానికంగా ఆగ్రహం
-పదేపదే నిబంధనల ఉల్లంఘనలు
-విచారణ జరుగుతోందంటూ సరిపెడుతున్న వైనం
-కొనసాగుతున్న షోకాజ్ నోటీసుల డ్రామా
-సర్వత్రా వ్యక్తమవుతున్న విమర్శలు

పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక) పున్నం సారయ్య




తొర్రూరు పట్టణంలోని విజయలక్ష్మి హాస్పిట ల్పై వరుసగా ఆరోపణలు వెలువడుతున్నప్ప టికీ అధికారులు ఇప్పటికీ చర్యలు తీసుకోక పోవడం స్థానికంగా చర్చనీయాంశమైంది. ఇటీవల డాక్టర్ కిరణ్ కుమార్ ఓ మహిళ పట్ల అసభ్య ప్రవర్తించినట్టు ఆరోపణలు వచ్చి నప్పటికీ ఇంకా చర్యలు తీసుకోకపోవడంపై స్థానికుల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. ప్రతి ఘటన తర్వాత షోకాజ్ నోటీసులు జారీ చేసి, విచారణ జరుగుతోందంటూ ప్రకటిం చడమే తప్ప వాస్తవానికి ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు మండిపడుతున్నా రు. ఇటీవల డాక్టర్ కిరణ్ కుమార్పై వచ్చిన ఆరోపణలు మరోసారి చర్చనీయాంశమయ్యాయి. ఇదే తరహాలో గతంలో కూడా ఆరో పణలు వచ్చినప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోలేదని స్థానికులు మండిపడుతు న్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి విజయలక్ష్మి హాస్పిటల్పై పూర్తి స్థాయి విచారణ జరిపి, నిజానిజాలు వెలుగులోకి తేవాలని స్థానికులు కోరుతున్నారు. తప్పు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. పదేపదే జరుగుతున్నా.. చర్యలు సున్నా తొర్రూరు పట్టణంలో ప్రజల భద్రత, నమ్మకం కాపాడడం ప్రభుత్వ యంత్రాంగం బాధ్యతగా భావించి, తక్షణమే స్పష్టమైన నిర్ణయాలు తీసు కోవాలని వారు కోరారు.నిబంధనలు ఉల్లంఘిస్తున్న ఘటనలు పునరావృతమవుతున్నప్పటికీ, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోకపోవడం అనుమానాలకు తావిస్తోంది. ఈ వ్యవహారంపై బీఎస్పీ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ అధ్యక్షుడు ఈధునూరి ప్రసాద్ స్పందిస్తూ, తొర్రూరులో ఏ ఘటన జరిగినా డీఎంహెచ??వ షోకాజ్ నోటీసులు జారీ చేసి చేతులు



దులుపుకుంటున్నారని మండిపడ్డారు. నెలలు గడిచినా విచారణ పేరుతో ప్రజలను మభ్యపెడుతున్నారంటూ విమర్శించారు. ప్రజలు ప్రశ్నించినప్పుడు 'విచారణ జరుగుతోంది' అనే సమాధానం తప్ప, స్పష్టమైన చర్యలు కనిపించడం లేదన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా చోటుచేసుకుంటున్న ఘటనలపై కూడా ఇదే విధానం కొనసాగుతోందని ఆయన ఆరోపించారు. నోటీసులు జారీ చేసిన తర్వాత వాటి ఫలితాలపై ఎలాంటి స్పష్టత లేకుండా వ్యవహరించడంతో ప్రజల్లో నమ్మకం సన్నగిల్లుతోందన్నారు. బాధితులకు న్యాయం జరగాలంటే కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

# ఎండ తీవ్రతలు ఎక్కువగా ఉన్నందున జాగ్రత్తలు పాటించాలి

జోగులాంబ గద్వాల జిల్లా (తెలంగాణ పత్రిక)30 మార్చి

జిల్లాలో ఎండ తీవ్రతలు 40 డిగ్రీలు ఉన్నందున వడదెబ్బకు గురి కాకుండా అన్ని ప్రభుత్వ కార్యాలయాల వద్ద చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ సూచించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఎండల తీవ్రతపై వైద్యశాఖ ఆధ్వర్యంలో జిల్లా అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో ఎక్కడ కూడా ఏ ఒక్కరు వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్త చర్యలు చేపట్టాలని, ఇందులో భాగంగా మండలాలలోని అన్ని ఎంపీడీవోలు, తహసీల్దార్ కార్యాలయాలు, గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద చలివేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. పాఠశాల విద్యార్థులు అంగన్వాడి చిన్నారులకు వడదెబ్బ తగలకుండా అన్ని జాగ్రత్తలు చర్యలు చేపట్టాలని, పాఠశాల విద్యార్థులకు ఇప్పటికే సగం రోజు పాఠశాలలను నిర్వహించడం జరుగుతుందన్నారు. వసతిగృహాలలో ఉండే విద్యార్థులు ఎండ పూట బయటకు వెళ్లకుండా ఉపాధ్యాయులు తగు జాగ్రత్తలు చేపట్టాలని సూచించారు. జిల్లా అధికారులు కూడా వడదెబ్బకు గురి కాకుండా టోపీలను వినియోగించాలని, తరచుగా నీరు సేవించాలని అన్నారు. గ్రామీణ ఉపాధి హామీ కూలీలు కూడా మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు నిర్వహించాలని అన్నారు. వైద్యాధికారులు అన్ని గ్రామ పంచాయతీలు మున్సిపాలిటీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేయాలన్నారు. పక్షులు, పశువులకు కూడా నీటిని అందించేలా ఏర్పాటు చేయాలన్నారు. అత్యవసరమైతే తప్ప మధ్యాహ్నం వేళల్లో బయటకు వెళ్లకూడదని, ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు, గర్భిణీలు చాలా జాగ్రత్తగా ఉండాలన్నారు. తరచుగా తాగునీరు, మజ్జిగ, నిమ్మరసం, కొబ్బరి నీళ్లు, లేదా ఓఆర్ఎస్ ద్రావణం తీసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ ప్రజలకు సూచించారు. వడదెబ్బ బారిన పడకుండా



తీసుకోవలసిన చర్యలపై ఏప్రిల్ రెండవ తేదీ నుండి నిర్వహించే ప్రజా పాలన గ్రామ సభలలో ప్రజలకు అవగాహన కలిగించాలని అధికారులకు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలపై ముద్రించిన గోడ పత్రికలను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశం ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, జిల్లా వైద్యాధికారి సంధ్య కిరణ్మయి, ఆర్డిఓ శ్రీనివాసరావు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు....

# ప్రజల సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలి

-జిల్లా కలెక్టర్, ఐటిడిఏ ఏటూర్ నాగారం ఇంచార్జ్ ప్రాజెక్టు ఆఫీసర్ దివాకర టిఎస్.

తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిది మార్చి 30:

ప్రజల సమస్యల పరిష్కారం కోసం సత్వర చర్యలు తీసుకోవాలని దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి – గిరివాణి గిరిజన దర్బార్ కార్యక్రమంలో స్వయంగా ప్రజల నుండి దరఖాస్తులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. స్వీకరించారు. ప్రజావాణి – గిరివాణి గిరిజన దర్బార్ కార్యక్రమానికి భూ సమస్యలకు 32, ఇందిరమ్మ ఇళ్లకు 09, పెన్షన్ 32, ఉపాధి కల్పన 01,ఇతర సమస్యలు 22, మొత్తం 96 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి



వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. వచ్చిన అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చే ప్రజా సమస్యల దరఖాస్తులను నిర్లక్ష్యం వహించకుండా వెనువెంటనే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ వేగం పెంచేలా చూడాలని, బిల్లుల చెల్లింపు లలో అలసత్వం వహించకూడదని పేర్కొన్నారు. ఎల్పిజి గ్యాస్, పెట్రోల్, డీజిల్ అక్రమంగా నిలువ చేసుకోకుండ అధికారులు తనిఖీలు చేపట్టాలని, ఉద్దేశపూర్వకంగా ఎవరైనా కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి, సంపత్ రావు, ఆర్డీఓ వెంకటేష్, డిఆర్డిఓ శ్రీనివాస్, హార్టికల్చర్ అధికారి సంజీవరావు, డి ఎం హెచ్ ఓ వేణుగోపాలరావు, డిపిఓ వెంకయ్య, డీఈవో సిద్దార్థ రెడ్డి, ఇతర జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎంపిఓడిలు, ఎంపి ఓ లు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలి

-ఆశ కార్యకర్తల అక్రమ అరెస్ట్

ముధోల్:30మార్చ్(తెలంగాణ పత్రిక)

రాష్ట్రవ్యాప్తంగా తమ న్యాయపరమైన డిమాండ్ల సాధన కోసం శాంతియుతంగా జాతీయ రహదారుల బంద్ పిలుపు మేరకు ధర్నాను ఆశా కార్యకర్తలు పూనుకున్నారు. దీంతో సోమవారం మండల కేంద్రం లో ఉన్న ఆశ కార్యకర్తలను ఎస్పై బిట్ల పెర్సిస్ ఆధ్వర్యం లో వేకువజామున ఇండ్లలోకి వెళ్లి ముందస్తుగా అరెస్ట్ చేసే పోలీస్ స్టేషన్ కు తరలించారు.ఈ సందర్భంగా ఆశ కార్యకర్తలు మాట్లాడుతూ. పోలీసుల అక్రమ అరెస్టులు సరికాదని అగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆశా కార్యకర్తల రూ.18వేల జీతంపెంచుతామని నమ్మబలికారన్నారు. చాలీచాలని వేతనాలతో కుటుంబ పోషణ భారంగా ఉందని పేర్కొన్నారు. ఇచ్చిన హామీలను వెంటనే నెరవే ర్చాలని లేనియెడల వచ్చే జూన్ నెలలో రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మెను చేపడతా మని హెచ్చరించారు. ఇప్ప టికైనా ప్రభుత్వం తమ తీరును మార్చుకోవాల న్నారు. ఈ కార్యక్రమంలో ఆశ కార్యకర్తలు బి విజయలక్ష్మి, కేలక్ష్మి, గంగామణి,




పుష్పలత, స్రవం తి, సుజాత,రాధా, సరస్వతితో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులు పంపిణీ

భిక్కనూరు మార్చి 30 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)



భిక్కనూరు మండలంలోని పెద్దమల్లారెడ్డి గ్రామంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు, లబ్ధిదారుడు గజ్వేల్ భూపాల్ రెడ్డికి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇటిక్యాల భాగారెడ్డి,పార్టీ ప్రధాన కార్యదర్శి వడ్ల బ్రహ్మానందం,ఉపసర్పంచ్ పట్లూరి చైతన్య కొండల్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ టెంట్ హౌస్ స్వామి,దేవాలయ డైరెక్టర్ పెంజర ఈశ్వర్ రెడ్డి, సొసైటీ మాజీ అధ్యక్షులు బాలగోని రాజగౌడ్,వార్డు సభ్యులు వడ్ల శ్రీనివాస్ చారి, పార్టీ సీనియర్ నాయకులతో కలిసి బాధితునికి చెక్కులు పంపిణీ చేయడం జరిగింది.

## కొత్తగూడెంలో ఇండ్ల పట్టాల కోసం బీజేపీ ఆందోళన
## జీవో 76 అమలు చేయాలని డిమాండ

కొత్తగూడెం, మార్చి 30: (తెలంగాణ పత్రిక)



కొత్తగూడెం పట్టణంలో జీవో నెంబర్ 76 ప్రకారం ఇవ్వాల్సిన ఇండ్ల పట్టాలను తక్షణమే మంజూరు చేయాలని భారతీయ జనతా పార్టీ నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు బీజేపీ పట్టణ అధ్యక్షుడు శీలం విద్యాసాగర్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా శీలం విద్యాసాగర్ మాట్లాడుతూ, జీవో 76 కింద పేద మరియు మధ్యతరగతి ప్రజలకు ఇవ్వాల్సిన ఇండ్ల పట్టాలు నిలిచిపోవడంతో అర్హులైన లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పట్టాలు లేకపోవడంతో గృహ రుణాలు పొందడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అలాగే ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు కూడా పొందలేకపోతున్నారని వివరించారు. చాలాకాలంగా ఎదురుచూస్తున్న ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆయన కోరారు. అదే సమయంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలపై ఆయన ప్రశ్నలు లేవనెత్తారు. ఉమ్మడి జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు, కొత్తగూడెం శాసనసభ్యుడు ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. "మమ్మల్ని గెలిపిస్తే తప్పకుండా ఇండ్ల పట్టాలు ఇస్తాం" అన్న వాగ్దానం ఇప్పటికీ నెరవేరలేదని విమర్శించారు. రెండున్నర సంవత్సరాలు గడిచినా చర్యలు తీసుకోకపోవడాన్ని ప్రజలు గమనిస్తున్నారని, రాబోయే ఎన్నికల్లో తగిన నిర్ణయం తీసుకుంటారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు నోముల రమేష్, కనుకుంట్ల రాజమౌగిలి, వీరు, శశిధర్, చారి తదితరులు పాల్గొన్నారు.

## కుటిల రాజకీయాలకు నిదర్శనమే బడ్జెట్ సమావేశం

-అర్హులైన లబ్దిదారులకు డబుల్ బెడ్రూమ్ ఇండ్లు అందజేయాలి
-బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు గాదె సత్యం



మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చ్ 30,(తెలంగాణ పత్రిక )

బడ్జెట్ సమావేశంలో మున్సిపల్ కార్పొరేషన్ లో నెలకొన్న సమస్యలపై కార్పొరేటర్లు సభాధ్యక్షుల ముందుకు తీసుకెళ్తారని ప్రజలు ఎదురు చూశారు. కాని ప్రతిపక్ష పార్టీ సభ్యులకు మాట్లాడే అవకాశం కల్పించకపోవడం అంటే కుటిల రాజకీయాలకు నిదర్శనం ఈ బడ్జెట్ సమావేశం అని భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) పార్టీ పట్టణ అధ్యక్షులు గాదె సత్యం అన్నారు. సోమవారం మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మున్సిపల్ కార్పొరేషన్ సమావేశంలో గాని మున్సిపల్ సమావేశాల్లో గాని సభ్యులకు ఆయా వార్డుల్లో నెలకొన్న సమస్యలపై మాట్లాడే అవకాశం కల్పించాల్సింది పోయి, బిఆర్ఎస్ సభ్యులను మాట్లాడానివ్వకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరించడం దుర్మార్గమైన చర్య అని అన్నారు.మొట్ట మొదటి సమావేశంలోనే సభ్యులు కిందకుర్చుని నిరసన తెలిపే విధంగా వ్యవహారించారంటే ముందు ముందు ఎ స్థాయిలో సమావేశాలు నడుపుతారో ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు.అసెంబ్లీలో అక్కడ, కార్పొరేషన్ లో ఇక్కడ ప్రతిపక్షాలను మాట్లాడకుండా చేయడం కాంగ్రెస్ అంటేనే కుటిల రాజకీయాలు చేయడమని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు భజన చేసే వారికి వత్తాసు పలకడం సరైనది కాదని సూచించారు. కార్పొరేషన్ లో కేవలం పరిపాలన అనుమతుల కోసం అవసరమయ్యే జిరాక్స్ కాపీల కోసం 12 లక్షల రూపాయలు ఖర్చు చేస్తున్నారంటే ఎంత అవినీతి జరుగుతుందో ప్రజలు గమనిస్తున్నారన్నారు. 12 లక్షల రూపాయలు కేవలం జిరాక్స్ కాపీలకు పెట్టె బదులుగా జిరాక్స్ మిషన్ కొనుగోలు చేయొచ్చని అన్నారు. ఎక్కడమ్మా టిఆర్ఎస్ సభ్యులు సమావేశంలో ప్రశ్నిస్తారు అని మాట్లాడనివ్వడం లేదని అన్నారు. కార్పొరేషన్ లోని 60 డివిజన్లో అభివృద్ధి చేసే దిశగా ముందుకెళ్లాలి తప్ప అవినీతి చేసే విధంగా వ్యవహరించద్దని ఆయన సూచించారు.ప్రభుత్వం ఏర్పటై రెండున్నర ఏళ్ళు అయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఎందుకు కేటాయించడం లేదో ఎమ్మెల్యే తెలియజేయాలనీ పేర్కొన్నారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు అబ్దుల్ సత్తార్, గుమ్మడి శ్రీనివాస్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హాజ్ యాత్రకు వెళ్లే ముస్లింలకు టీకా పంపిణీ



మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చ్ 30,(తెలంగాణ పత్రిక)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రగతి -ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సోమవారం హాజ్ యాత్రికి వెళ్లే ముస్లిం సోదరులకు టీకా పంపిణీ కార్యక్రమాన్ని మాజీ డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రారంభించారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మైనారిటీ ఫంక్షన్ హాల్ లో హజ్ యాత్రకు వెళ్లే వారికి తెలంగాణ ప్రభుత్వం తరపున ముస్లీం సోదరులకు టీకా కార్యక్రమం ఏర్పాటు చేయడం ఎంతో సంతోషించదగ్గ విషయం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సర్వ మతాలను అభివృద్ధి పథంలో తీసుకెళ్లడమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్ల రమ్య-మహేష్, కార్పొరేటర్లు, వైద్య శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పొంగులేటిని మంత్రి పదవి నుండి భర్తరఫ్ చేయాలి

-అమరవీరుల స్తూపం నుండి అసెంబ్లీ వరకు నిరసన
నిరసనలో పాల్గొన్న శాసన మండలి ప్రతిపక్ష నేత మధుసూదన
-చారి,ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి.





రంగారెడ్డి,మార్చి 30(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి):

అక్రమ మైనింగ్ చేస్తున్న మంత్రి పొంగులేటికి చెందిన రాఘవ కన్స్ట్రక్షన్స్ కంపెనీని మూసి వేయాలని,అవీనీతికి పాల్పడిన మంత్రి పొంగులేటిని శ్రీనివాస్ రెడ్డిని మంత్రి పదవి నుండి బర్తరప్ చేయాలని శాసన మండలి ప్రతిపక్ష నేత మధుసూదన చారి,ఎమ్మెల్సీలు నాగర్ కుంట నవీన్ రెడ్డి,దేశపతి శ్రీనివాస్,తక్కెలపల్లి రవీందర్,తాత మధు,వాని దేవి,శ్రీనివాస్ రెడ్డి,కోటి రెడ్డి తదితరులు గన్ పార్క్ అమరవీరుల స్తూపం నుండి అసెంబ్లీ వరకు నిరసన తెలియజేశారు...

# ప్రతి మహిళ అక్షరజ్యోతులుగా మారడం అవసరం

-సర్పంచ్ స్వప్న ఆధ్వర్యంలో ప్రారంభమైన ఎన్ఐఓఎస్.పరీక్ష.
-ప్రారంభించిన యువ మహిళా సర్పంచ్ స్వప్న భూపాల్ రెడ్డి.



రంగారెడ్డి,మార్చి 30(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి):



మహిళా సంఘాల్లో ఉన్న ప్రతి మహిళా అక్షరజ్యోతులుగా మారడం అవసరం అని అన్నారు యువ నాయకురాలు, సర్పంచ్ బుర్రి స్వప్న భూపాల్ రెడ్డి..వయోజన విద్యాశాఖ డిఆర్డిఏ, రంగారెడ్డి జిల్లా వారి సమన్వయంతో ఉల్లాస్ పేరుతో నిర్వహిస్తున్న ఫ్లానాట్/ఎన్ఐఓఎస్. పరీక్షను మండల పరిధిలోని పోమాల్ పల్లి గ్రామంలో,ఇప్పలపల్లి, దత్తాయి పల్లి,పోమాల్ పల్లి కేంద్రాల అబ్జర్వర్ మన్సూర్ అలీ,గ్రామ మహిళా సంఘాల వివిఓ.మంగ కుమార్ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ బుర్రి స్వప్న భూపాల్ రెడ్డి ప్రారంభించారు.ఇందులో భాగంగా పరీక్ష రాసే మహిళలకు పరీక్ష పత్రాలను అందజేసి,ఎలా రాయాలో పరీక్ష గురించి వివరించారు.ఈ సందర్భంగా సర్పంచ్ స్వప్న భూపాల్ రెడ్డి మాట్లాడుతూ,,,మహిళా సంఘాలలో ఉన్న ప్రతి మహిళకు కచ్చితమైన అక్షర జ్ఞానం ఉండాలనే లక్ష్యం అన్నారు.ప్రభుత్వం ముందు చూపుతో వయోజన విద్యా శాఖతో కలసి ఈ కార్యక్రమం నిర్వహించడం బాగుందని అన్నారు.ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా చదువు నేర్చుకుంటున్న అభ్యాసకులు ఈ పరీక్షకు హాజరు కావాడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ తో పాటు ఉప సర్పంచ్ భూపాల్ రెడ్డి,ఆశా కార్యకర్త పద్మ,యువకులు బావండ్ల రాజేశ్వర్ ముదిరాజ్,ఇటమోని రాము యాదవ్,కాటికేల రాజు ముదిరాజ్, తదితరులు ఉన్నారు...

# ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదుల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలి







-జిల్లా కలెక్టర్ అంకిత్

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక మార్చి 30

ప్రజావాణి లో స్వీకరించిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, నిర్దిష్ట కాలపరిమితిలో పరిష్కరించే విధంగా వేగవంతమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అంకిత్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, గృహ నిర్మాణ శాఖాధికారి రవీంద్రనాథ్‌లతో కలిసి కలెక్టర్ ప్రజల వినతిపత్రాలను స్వయంగా స్వీకరించారు. జిల్లాలోని వివిధ మండలాలు, గ్రామాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను లిఖితపూర్వకంగా సమర్పించగా, వాటిని శ్రద్ధగా విన్న కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులకు వెంటనే ఎండార్స్ చేసి తక్షణ నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, అర్హులైన వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ప్రజావాణిలో స్వీకరించిన పలు దరఖాస్తులను పరిశీలించి సంబంధిత అధికారులకు మార్గదర్శకాలు జారీ చేశారు. ప్రజావాణి ద్వారా అందిన ప్రతి ఫిర్యాదుపై శాఖాధిపతులు వ్యక్తిగత పర్యవేక్షణ చేపట్టి పరిష్కార ప్రక్రియను వేగవంతం చేయాలని, పెండింగ్ లేకుండా నిర్ణీత గడువులో చర్యలు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా సమర్థవంతమైన పరిపాలన అందించడంలో అధికారులు కట్టుబడి ఉండాలని తెలిపారు. ప్రజావాణిలో స్వీకరించిన కొన్ని దరఖాస్తులు: కొత్తగూడెం మేదరబస్తీకి చెందిన మహమ్మద్ అబ్దుల్ వహాబ్, అశ్వరావుపేట రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 911/33లో 5.00 గుంటల రిజిస్టర్ భూమి తన పేరున ఉన్నప్పటికీ, ఆర్ఎస్ఆర్ (ఆర్ఎస్ఆర్) సమస్య కారణంగా పట్టాదారు పాస్‌పుస్తకం అందలేదని తెలిపారు. తన పేరున పట్టాదారు పాస్‌పుస్తకం మంజూరు చేయాలని కోరుతూ సమర్పించిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం భూభారతి విభాగానికి ఎండార్స్ చేశారు. టేకులపల్లి మండలం బేతంపూడి గ్రామానికి చెందిన ఆంగోతు సంతులాల్, సర్వే నంబర్ 239/282లో వ్యవసాయ భూమి ఉన్నదని, గతంలో ఇంద్రజల ప్రభ పథకం కింద బోరు మరియు విద్యుత్ మంజూరు అయినప్పటికీ, మోటార్ మీటర్‌కు సర్వీస్ నంబర్ ఇవ్వలేదని తెలిపారు. తన విద్యుత్ కనెక్షన్ కొనసాగించేలా సర్వీస్ నంబర్ మంజూరు చేయాలని కోరుతూ చేసిన దరఖాస్తును పరిశీలించి విద్యుత్ శాఖ అధికారికి ఎండార్స్ చేశారు. అల్లపల్లి మండలం చెలగట్టు గ్రామానికి చెందిన కొమరం సారమ్మ, తన భర్త మరణంతో కుటుంబం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నదని, పీజీ (ఎంఏ) వరకు చదువుకున్న తన కుమార్తెకు ఉపాధి కల్పించాలని కోరుతూ సమర్పించిన దరఖాస్తును పరిశీలించి ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి కు ఎండార్స్ చేశారు. కొత్తగూడెం మేదరబస్తీ 53వ డివిజన్‌కు చెందిన శ్రీనివాస్, గత ఎనిమిదేళ్ళుగా తమ ఇంటికి కిన్నెరసాని మంచినీటి సరఫరా నిలిచిపోయినప్పటికీ నీటి బిల్లులు విధిస్తున్నారని తెలిపారు. నీటి బిల్లులను రద్దు చేసి కొత్త కనెక్షన్ మంజూరు చేయాలని కోరుతూ సమర్పించిన దరఖాస్తును పరిశీలించి కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్‌కు ఎండార్స్ చేశారు. పినపాక, ఏడుళ్ల బయ్యారం, జానంపేట మరియు టి. కొత్తగూడెం పరిసర ప్రాంతాలకు చెందిన ముస్లిం సోదరులు, రంజాన్ మరియు బక్రీద్ పర్వదినాలలో సామూహిక నమాజ్ నిర్వహించేందుకు తగిన స్థలం లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈద్గా స్థలం కేటాయించాలని కోరుతూ సమర్పించిన దరఖాస్తును పరిశీలించి పినపాక తహసీల్దార్‌కు ఎండార్స్ చేశారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖలకు చెందిన జిల్లా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# భద్రాద్రి జిల్లాలో రేడియాలజిస్ట్ సేవల్లో నూతన రికార్డ్

-అన్ని ఏజెన్సీ ఆసుపత్రుల్లో రేడియాలజిస్టులు
టి ఫ్పస్కాన్ సేవలు అందుబాటులో
-గిరిజన గర్భిణి మహిళలకు వరంగా మారనున్న
స్కానింగ్ సేవలు





భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక మార్చి 30

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రభుత్వ వైద్యరంగం మరో కీలక మైలురాయిని అధిగమించింది. జిల్లా వ్యాప్తంగా అన్ని ఏజెన్సీ ఆసుపత్రుల్లో రేడియాలజిస్టులను నియమించి, టిప్పా టార్గెట్ ఇమేజింగ్ ఫర్ పీటర్ యానిమల్స్ తిప్ప స్కాన్) వంటి అత్యాధునిక స్కానింగ్ సేవలను అందుబాటులోకి తీసుకువచ్చి భద్రాద్రి వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులు నూతన రికార్డును నెలకొల్పాయి. దూర ప్రాంతాలు, గిరిజన ప్రాంతాల్లో నాణ్యమైన మాతృశిశు వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో జిల్లా అధికారులు దశలవారీగా తీసుకున్న చర్యలు ఫలితాన్నిస్తున్నాయి. గతంలోనే అన్ని ప్రధాన ఆసుపత్రుల్లో ప్రసూతి వైద్యులను నియమించడం ద్వారా ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రసూతి సేవలు గణనీయంగా మెరుగుపడ్డాయి. ఫలితంగా ప్రతి నెల డెలివరీలు, సిజేరియన్ శస్త్రచికిత్సలు, ట్యూబెక్టమీలు ఇతర మాతృసేవలు పెరిగాయి. ఈ క్రమంలో రేడియాలజీ సేవలను మరింత బలోపేతం చేస్తూ, భద్రాచలం, ఎల్లందు, పాల్వంచ, మణుగూరు ఆసుపత్రుల్లో ఇప్పటికే టిప్ప స్కాన్ సేవలు అందుబాటులో ఉండగా, అశ్వారావుపేట చర్ల ప్రాంతాల్లో రేడియాలజిస్ట్‌ల కొరత ఒక ప్రధాన సవాలుగా నిలిచింది. గత కలెక్టర్ జితేష్ పాటిల్ డీసీహెచ్ఎస్ డా. రవి బాబు ప్రయత్నాలతో టిప్పస్కానింగ్ యంత్రాలు సమకూర్చబడగా, ప్రస్తుత జిల్లా కలెక్టర్ అంకిత్ చొరవతో కొత్త రేడియాలజిస్ట్‌ను అశ్వారావుపేట, చర్ల ఆసుపత్రులకు నియమించి ఈ లోటును పూర్తిగా అధిగమించారు. సహజంగా గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో రేడియాలజిస్ట్‌లను నియమించడం అత్యంత క్లిష్టమైన పని అయినప్పటికీ, జిల్లా పరిపాలన పట్టుదల, సమన్వయంతో ఈ సవాల్‌ను విజయవంతంగా ఎదుర్కొని, జిల్లాలోని ఆరు ప్రభుత్వ ఆసుపత్రుల్లో పూర్తి స్థాయిలో రేడియాలజీ సేవలను అందుబాటులోకి తీసుకురావడం విశేషం. ఇప్పటి వరకు అన్ని మాతృసేవలు అందుబాటులో ఉన్నప్పటికీ తిప్ప స్కాన్ లేకపోవడం ఒక లోటుగా ఉండగా, ఇప్పుడు ఈ సౌకర్యం అందుబాటులోకి రావడంతో గర్భిణీలు పూర్తి స్థాయి మాతృసేవలను తమ ప్రాంతాల్లోనే పొందగలుగుతున్నారు. గర్భంలోని శిశువు అవయవాల అభివృద్ధిని వివరంగా పరిశీలించి, పుట్టుకలో వచ్చే లోపాలను ముందుగానే గుర్తించేందుకు టిప్పస్కాన్ ఎంతో ఉపయోగపడుతుంది. ఇది గర్భిణీకి సకాలంలో సరైన వైద్య నిర్ణయాలు తీసుకునేందుకు సహాయపడుతూ తల్లి-శిశువు భద్రతను మెరుగుపరుస్తుంది.అలాగే గర్భిణి స్త్రీలు దూర ప్రాంతాలకు వెళ్లకుండా ప్రయాణ సమయాన్ని, ఖర్చులను తగ్గిస్తుంది. ప్రత్యేకంగా పేద గిరిజన గర్భిణీలకు ఈ సేవలు ఎంతో మేలు చేస్తాయని, ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలపై ప్రజల్లో మరింత విశ్వాసం పెరుగుతుందని డి సి చ్ ఎస్ డాక్టర్ రవి బాబు తెలిపారు.

# బీసీలకు అడుగడుగునా అన్యాయమేనా?



-ఐకమత్యం తోనే ఏదైనా సాధ్యం..
-కలిసి పోరాడితేనే రాజ్యాధికారం దక్కుతుంది.
-తెలంగాణ జాగృతి నియోజకవర్గం ఇంచార్జి సీమల రమేష్ కురుమ పిలుపు.

రంగారెడ్డి,మార్చి 30(తెలంగాణ పత్రిక జిల్లా ):

బీసీలు,ఎస్సీ,ఎస్టీ సంఘాలు కలిసి పోరాడితేనే రాజ్యాధికారం దక్కుతుందని పిలుపు నిస్తున్నారు తెలంగాణ జాగృతి నియోజకవర్గం ఇంచార్జి సీమల రమేష్ కురుమ... బీసీలు,ఎస్సీ,ఎస్టీ జాక్ సంయుక్త ఆధ్వర్యంలో ధర్మ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు విశారదన్ మహారాజ్ సమక్షంలో నిర్వహించిన సభకు హాజరయ్యి,బీసీలు,ఎస్సీ,ఎస్టీ హక్కులపై నిప్పులు చేరిగారు తెలంగాణ జాగృతి నియోజకవర్గం ఇంచార్జి...ఈ సందర్భంగా సభలో సభలో సభ్యులను, ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ,,, బీసీలు రాజకీయంగా, ఆర్థికంగా వెనకబాటు తనానికి గురయ్యారని, ఇప్పటికైనా బీసీలు ఏకతాటిపైకి వచ్చి పోరాటాలు చేయాలన్నారు. నాటి నుంచి నేటి వరకు అడుగడుగునా బీసీలు అగ్రవర్ణాల చేతిలో మోసపోతూనే ఉన్నారని మండిపడ్డారు. అంగబలం, డబ్బు బలం,ఉన్నా గానీ నేటికి అధికారం దక్కకపోవడం బాధాకరం అన్నారు.ఇదంతా చాలామంది అగ్రవర్ణాలు బీసీలను వాడుకుంటూ విడదీసి పాలిస్తున్నారంటు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాబోయే ఐదేళ్లలో బీసీలకు రాజ్యాధికారం దక్కాలంటే కచ్చితంగా బీసీ సామాజిక వర్గాలు కలసి ఐకమత్యంతో పోరాడితేనే సాధ్యం అవుతుందని



తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో స్వర్గీయ ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా పోటి చేసిన నాటి సందర్భాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు విశారదన్ మహారాజ్‌తో పాటు ముదిరాజ్ రాష్ట్ర నాయకులు అందే బాబాయ్య ముదిరాజ్,బీసీ సంఘం వైస్ ప్రెసిడెంట్ కోల శ్రీనివాస్, రాజేంద్రనగర్ నియోజకవర్గం చలసాని విష్ణుమూర్తి, షాద్ నగర్ నియోజకవర్గం జాగృతి ఉమాదేవి ఉమాదేవి, తదితరులు ఉన్నారు...

# అక్షరజ్ఞానం లక్ష వరాలు

-నిరక్షరాష్యత నిర్మూలనకు వయోజన ఉల్లాస్ పరీక్ష.
-పరీక్ష కేంద్రాన్ని పర్యవేక్షించిన ఉల్లాస్ పరిశీలకులు అనిత,ఏపిఎం జయమాలిని.

రంగారెడ్డి,మార్చి 30(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి):

15 ఏళ్లు పైబడిన నిరక్షరాస్యులకు అక్షరజ్ఞానం అందించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఉల్లాస్' నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూలింగ్ (NIOS)విద్యాశాఖ,సెర్ప్ శాఖ సమన్వయంతో ఆధ్వర్యంలో మండలం వ్యాప్తంగా నిర్వహించడం జరిగింది.ఇందులో భాగంగా లింగారెడ్డి గూడ గ్రామంలో జరుగుతున్న కేంద్రాన్ని ఉల్లాస్ పరిశీలకులు అనిత,ఏపిఎం జయమాలిని తో కలసి పరిశీలించడం జరిగిందన్నారు. ఫరూక్ నగర్ మండలం వ్యాప్తంగా మొత్తం 47కేంద్రాలు ఏర్పాటు చేయగా, 17000 మంది అభ్యర్థులు పరీక్షలో పాల్గొన్నారని తెలిపారు.ఈ సందర్భంగా



మాట్లాడుతూ,,,నవ భారత్ అక్షరాస్యత కార్యక్రమం దేశవ్యాప్తంగా ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమం కింద ప్రాథమిక అక్షరాస్యత మరియు సంఖ్యాజ్ఞాన మదింపు పరీక్షలు (FLNAT)ఆన్లైన్/ఆఫ్లైన్ విధానంలో, మాతృభాషలో నిర్వహిస్తున్నారు. 15 ఏళ్లు పైబడిన నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చడం ఈ కార్యక్రమం ఉదేశ్యం అన్నారు. ముఖ్యంగా అభ్యాసకులకు చదవడం, రాయడం, సంఖ్యా నైపుణ్యాలతో పాటు ప్రాథమిక



జీవిత నైపుణ్యాలపై పరీక్ష ఉంటుందన్నారు.పరీక్షలో ఉత్తీర్ణులైన వారికి నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూలింగ్ (NIOS) ద్వారా ధృవీకరణ పత్రాలు అందజేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం తో పాటు క్లస్టర్ సీసీలు, విఓఏ లు,ఉన్నారు...

# భక్తి శ్రద్ధల మధ్య శ్రీ వేంకటేశ్వర స్వామి కల్యాణ మహోత్సవం

-భక్తులతో కలిసి పాల్గొన్న అంజయ్య యాదవ్

రంగారెడ్డి,మార్చి 30(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి):

జానంపేట శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహిస్తున్న శ్రీ వేంకటేశ్వర స్వామి కల్యాణ మహోత్సవాన్ని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ భక్తులతో కలిసి భక్తి భావంతో తిలకించారు.ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం అంతా ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడుతూ, వేద మంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాల నడుమ కల్యాణోత్సవం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి హాజరైన అంజయ్య యాదవ్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం భక్తులతో కలిసి కూర్చొని కల్యాణ మహోత్సవాన్ని వీక్షిస్తూ, స్వామివారి దివ్య



కృప ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు. ప్రాంత ప్రజలందరూ సుఖసంతోషాలతో, శాంతి సమృద్ధులతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో శాంతి, ఐక్యతను పెంపొందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయని తెలిపారు. భక్తి, నమ్మకం మన జీవన



విధానాన్ని మరింత బలపరుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ వంకాయల నారాయణరెడ్డి, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మండల అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, కౌన్సిలర్లు పిల్లి శారద శేఖర్, గోపాల్, ఎస్పీ శివ మాజీ కౌన్సిలర్లు వెంకట్రాం రెడ్డి, కానుగు అనంతయ్య, రవి యాదవ్ తదితరులు పాల్గొన్నారు...

# జాతీయ స్థాయి పోటీల్లో సీఐ జేమ్స్ బాబు కాంస్య పతకం



-అభినందించిన ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ జి.సుధీర్ బాబు,ఐపీఎస్.

రంగారెడ్డి,మార్చి 30(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి):

ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్లో ఐటీ సెల్ ఇన్చార్జ్గా పనిచేస్తున్న సీఐ జేమ్స్ బాబు,జాతీయ స్థాయి పోటీల్లో కాంస్య పతకం (Bronze Medal) గెలుచుకున్నారు.మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని భోపాల్లో




నేషనల్ రైఫిల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా నిర్వహించిన '0755 ఇండియా ఓపెన్ కాంపిటీషన్ (ఎయిర్ రైఫిల్ పిస్టల్)--ఈ నెల మార్చి 11 నుండి 17, 2026' వరకు జరిగిన పోటీల్లో ఆయన ఈ విజయాన్ని సాధించారు.ఈ సందర్భంగా ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ జి. సుధీర్ బాబు, ఐపీఎస్.తన




కార్యాలయంలో జేమ్స్ బాబును అభినందించారు.విధుల్లో బిజీగా ఉన్నప్పటికీ క్రీడల్లో ప్రతిభ చూపినందుకు ఆయనను ప్రశంసించారు. భవిష్యత్తులో కూడా ఇలాగే మరిన్ని విజయాలు సాధించాలని సీపీ ఆకాంక్షించారు...

# ముగిసిన చివరి దశ శిక్షణ

-సభ్యులకు దిశానిర్దేశం చేసిన ఎంపీడీఓ రవిచంద్ర కుమార్ రెడ్డి.
-సర్టిఫికెట్ ప్రధానం చేసిన అధికారులు.

రంగారెడ్డి,మార్చి 30(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి):

నేటి సోమవారం సాయంత్రంతో గ్రామ వార్డు సభ్యుల చివరి దశ శిక్షణ ముగిసింది.ఈ ముగింపు కార్యక్రమంలో భాగంగా వార్డు సభ్యులకు ఐదు రోజులు జరిగిన శిక్షణ కార్యక్రమంలో పంచాయతీరాజ్ చట్టం సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డు సభ్యులు పంచాయతీ కార్యదర్శి లో విధులు బాధ్యతలు మరియు గ్రామసభల నిర్వహణ పనులు చేపట్టుట,పారిశుద్ధ్య నిర్వహణ,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా చేపట్టు పథకముల నిర్వహణ మొదలైన



అంశములపై సమగ్ర శిక్షణను ఇవ్వడం జరిగిందన్నారు.ఈ ముగింపు కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి రవిచంద్ర కుమార్ రెడ్డి



మండల పంచాయతీ అధికారి క్రిష్టయ్య,ఏపీవో అజీజమ్మద్ పాల్గొని వారికి సర్టిఫికెట్ ప్రధానం చేయడం జరిగిందన్నారు...

## లోక్ భవన్ లో గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా తో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీల భేటీ

రంగారెడ్డి,మార్చి 30(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి):

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మైనింగ్ అక్రమాలపై చర్యలు తీసుకోవాలని ఆధారాలతో సహా గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా కు వినతి పత్రం అందచేసిన అనంతరం మీడియా సమావేశంలో పాల్గొన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి పాల్గొన్నారు...





## పటాన్ చెరులో అక్రమ మైనింగ్‌పై సిట్ వేయాలి



పటాన్చెరు నియోజకవర్గం మార్చి 30 తెలంగాణ పత్రిక

పటాన్ చెరు నియోజకవర్గంలో అక్రమ మైనింగ్, భూ కబ్జాలపై సమగ్ర విచారణ జరిపి ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. రామచంద్రాపురంలో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, అసెంబ్లీలో మైనింగ్ అంశంపై చర్చ సందర్భంగా వందల కోట్ల రూపాయల అవినీతిని "చిన్న తప్పు"గా పేర్కొనడాన్ని ఖండించారు. హరీశ్ రావు నిజాయితీగా ఉంటే మధుసూదన్ రెడ్డి అక్రమాలపై సీబీసీఐడీ దర్యాప్తు జరిపించాలని కోరారు. లక్డారం ప్రాంతంలో అక్రమ మైనింగ్ జరుగుతున్నా చర్యలు తీసుకోలేదని, నియోజకవర్గంలోని క్రషర్లకు సరైన అనుమతులు లేవని ఆరోపించారు. 2023లో 38 క్రషర్ల ద్వారా ఎన్క్రోచ్ చేసి మైనింగ్ జరిపినప్పటికీ ప్రభుత్వం స్పందించలేదన్నారు. రూ.380 కోట్ల అక్రమ మైనింగ్‌ను చిన్న విషయంగా చూపించడం తగదని వ్యాఖ్యానించారు. ఖాజీపల్లి--కుత్బుల్లాపూర్ సరిహద్దుల్లో ఫైర్ స్టేషన్ పేరుతో రూ.90 కోట్ల కుంభకోణం జరిగిందని, ఇంద్రేశం, పోచారం ప్రాంతాల్లో భూ కబ్జాలు జరిగాయని ఆరోపించారు. ఆనంద్ నగర్‌లో ప్లాట్ యజమానులపై దౌర్జన్యం జరిగినా చర్యలు తీసుకోలేదన్నారు. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, ఆయన అనుచరులు అక్రమ మైనింగ్, భూ కబ్జాల ద్వారా భారీగా అక్రమార్జనకు పాల్పడ్డారని ఆరోపించారు. ఈ వ్యవహారాలపై సిట్ ఏర్పాటు చేసి సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.2014తో పోలిస్తే ప్రస్తుతం ఎమ్మెల్యే ఆస్తులపై పూర్తి స్థాయి విచారణ చేపట్టాలని, రైతులకు పాసుపుస్తకాలు ఇప్పిస్తామని చెప్పి డబ్బులు వసూలు చేశారని ఆరోపించారు. కాంట్రాక్టర్లతో కుమ్మక్కై అభివృద్ధి నిధులను దుర్వినియోగం చేశారని పేర్కొన్నారు. ఈ అంశాలపై విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. హరీశ్ రావు తన పాత్రపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## పదవి విరమణ అభినందన సభ లో పాల్గొన్న గిరాయ గుట్ట తండా సర్పంచ్ కృష్ణవేణి హరి నాయక్



రంగారెడ్డి,మార్చి 30(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి):

రంగారెడ్డి జిల్లా ఫరూఖ్ నగర్ మండలం గిరాయ గుట్ట తండా గ్రామ పంచాయతీ గ్రామ పాలక వర్గం సోమవారం కొందుర్గ్ జిల్లా పరిషత్ హైస్కూల్ లో తమ బాల్య గురువు అయిన శ్రీ కొడవత్ దశరథ్ సార్ పదవి విరమణ అభినందన సభలో పాల్గొన్నారు.ఎంతో ఘనంగా నిర్వహించిన తన బాల్య దశలో విద్యా బుద్దులు నేర్పిన గురువుకు పదవి విరమణ చాలా బాధాకరమైన విషయం మరో వైపు తమ గురువు విశ్రాంతి తీసుకునే వయస్సు కాబట్టి ఇది సంతోష కరమైనదే అని అలాగే మొదట తాను చదివిన పాఠశాలలోనే మొదటి అపాయింట్ మెంట్ తీసుకుని తాను చదివిన ఉన్నత పాఠశాలలో నే చివరి పదవి విరమణ పొందడం జరిగిందని చెప్పుకోవడం జరిగినది.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణవేణి హరి నాయక్, మాజీ సర్పంచ్ రాములు ఉప సర్పంచ్ రాజు, వార్డు సభ్యులు రాణి పాండు, రాజు, సరిత కిషన్ సీనియర్ నాయకులు శ్రీను, బాల్ రామ్, శంకర్, వెంకట్, తావుర్యా, నరేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ధూళికట్ట జిపి షెటర్స్ కు వేలం పాట



ఎలిగేడు, మార్చి30, (తెలంగాణ పత్రిక)

మండలంలోని దూళికట్ట గ్రామంలో సర్పంచ్ కొమురయ్య అధ్యక్షతన ఎంపీ ఓ కిరణ్ ఆధ్వర్యంలో సోమవారం గ్రామపంచాయతీ పరిధిలోని షాపింగ్ కాంప్లెక్స్ (దుకాణ సముదాయాలషెటర్ కు) 2026-2027 సంవత్సరమునకు 05, షెటర్స్ కు బహిరంగ వేలంపాట నిర్వహించారు. ఓకే 1వ షట్టర్ పెద్దపెల్లి లత, 2 వ షెటర్ కు గోలే భూమేష్, 3 షెటర్ కు ముగ్గురం అంజయ్య, 4 షెటర్ భూసారపు తిలక్, ఐదవ షెటర్ ఎర్ర శేఖర్ బహిరంగ వేలం పాట ద్వారా దక్కించుకున్నారు. మొత్తం ఆదాయం ఏడాదికి రూపాయిలు 96000/- రానున్నదని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సురేష్, వార్డు సభ్యులు వేలంపాటదారులు పాల్గొన్నారు.

## జనగామ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో "కవ్వంపల్లికి" ఘన సన్మానం

-ఎస్సీ ఎస్టి అట్రాసిటీ మెంబర్గా ఎన్నిక నా బాధ్యతను మరింత పెంచింది
-కవ్వంపల్లి సతీష్ కుమార్.




గోదావరిఖని మార్చ్ 30 (తెలంగాణ పత్రిక ప్రతినిధి)


పెద్దపల్లి జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మెంబర్గా ఎన్నికైన దళితరత్న కవ్వంపెల్లి సతీష్ కు ఆత్మీయ సన్మాన కార్యక్రమం చేపట్టిన జనగామ అంబేద్కర్ సంఘ నాయకులు . పెద్దపల్లి జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మెంబర్ గా ఎన్నికై న సందర్భంగా జనగామ గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక కార్పొరేటర్ శ్యామణి రమేష్, అంబేద్కర్ సంఘం జనగామ గ్రామ నాయకులతో కలిసి కవ్వంపెల్లి సతీష్ కు శాలువా కప్పి స్వీట్ పంపించేసారు సతీష్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ గా ఎన్నికైన తర్వాత మరింత బాధ్యత పెరిగిందనీ ఎస్సీ ఎస్టీల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో జనగామ రాయలింగు, జువ్వడి రామారావు, నడిపెల్లి గోపాలరావు, పంజా అశోక్, జనగామ శివ ,ఆర్కే నేత, బొడ్డు మహేందర్, డాక్టర్ చక్రపాణి, శివకుమార్, సిద్దు, తిరుపతి , బీమాసాగర్, జనగామ సంతోష్, పారి పెల్లి భాగ్యరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## కొండపాక సర్పంచ్ పై కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన గ్రామస్తులు

-అక్రమంగా స్కూల్ డయాస్ ను కూల్చివేసిన కొండపాక సర్పంచ్..

వీణవంక ప్రతినిధి, మార్చి 30( తెలంగాణ పత్రిక).



వీణవంక మండలం కొండపాక గ్రామస్తులు పాఠశాల ఆవరణలోని డయాస్ ను తొలగించిన గ్రామ సర్పంచ్ పై, సోమవారం ప్రజావాణిలో బిఆర్ఎస్ నాయకులు ఫిర్యాదు చేశారు. కొండపాక గ్రామానికి చెందిన జిల్లా ప్రజా పరిషత్ హైస్కూల్ లో ఉన్న సుమారు 10 లక్షల రూపాయల విలువ చేసే డయాస్ ను గ్రామ సర్పంచ్ ఎలాంటి అనుమతులు లేకుండా ఆయన ఇష్టానుసారంగా గవర్నమెంట్ ఆస్తులను అక్రమంగా కూల్చివేసినందుకు విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. కావున విద్యార్థులు సామజిక కార్యక్రమాలు జెండా పండగ సమావేశాలు ఆటల పోటీలు నిర్వహించడానికి చాలా ఇబంది పడుతున్నారు. కావున సంబంధిత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోని, మళ్ళీ తిరిగి యధావిధిగా డయాస్ ను నిర్మించే విదంగా చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు జిల్లా కలెక్టర్ ను కలిసి వినతి పత్రం అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ అరుంధతి గిరిబాబు, మాజీ ఉపసర్పంచి రామగుండం రాజ్ కుమార్, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు ఈదునూరి భూమయ్య సీనియర్ నాయకులు నల్లగాశ శ్రీనివాస్,మేడుదుల రాజు తదితరులు పాల్గొన్నారు.

## కూరగాయల మార్కెట్ షెడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసిన సర్పంచ్ మల్లు గారి పద్మ



గంభీరావుపేట తెలంగాణ పత్రిక మార్చి 30

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో కూరగాయల మార్కెట్ షెడ్లు నిర్మాణానికి సర్పంచ్ మల్లు గారి పద్మ నర్సాగౌడ్ ఉప సర్పంచ్ కమలాకర్ రెడ్డి. కాంగ్రెస్ నాయకులు హమీద్ అధికారులతో కలిసి భూమి పూజ చేశారు సర్పంచ్ మాట్లాడుతూ కూరగాయల మార్కెట్ షెడ్ నిర్మాణానికి ఈజీఎస్ ద్వారా 10 లక్షలు గ్రామపంచాయతీ నిధుల ద్వారా 5 లక్షలు మొత్తం 15 లక్షల వ్యయంతో మార్కెట్ షెడ్ నిర్మాణానికి నిధులు కేటాయించిన ప్రభుత్వానికి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు తెలుపుతూ రోజు ఇతర గ్రామాల నుంచి వచ్చి కూరగాయలు అమ్ముకునే వ్యాపారస్తులకు. కూరగాయల షెడ్డు లేక ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ అమ్ముకుంటున్నారు. వారికోసం పాలకవర్గ సభ్యులు ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్ళగా వెంటనే స్పందించి నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు ఈ నిధులకు మంజూరు చేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కేకే మహేందర్ రెడ్డి. అజ్మతుల్లా హుస్సేన్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్లుగారి పద్మ నర్సాగౌడ్. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు హమీద్. ఉప సర్పంచ్ కమలాకర్ రెడ్డి వార్డు సభ్యులు ఏపీఓ అరుణ వివిధ పార్టీల నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## వీఆర్ఏ వారసులకు న్యాయం చేయాలి

-నియామక పత్రాలు అందజేయాలి.
-ఆర్.కృష్ణయ్య ఆధ్వర్యంలో ఢిల్లీలో బీసీ గర్జన సభ.
-కృష్ణయ్య ఆధ్వర్యంలో వీహెచ్.హన్మంత్ రావుకు వినతిపత్రం అందజేత.

రంగారెడ్డి,మార్చి 30(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి):

వీఆర్ఏ వారసులకు ఉద్యోగ నియామక పత్రాలు అందించాలని డిమాండ్ చేస్తున్నారు బీసీ ఉద్యమ నాయకులు ఆర్.కృష్ణయ్య...తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసినటువంటి జీవో 81,85, 24-07-2023 ప్రకారం 61 ఏండ్లు పైబడిన విఆర్ఎల వారసులకు త్వరితగతిన నియామక ఉత్తర్వులు ఇప్పించాలని డిమాండ్ చేస్తూ, బీసీ ఉద్యమ నాయకులు ఆర్.కృష్ణయ్య ఆధ్వర్యంలో ఢిల్లీలో జరుగుతున్న బీసీ గర్జన సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు,వీహెచ్.హన్మంత్ రావ్ కు కృష్ణయ్య ఆధ్వర్యంలో వీఆర్ఏల సంఘం నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ,,,గత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విఆర్ఎలను రెగ్యులర్ చేస్తూ కారుణ్య (వారసత్వ) నియామకాల కోసం జీవో నెంబర్ 81,85 ప్రకారం వారసులకు ఉద్యోగ నియామకం కోసం జీవోలు జారి చేయబడిందని గుర్తు చేశారు. గత 10 నుండి 12 సంవత్సరాలుగా 61 ఏండ్లు విఆర్ఏ వారసులము ఉన్నత విద్యార్హతలు కలిగి ఉండి మా సేవలను ప్రభుత్వం చేపట్టే ప్రతి కార్యక్రమాన్ని ప్రజల్లోకి



తీసుకుపోవడానికి మా వంతు ఎంతో కృషి చేస్తున్నామన్నారు. జీఓ వచ్చినప్పటి నుండి ఇప్పటివరకు 61 సంవత్సరాలు పైబడిన విఆర్ఏ లు చాలామంది మరణించారని,గత 20 నెలలుగా 20555మంది విఆర్ఎలు చేయవలసిన విధులను కేవలం 3797విధులు నిర్వహిస్తున్నారు. రాష్ట్రంలో గల 3797 మంది 61 సంవత్సరాలు పైబడిన విఆర్ఏ వారసులకు నియామక ఉత్తర్వులు ఇవ్వనందువలన వారి కుటుంబాల ఆర్థిక పరిస్థితి అగమ్యగోచరంగా మారిందన్నారు. మానసికంగా కూడా ఎంతో కుంగిపోతున్నారు మా యందు మానవీయ కోణంలో దయతలచి, 3797మంది విఆర్ఎల వారసులకు నియామక ఉత్తర్వులు ఇవ్వాలని లేఖలో కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఆంజనేయులు, శ్రీకాంత్, శ్రీనివాస్, గంగ మల్లు, శ్రీనివాస్, తదితరులు ఉన్నారు...

## భిక్కనూరు గ్రామ పంచాయతీ ఆదాయానికి గండం

-పంచాయతీ ఖజానాకు గండి కొడుతున్నదెవరు?
-మార్కెట్ స్థలానికి నీలి నీడలు..

భిక్కనూరు మార్చి 30 ( తెలంగాణ పత్రిక మండళ)

మండల కేంద్రంలో గల గ్రామ పంచాయతీకి ఆయువుపట్టు లాంటి ఆదాయ వనరులపై స్వార్థపరుల నీడ పడింది, మండల కేంద్రమైన భిక్కనూరులో ప్రతి ఆదివారం జరిగే "అంగడి"(సంత)కేవలం వ్యాపారానికే కాదు,గ్రామ పంచాయతీ ఆదాయానికి కూడా ప్రధాన వనరు,కానీ ప్రస్తుతం ఈమార్కెట్ చుట్టూ అక్రమాల ముసుగు కమ్ముకుంది, అతిపెద్ద ఆదాయ వనరు.. అగమ్యగోచరంగా నిర్వహణ! భిక్కనూరు చుట్టుపక్కల ఉన్న 12 గ్రామాల ప్రజలు,రైతులు పండించిన కూరగాయలు,తమ ఉత్పత్తులను అమ్ముకోవడానికి, అవసరమైన వస్తువులను కొనుగోలు చేయడానికి, ఈమార్కెట్కు వస్తుంటారు, ఆదివారం వచ్చిందంటే చాలు ఈప్రాంతమంతా వందల మందితో కిటకిటలాడుతుంది, ఇంత పెద్ద ఎత్తున జనసంచారం ఉన్న చోట వసూలు చేసే 'తైబజార్' రుసుము ద్వారా పంచాయతీకి ఏటా లక్షలాది రూపాయల ఆదాయం రావాలి కానీ,ఆదాయం ఏమవుతోంది? గ్రామాభివృద్ధికి ఖర్చు చేస్తున్నారా? లేక మధ్యవర్తుల జేబుల్లోకి వెళ్తోందా? అన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది. రైతులకు చుక్క నీరు లేదు.. కానీ వసూళ్లు మాత్రం జోరు! మార్కెట్ నుండి భారీగా ఆదాయం వస్తున్నప్పటికీ, అక్కడ కనీస మౌలిక సదుపాయాలు మచ్చుకైనా కనిపించవు. ఎండలో గంటల తరబడి కూర్చుని వ్యాపారం చేసే రైతులకు కనీసం తాగడానికి మంచినీటి సదుపాయం కూడా పంచాయతీ కల్పించలేదు. వసూలు చేస్తున్న పన్నులో కనీసం 10 శాతం కూడా రైతు సౌకర్యాల కోసం ఖర్చు చేయడం లేదన్నది నగ్న సత్యం. సమాచార హక్కు చట్టం అస్త్రం వేసినా సమాధానం లేదు! ఈ అక్రమాలపై



అనుమానం వచ్చిన కొందరు సామాజిక కార్యకర్తలు 'సమాచార హక్కు చట్టం' కింద ఆదాయ,వ్యయాల వివరాలు కోరుతూ అట్టి మార్కెట్ విషయంలో పూర్తి స్థాయి వివరాలు కావాలని దరఖాస్తు చేశారు. అయితే, నెలలు గడుస్తున్నా పంచాయతీ అధికారులు ఆ సమాచారాన్ని ఇవ్వడానికి నిరాకరిస్తున్నారు. సమాచారం ఇస్తే ఎక్కడ తమతప్పులుబయటపడతాయోనన్న భయంతోనే అధికారులు గోప్యత పాటిస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు. సమగ్ర విచారణ జరగాలి.. త్రైబజార్ వేలం ద్వారా మార్కెట్ నుండి వచ్చిన ఆదాయం ఎంత? అది ఎక్కడ ఖర్చు చేశారు? అన్న దానిపై ఉన్నత స్థాయి కమిటీతో విచారణ జరిపించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు, పంచాయతీల అభివృద్ధికి మూలస్తంభాలైన ఆదాయ వనరులను కాపాడుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉంది. భిక్కనూరు మార్కెట్ వివాదం తేలకపోతే,అది కేవలం పంచాయతీ ఆదాయానికే కాదు, వ్యవస్థపై ప్రజలకు ఉన్న నమ్మకానికే గండం, సోమవారం నిర్వహించిన తేబజార్ వేలంలో వారంతపు (ఆదివారం) సంత వేలం పూర్తి చేయబడింది, రోజువారి సంత వేలం వాయిదా పడడం గ్రామపంచాయతీ చరిత్రలో ఇది రెండవసారి అని గ్రామ ప్రజలు పేర్కొన్నారు, గతంలో ఎప్పుడైనా నిర్వహించారంటే వారాంతపు రోజువారి స్వంత ఒకేసారి పూర్తి జరిగేది ఇలా జరగడం వెనుక రోజువారి స్వంతకు గండి పడినట్లు స్పష్టంగా కనిపిస్తున్నది అని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తీ పరుస్తున్నారు.

## గోపినగర్‌లో ఉత్సాహంగా జిల్లా స్థాయి కుస్తీ పోటీలు



-రాష్ట్రస్థాయి కుస్తీ పోటీలకు 18 మంది ఎంపిక...

రంగారెడ్డిజిల్లా,శేరిలింగంపల్లి,మార్చి30,(తెలంగాణ పత్రిక)

రంగారెడ్డి జిల్లా అమెచ్యూర్ రెజ్లింగ్ అసోసియేషన్ నేతృత్వంలో జిల్లా స్థాయి అండర్ 20 పురుషులు, మహిళల కుస్తీ పోటీలు ఘనంగా జరిగాయి. తుల్జాభవాని వ్యాయామశాల ఆధ్వర్యంలో గోపినగర్ ప్రధాన కూడలిలో సోమవారం జరిగిన ఈ పోటీలలో జిల్లాలోని వివిధ వ్యాయామశాలల నుంచి దాదాపు 100 మంది క్రీడాకారులు పాల్గొని తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారు. ఫ్రీ స్టైల్ వివిధ కేజీల విభాగంలో అభినయ్, శ్రీధర్, భరత్ బాబు, నాగేందర్, ఉమేష్, పియూష్ సింగ్, అభిషేక్, జయ కిషన్ యాదవ్, సోమనాథ్ రెడ్డి, మహిళలు అపూర్వ, లక్ష్మి, శ్రీనిధి, రోమన్ గ్రీక్ స్టైల్ విభాగంలో వివిధ కేజీల పోటీల్లో శివకుమార్, ప్రణవ్ కుమార్, సాంబా ధనుంజయ్, సందీప్ చరణ్, సంపత్ కుమార్, దీప్ సింగ్, రవి కిరణ్, అభిరామ్ రెడ్డిలు మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నారు. మీరందరూ ఏప్రిల్ 2వ తేదీ కామారెడ్డి లో జరగనున్న స్థాయి రెజ్లింగ్ పోటీలకు అర్హత సాధించారు. విజేతలకు ముఖ్య అతిథులుగా పాల్గొన్న పిసిసి ప్రధాన కార్యదర్శి శేరిలింగంపల్లి ఇన్చార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్, బిఆర్ఎస్ శేరిలింగంపల్లి ఉమ్మడి డివిజన్ ఇంచార్జ్ రవికుమార్ యాదవ్, మాజీ కార్పొరేటర్ అశోక్ గౌడ్, మాజి కౌన్సిలర్ దొంతి లక్ష్మీనారాయణ గౌడ్, నాయకులు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి, మూల వెంకటేష్ గౌడ్, దుర్గం వీరేశం గౌడ్, విజయ్ కుమార్ రెడ్డి, కాటా నరసింహ గౌడ్, కొమరగౌని వెంకటేష్ గౌడ్, పుట్ట వినయ కుమార్ గౌడ్, బెజగం కేశవులు, లీలానంద్ గౌడ్, గోపాల్ యాదవ్, కలివేముల వీరేశం గౌడ్, పుట్ట శ్రీకాంత్ గౌడ్, గఫూర్, పవన్ గౌడ్, నర్సింహా తదితరులు పతకాలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ.. కుస్తీ అంటే భారతీయ ప్రాచీన మల్ల యుద్ధమని, ఒలంపిక్స్



లోను ప్రాధాన్యతను సంతరించుకున్నదని అన్నారు. అలాంటి కుస్తీ వైపు యువత అడుగు లు వేయడం అభినందనీయమని అన్నారు. లింగంపల్లిలో జిల్లా స్థాయి పోటీలు నిర్వహించిన తుల్జా భవాని వ్యాయామశాల నిర్వాహకులు లచ్చుమొళ్ల పాండు గౌడ్, వారి కుమారులు అరవింద్ గౌడ్, మోహన్ గౌడ్, రోషన్ గౌడ్ లను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అమెచ్యూర్ రెజ్లింగ్ అసోసియేషన్ అధ్యక్షులు కే.యాదయ్య, కార్యనిర్వాహక కార్యదర్శి ఎస్.పాండు, ఉపాధ్యక్షులు హీరలాల్, కార్యదర్శి భగవాన్ సింగ్, కుస్తీ ప్రముఖులు రాజు, శ్రీధర్, రాజ్ కుమార్, సుధాకర్, రమ్య, శ్రీనివాస్, విశ్వంభర్ సింగ్, నవీన్, ప్రకాష్ సింగ్ బస్తీవాసులు సంఖ్యలో పాల్గొన్నారు..

## మున్సిపల్ కార్యాలయంలో ప్రధాన మంత్రి మోడీ ఫోటో ఏర్పాటు చేయాలి

-బీజేపీ నాయకులు..

తెలంగాణ పత్రిక ప్రెస్ రిపోర్టర్ మోహన్ మార్చి 30

బోధన్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో భారత ప్రధాని నరేంద్రమోడీ ఫోటో ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ ను బీజేపీ నాయకులు సోమవారం ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి కోరారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ, దేశ అభివృద్ధికి ప్రజల సంక్షేమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేసిన సేవలు విశేషమని పేర్కొన్నారు. ఆయన నేతృత్వంలో దేశం అనేక రంగాల్లో పురోగతి సాధించిందని తెలిపారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకుల అభ్యర్థనను పరిశీలించిన మున్సిపల్ అధికారులు, కమిషనర్ కార్యాలయంలో ప్రధానమంత్రి ఫోటోను ఏర్పాటు చేశారు. ఫోటో ఏర్పాటు చేయడంపై నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ, ప్రభుత్వ కార్యాలయాల్లో దేశ నాయకుల సేవలను గుర్తుచేసే విధంగా ఇలాంటి చర్యలు చేపట్టడం మంచి సంప్రదాయమన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ మాజీ అధ్యక్ష, కార్యదర్శులు బాలరాజు, పవన్, బీసీ మోర్చా అధ్యక్షులు గంగాధర్ లు ఉన్నారు.



# క్రికెట్ బెట్టింగ్ కి యువత దూరంగా ఉండాలి

**-బెట్టింగ్ కి పాల్పడితే కఠిన చర్యలు తప్పవు.**

తెలంగాణ పత్రిక జహీరాబాద్(ప్రతినిధి)మార్చ్ 30,

యువత, విద్యార్థుల భవిష్యత్తు నాశనం చేసే బెట్టింగ్ మహమ్మారికి దూరంగా ఉండండి. క్రికెట్ బెట్టింగ్‌లు మరియు ఇతర అక్రమ జూదాల పట్ల యువత, విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని జహీరాబాద్ టౌన్ ఎస్.ఐ. వినయ్ కుమార్ గారు ఒక ప్రకటనలో హెచ్చరించారు. ముఖ్యంగా డబ్బు సంపాదనపై ఉన్న వ్యామోహంతో యువత తమ విలువైన జీవితాలను పణంగా పెడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. డబ్బు విలువ తెలుసుకోండి కష్టపడకుండా సులభంగా డబ్బు సంపాదించాలనే ఆలోచన మిమ్మల్ని అప్పుల ఊబిలోకి నెడుతుంది. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి సంపాదించిన డబ్బును బెట్టింగ్‌లకు తగలేసి వారి నమ్మకాన్ని వమ్ము చేస్తున్నారు అని అన్నారు. క్రికెట్ ఒక క్రీడ మాత్రమే క్రికెట్‌ను ఒక వినోదంగా, క్రీడగా మాత్రమే చూడండి. దానిని బెట్టింగ్‌గా మార్చి మీ బంగారు భవిష్యత్తును అంధకారం చేసుకోవద్దు. బెట్టింగ్ వంటి అక్రమ కార్యకలాపాల్లో పాల్గొని పోలీసు కేసుల్లో ఇరుక్కుంటే, భవిష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగాలకు, పాస్‌పోర్ట్ వెరిఫికేషన్‌కు మరియు ఇతర ఉన్నత అవకాశాలకు ఆటంకం కలుగుతుంది. బెట్టింగ్‌లో డబ్బు కోల్పోయిన వారు తీవ్రమైన మానసిక ఒత్తిడికి లోనై,ఆత్మహత్యల వంటి దారుణమైన నిర్ణయాలు తీసుకుంటున్నారు. అటువంటి పొరపాట్లు చేయవద్దు. మీ పరిసరాల్లో ఎక్కడైనా క్రికెట్ బెట్టింగ్ లేదా అక్రమ నగదు లావాదేవీలు జరుగుతున్నట్లు సమాచారం ఉంటే వెంటనే ఐఋఖ్రీ 100 కి లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించండి. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి. "నేటి యువతే రేపటి దేశ భాగ్యవిధాతలు. చెడు అలవాట్లకు దూరంగా ఉండి, క్రమశిక్షణతో కూడిన జీవితాన్ని గడపాలని యూవత



ఒక మంచి ఆలోచనతో దేశ సేవలో ఉంటూ,భవిషత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆయన యువతకు కోరారు.

# ముందస్తు అక్రమ అరెస్టులను ఖండించిన మాజీ సర్పంచ్లు

**-అర్ధరాత్రి అరెస్టులు చేయడం నీచమైన చర్యగా అభివర్ణిస్తున్నాం.....**
**-ఉగ్రవాదులం కాదు ఊరు కోసం చేసిన అభివృద్ధి పనుల బిల్లులు అడుగుతున్నాం....**
**-రావలసిన పెండింగ్ బిల్లులను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలి...**

నర్సంపేట మార్చి 30 తెలంగాణ పత్రిక

సర్పంచ్ ల పెండింగ్ బిల్లుల విషయమై చలో అసెంబ్లీ హైదరాబాద్ వెళ్ళకుండా మండల మాజీ సర్పంచ్ లను ముందస్తు గా అక్రమ అరెస్టులు చేసిన నెక్కొండ పోలీసులు,తాజా మాజీ సర్పంచులకు రావాల్సిన పెండింగ్ బిల్లులను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాల్సింది పోయి, శాంతియుతంగా ఉద్యమిస్తున్న సర్పంచుల ఉద్యమాన్ని అణిచివేయడం, సర్పంచులపై కక్ష సాధింపు చర్యలు చేపట్టడం చాలా బాధాకరం. సోమవారం రోజు జరగబోయే అసెంబ్లీ ముట్టడి



కార్యక్రమం చేపట్టిన మాజీ సర్పంచ్ లను ఎట్టు వెళ్లకుండా ముందస్తుగా అరెస్టులు చేయడం నీచమైన చర్యగా అభివర్ణిస్తున్నాము మేము దొంగలం కాదు మేము హత్యలు చేయలేదు ఊరు కోసం చేసిన అభివృద్ధి పనుల విషయమై రావాల్సిన బిల్లుల కోసం రిలే నిరాహార దీక్షలు చేసిన ప్రభుత్వ స్పందన లేదు కానీ సోమవారం రోజు చలో అసెంబ్లీ హైదరాబాద్ ప్రోగ్రాం పెడితే పోలీసులు వచ్చి రాత్రికి రాత్రి ఎక్కడి




అక్కడ సర్పంచుల ను అరెస్ట్ చేసి నెక్కొండ పోలీస్ స్టేషన్ తీసుకువచ్చినారు శాంతి యుతంగా చేపట్టిన కార్యక్రమాలను ఇలా అడ్డుకోవడం ప్రభుత్వం కక్ష సాధింపు చర్య అని తాజా మాజీ సర్పంచ్ లు తమ ఆవేదన వ్యక్తంచేశారు అరెస్ట్ అయిన మాజీ సర్పంచ్ లు మాదాసు రవి గాడుదుల కుమార్ ఆలెకుంట సురేందర్ బాదవత్ రవి స్వరూప కొర్నే శైలజ ప్రభాకర్ తదితరులు.

# వీధి వ్యాపారులపై ప్రభుత్వాల నిర్లక్ష్యం దేశవ్యాప్తంగా తిరుగుబాటుకు నాంది

**-చట్టం ఉంది...అమలు లేదు హాకర్లను రోడ్లపైకి నెట్టేసిన ప్రభుత్వాలు**

హైదరాబాద్ మార్చి 30,(తెలంగాణ పత్రిక)

హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన తెలంగాణ స్ట్రీట్ హాకర్స్ అసోసియేషన్ జాతీయ కార్యవర్గ సమావేశం ప్రభుత్వాల వైఫల్యాలను బహిర్గతం చేసింది. రాష్ట్ర అధ్యక్షుడు సి. హెచ్. సతీష్ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో దేశవ్యాప్తంగా ఉన్న పరిస్థితులపై నాయకులు మండిపడ్డారు. బీహార్ నుంచి రాజేష్ గురునాని, ఒడిశా నుంచి మహేశ్వర్ బాల్, ప్రీతమ్ సింగ్, కర్ణాటక నుంచి అన్వర్ షరీఫ్ పాల్గొని ప్రభుత్వాల అసలు వైఖరిని ఎండగట్టారు. చట్టం కాగితాలకే పరిమితం తీవ్ర విమర్శలు వీధి వ్యాపారుల చట్టం వచ్చి 13 సంవత్సరాలు అవుతున్నా అమలు మాత్రం శూన్యం. ప్రభుత్వాలు పాలసీ రూపొందించడంలో పూర్తిగా విఫలమయ్యాయని సమావేశంలో మండిపడ్డారు. చట్టాన్ని ఉద్దేశపూర్వకంగా అమలు చేయకుండా నిర్లక్ష్యం అధికారుల అక్రమ తొలగింపులు పేదల జీవనోపాధిపై దాడి ఇవన్నీ ప్రభుత్వాల నిర్లక్ష్యానికి ప్రత్యక్ష ఉదాహరణలని విమర్శించారు. అధికారుల దౌర్జన్యం జీవనోపాధిపై దాడి దేశంలోని అనేక రాష్ట్రాల్లో అధికారులు వీధి వ్యాపారులను అక్రమంగా తొలగిస్తూ, వారి జీవితాలను రోడ్డున పడేస్తున్నారని ఆగ్రహం వ్యక్తమైంది. ప్రభుత్వాలే చట్టాన్ని ఉల్లంఘిస్తున్నాయి అని నేతలు తీవ్రంగా విమర్శించారు పేదల పొట్టకొట్టే విధానాలను తక్షణమే ఆపాలని డిమాండ్ చేశారు దేశవ్యాప్తంగా భారీ పోరాటానికి హెచ్చరిక




ఈ పరిస్థితి కొనసాగితే దేశవ్యాప్తంగా భారీ స్థాయిలో ఉద్యమం తప్పదని స్పష్టం చేశారు. వీధి వ్యాపారుల చట్టాన్ని వెంటనే అమలు చేయాలి హక్కులను రక్షించాలి లేకపోతే ప్రభుత్వాలకు గట్టి గుణపాఠం చెబుతామని హెచ్చరించారు నాయకుల పాల్గొనిక ఈ కార్యక్రమాన్ని దయ్యాల శ్రీనివాస్ సమన్వయం చేయగా, లుధియా, రమేష్, గుంటి కుమార్, కురుమ, రఫీక్, విశాల్ సింగ్, భూదేవి, అంజలి తదితరులు పాల్గొన్నారు.

# సింగూర్ నుంచి ఘనపూర్‌కు 0.3 టీఎంసీ నీరు విడుదల చేయాలి

**-రైతులను ఆదుకోవాలి.**
**-మాజీ డిప్యూటీ స్పీకర్ యం.పద్మ దేవేందర్ రెడ్డి**

పాపన్నపేట, ప్రతినిధి మార్చి 30:(తెలంగాణ పత్రిక)

సింగూర్ ప్రాజెక్ట్ నుండి ఘనపూర్ రాయకట్టకు 0.3 టీఎంసీ నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని మాజీ డిప్యూటీ స్పీకర్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు ఎం. పద్మ దేవేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం పాపన్నపేట మండలం చిత్రియాల గ్రామ శివారులో పంటపొలాలను పార్టీ మండల నాయకులతో కలిసి ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతి సంవత్సరం రైతుల అవసరాలకు అనుగుణంగా నీటిని విడుదల చేసి రెండు పంటలు పండించే అవకాశం కల్పించారని తెలిపారు. ఘనపూర్ ఆయకట్ట పరిధిలో ఎఫ్ఎం, ఎఫ్ఎన్ కాలువల ద్వారా మూడు మండలాలకు సాగునీరు అందుతూ రైతులు పుష్కలంగా పంటలు పండించుకునేవారని చెప్పారు. పండించిన పంటలను ప్రభుత్వం కొనుగోలు చేసి మద్దతు ధర ఇచ్చి రైతులను ఆదుకున్నదని గుర్తుచేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం నీటి సమస్యలను పట్టించుకోవడం లేదని ఆమె ఆరోపించారు. ఈ సీజన్‌లో సింగూర్ నుంచి నీటిని విడుదల చేయకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. జిల్లా కలెక్టర్, ఇరిగేషన్ అధికారులకు వినతిపత్రాలు ఇచ్చినా స్పందన లేదన్నారు. రైతులకు క్రాప్ హాలిడే ప్రకటించకపోవడం, నష్టపరిహారం ఇవ్వకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. నర్సాపురం ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అసెంబ్లీలో ఈ అంశాన్ని ప్రస్తావించినప్పటికీ ప్రభుత్వం స్పందించలేదని విమర్శించారు. పంటలు పొట్టదశలో ఉన్నందున వెంటనే నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నాలు,



రాస్తారోకోలు చేపడతామని హెచ్చరించారు వీరి వెంట చిత్రియల్ సర్పంచ్ సురేష్, పాపన్నపేట్ మండల పార్టీ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, ఏడుపాయల మాజీ చైర్మన్ బాల గౌడ్, మాజీ రైతుబంధు అధ్యక్షులు సోములు,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ల ఫోరమ్ అధ్యక్షులు కొత్తపల్లి జగన్, మాజీ సర్పంచులు గురుమూర్తి గౌడ్, బద్రి.మల్లేశం శ్రీనాథ్ రావు, నాయకులు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# పోగొట్టుకున్న 10 ఫోన్లు బాధితులకు అప్పగింత

పాపన్నపేట, ప్రతినిధి మార్చి 30:(తెలంగాణ పత్రిక)

ఇటీవల వివిధ ప్రాంతాల్లో పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లు పోలీసులు రికవరీ చేసి బాధితులకు అప్పగించినట్లు ఎస్ఐ సార శ్రీనివాస్ తెలిపారు. సోమవారం పోలీస్ స్టేషన్లో నిర్వహించిన కార్యక్రమంలో వివిధ ప్రాంతాల్లో పోగొట్టుకున్న 10 ఫోన్లో ను బాధితులకు అప్పజెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు వివిధ ప్రాంతాలలో 485 ఫోన్లు పోగొట్టుకోగా, ఇప్పటికీ 92/44 శాతం 449 ఫోన్ లను రికవరీ చేసి బాధితులకు అప్పజెప్పడం జరిగిందని తెలిపారు.



## సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా చేస్తున్న ఆశ కార్యకర్తలు



ఎలిగేడు, మార్చ్30, (తెలంగాణ పత్రిక)

సోమవారం రోజున ఎలిగేడు మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో సిఐటియు ఆధ్వర్యంలో ఆశ కార్యకర్తలు కండ్లకు గంటలు కట్టుకొని ధర్నా నిర్వహించారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలను సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వ వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ కండకు గంతలు కట్టుకొని ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ డిమాండ్ల సాధన కోసం శాంతియుతంగా పోరాడుతుంటే అక్రమంగా అరెస్టులు చేస్తున్నారన్నారు. కనీస వేతనం రూ.18 వేలు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం రెండేళ్లు దాటినప్పటికీ ఇవ్వడం లేదన్నారు. తమ సమస్యలు పరిష్కరించేంత వరకు ఉద్యమాన్ని ఆపబోమని అవసరమైతే నిరవధిక సమ్మెకు వెనకాడబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు సరోజన, కార్యదర్శి లక్ష్మి, ఆశా కార్యకర్తలు లక్ష్మి, కళావతి, సృజన, పద్మ, పాల్గొన్నారు.

## ఆలయన్స్ క్లబ్ అధ్యక్షునిగా బండారి నర్సయ్య ఏకగ్రీవ ఎన్నిక




ఇల్లంతకుంట మార్చి 30 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండల కేంద్రంలో అలయన్స్ క్లబ్ ఎన్నికలు సోమవారం నిర్వహించగా, మండల కేంద్రానికి చెందిన బండారి నర్సయ్య అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గౌరవ అధ్యక్షునిగా గుడిసె ఐలయ్య, పీఆర్వోగా మామిడి రాజేల్లయ్య, ప్రధాన కార్యదర్శిగా కూనబోయిన బాలరాజు, మీడియా సెల్ ఇంచార్జ్‌గా దయ్యాల సురేష్, కోశాధికారిగా బొంగోని సత్యనారాయణ బాధ్యతలు స్వీకరించారు.సలహాదారులుగా మొగిల్ల బాబు, కీసరి కనుకయ్య, సార మల్లేశం, నార్ల లక్ష్మణ్, కొమ్మెర శ్రీనివాస్ ఎన్నిక కాగా, ఐ డొనేషన్ ఇంచార్జ్‌గా దొంతి స్వామి, బ్లడ్ డొనేషన్ ఇంచార్జ్‌గా అంతటి తిరుపతి ఎంపికయ్యారు. జనరల్ క్యాంప్ ఇంచార్జ్‌లుగా ఎర్రోజు మహేందర్, సుంకపాక రవి, బండారి మాధవి, కూనబోయిన భాగ్యలక్ష్మి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు బండారి నర్సయ్య మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఏకగ్రీవంగా ఎన్నుకున్న సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో అలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పేదల కోసం, నిరుపేద విద్యార్థుల కోసం మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. గ్రామ, మండల స్థాయిలో అలయన్స్ సేవలను మరింత విస్తరించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

## జనగామ గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం (సివిల్ రైట్స్ డే)

**-ముఖ్య అతిథిగా పెద్దపల్లి జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరీ కమిటీ సభ్యులు కవ్వంపల్లి సతీష్.**

గోదావరిఖని మార్చి 30 (తెలంగాణ పత్రిక ప్రతినిధి )



స్థానిక రామగుండం కార్పొరేషన్ జనగామ గ్రామం 6వ డివిజన్ లో రెవెన్యూ అధికారులు వీఆర్వో సురేష్ ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవం (సివిల్ రైట్స్ డే )ను ఏర్పాటు చెయ్యగ ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధులుగా పెద్దపల్లి జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరీ కమిటీ సభ్యులు కవ్వంపెల్లి సతీష్ , 6వ డివిజన్ కార్పొరేటర్ తోకల శ్యామనిరమేష్ పాల్గొన్నారు. దళితులకు అందే ప్రభుత్వం సంక్షేమ పథకాలు, మరియు కుల వివక్షత,అంటరానితనం, ఎస్సీ ఎస్టీ లకు చెందాల్సిన న్యామపరమైన హక్కులు, దళిత వాడ లల్లో జరిగే ప్రభుత్వ కార్యక్రమాలు, మరియు దేవాలయాన్ని సందర్శించిన సందర్భంగా దళితలకు ఎదురైయ్యే ఇబ్బందులు,వాటి పైన అవగాహన కల్పించారు. ఇంకా కార్యక్రమం లో టు టౌన్ పోలీస్ అధికారులు ఏఎస్ఐ తిరుపతి రెడ్డి, మున్సిపల్ వార్డు ఆఫీసర్ సంతోష్ కుమార్, మున్సిపల్ బిల్లు కలెక్టర్ రవి కుమార్, స్థానిక దళిత సంఘాల నాయకులు అంబేద్కర్ సంఘం అధ్యక్షులు జనగామ రాయలింగ్, జనగామ బొడ్డు మహేందర్,నేత కాని సంఘం రాష్ట్ర నాయకులు RK నేత, గ్రామ పెద్దలు జువ్వాడి రామారావు, నడిపెల్లి గోపాల్ రావు,మాల సంఘం నాయకులు ఐత లక్ష్మయ్య, భీమా శంకర్,మేకల నాగరాజు, పంజా అశోక్, భీమా సాగర్, గ్రామ నాయకులు డా చక్రపాణి,జనగామ శివ కుమార్,జనగామ సంతోష్, ఇందూరి చారి,తదితరులు పాల్గొన్నారు.



# జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

-జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 30 మార్చి

మెదక్ జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలను కల్పించుటకు2-4-2026 ,గురువారం రోజున మెదక్ ప్రైవేట్ ఐటిఐ (విద్యుత్ సబ్స్టేషన్ ఎదురుగా) లో. ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట 30 నిమిషాల వరకు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అపోలో ఫార్మసీ సంస్థలో హైదరాబాద్ నందు పనిచేయుటకు అర్హతలు ఉన్నవారు హాజరు కావాలన్నారు. 18 సంవత్సరాల వయసు నుండి 35 సంవత్సరాల వయసు గలవారు, బి ఫార్మసీ, డి ఫార్మసీ, ఏం ఫార్మసీ అర్హత, రూపాయలు 19,726 జీతంతో 25 ఫార్మసిస్ట్ ఉద్యోగాలు,18 సంవత్సరాల వయసు నుండి 35 సంవత్సరాల మధ్య వయస్సు ఉండి ,డి ఫార్మసీ ,బి ఫార్మసీ ,ఏం ఫార్మసీ అర్హత, రూపాయలు 16,947 జీతంతో 20 ట్రైనీ ఫార్మసిస్ట్ ఉద్యోగాలు 18 నుంచి 35 సంవత్సరాల మధ్య వయస్సు ఉండి 10, ఇంటర్ ,డిగ్రీ అర్హత కలిగిన రూపాయలు 16,383 జీతం తో 25 ఫార్మసీ అసిస్టెంట్ ఉద్యోగాలు 18 నుంచి 208 సంవత్సరాల వయస్సు ఉండి బి బి ఏ , బి ఎస్ సి (కెమిస్ట్రీ, న్యూట్రీషియన్, ఫుడ్ సైన్స్) అర్హత కలిగి, రూపాయలు 18,640 జీతంతో 5 ప్రోడక్ట్ అడ్వైజర్ ఉద్యోగాలు 18 సంవత్సరాల వయసు నుండి 26 సంవత్సరాల మధ్య ఉండి,పదవ తరగతి ,ఇంటర్, డిగ్రీ రూపాయలు 12,500 జీతంతో 25 రిటైల్ ట్రైనీ అసోసియేట్ ఉద్యోగాలు ఉన్నాయని అర్హత ,ఆసక్తిగల మెదక్ జిల్లాలో నిరుద్యోగ అభ్యర్థులు జాబ్ మేళాకు పూర్తి సమాచారంతో , అనుభవం ఉన్నవారు, ఫ్రెషర్స్ పాల్గొనవచ్చని సోమవారం జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. మరిన్ని వివరాల కోసం 8247656356 నంబర్ను సంప్రదించాలన్నారు.

# ప్రజావాణి లో 117 దరఖాస్తులు



-జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి ,మార్చి 30, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ప్రతీ సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో 117 దరఖాస్తులు వచ్చాయని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీలను అర్జీదారులు తమ సమస్యల పై జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, అదనపు కలెక్టర్ విక్టర్, మధుమోహన్, సీఈఓ చందర్, ఆర్డీవో గిరి లు అర్జీలను సమర్పించారు. ఈ సందర్భంగా ఆయా శాఖలకు సంబంధించిన వివిధ రకాల సమస్యల పై వచ్చిన అర్జీలను స్వీకరించి సంబంధిత అధికారులకు ఇస్తూ తక్షణమే స్పందించి పరిష్కరించాలని ఆదేశించారు. ఈ గ్రీవెన్స్ లో జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులనుద్దేశించి మాట్లాడుతూ అర్జీదారుల నుండి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి పెండింగ్ లో లేకుండా వెంట వెంటనే పరిష్కరించాలని, పరిష్కారం కాని దరఖాస్తుల పై వివరంగా దరఖాస్తుదారునికి తెలపాలని అన్నారు. ఈ ప్రజావాణి లో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# యూరియా యాప్ ను పూర్తిగా తొలగించాలి





తెలంగాణ పత్రిక ప్రెస్ రిపోర్టర్ మోహన్. బోధన్ మార్చ్ 30..


బోధన్ పట్టణంలోని మహాలక్ష్మి కళ్యాణమండపంలో యూరియా యాప్ కొద్దిగా తొలగించాలని లేదా సంఘ పరిధిలోని గ్రామ లకు మాత్రమే పరిమితం చేసే విధంగా సవరణ చేయాలని ఏ రవీందర్ అన్నారు బోధన్ మండలంలో సోమవారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మహాజన సభ సమావేశం అధ్యక్షతన నిర్వహించారు సంఘ కార్యదర్శి జమ ఖర్చుల పట్టిక తో పాటు సంఘ లావాదేవీల వివరాలు చదివి వినిపించారు. మొక్కల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి ఎకరాకు 40. క్వింటాల వరకు కొనుగోలు చేయాలని రబి పంటకు వేలిముద్రపు బదులు ఓటిపిని విధానాన్ని అమలు చేయాలని తీర్మానించారు వడ్ల కొనుగోలు కేంద్రం త్వరలో ఏర్పాటు చేయాలని వడ్లను ట్రాక్టర్ల ద్వారా రైస్ మిల్లులో పంపాలని అనుమతి ఇవ్వాలని తీర్మానించారు. ఈ మహాజన సభకు వి డి సి. అధ్యక్షుడు గంగాధర్ పట్వారి మాజీ సంఘ అధ్యక్షులు ఉదిమిర్ లక్ష్మణ్ వైస్ చైర్మన్ వీరభద్రరావు మాజీ విడిసి చైర్మన్ పోతు రెడ్డి. గ్రామ పెద్దలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గంభీరావుపేటలో నర్సింగ్ హోమ్ ప్రైవేట్ హాస్పిటల్ ప్రారంభం

-ముఖ్య అతిథిగా హాజరైన మాజీ శాసనసభ్యులు కటకం మృత్యుంజయం

గంభీరావుపేట తెలంగాణ పత్రిక మార్చి 30





రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో ఆదిత్య నర్సింగ్ హోమ్ ప్రైవేట్ హాస్పిటల్ ను సోమవారం రోజున మాజీ శాసనసభ్యులు కటకం మృత్యుంజయం స్థానిక సర్పంచ్ మల్లు గారి పద్మ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రంలో ఆదిత్య హాస్పిటల్ యజమాన్యం ఏర్పాటు చేయడం శుభ సూచకమని ఈ మండల ప్రాంతంలో ఎంబీబీఎస్ వైద్యులు లేక కామారెడ్డి సిద్దిపేట సిరిసిల్ల హైదరాబాద్ లాంటి దూర ప్రాంతాలకు వెళ్లి వైద్యం చేయించుకుంటున్నారని దాన్ని దృష్టిలో ఉంచుకొని ఇక్కడి మండల ప్రజల కోసం అతి తక్కువ ఖర్చుతో ల్యాబ్ టెస్టులు ఎంబిబిఎస్ వైద్యులు 24 గంటలు అందుబాటులో ఉంటారని ఇట్టి అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకొని మంచి వైద్యం చేయించుకొని ఆరోగ్యవంతంగా ఉండాలని అన్నారు. ఆదిత్య హాస్పిటల్ యజమాన్యం కటకం మృత్యుంజయం గ్రామ సర్పంచ్ పద్మ తో పాటు పాలకవర్గ సభ్యులను శాలువలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ మండల అధ్యక్షులు హమీద్. ఉపసర్పంచ్ కమలాకర్ రెడ్డి మాజీ జెడ్పిటిసి మల్లుగారి నర్సాగౌడ్ వార్డు సభ్యులు రెడ్డి మల్ల రాజనర్సు పిట్ల శ్రీమతి గొల్ల సుశాంతిక నేతికుంట వరలక్ష్మి చిలుక ప్రశాంత్ అక్కపెల్లి లత వీరబోయిన శ్రావణి కరువారి శంకర్ గ్యార దేవరాజు దేవసాని కృష్ణ ఎగదండి స్వామి కాంగ్రెస్ నాయకులు అక్కపెల్లి బాలయ్య లక్కం నాంపల్లి గౌరీ శంకర్ ఏడబోయిన ప్రభాకర్ గోపయ్య గారి లక్ష్మీనారాయణ యేళ్ల బాలకృష్ణ యేళ్ల బాపురావు నిమ్మల తిరుపతి గౌడ్ బంగ్లా రాజ్ గౌడ్ గ్రామ పురోహితులు రాచర్ల పార్థసారథి శర్మ యేళ్ల గోపి కోటగిరి రాజేష్ తోపాటు వివిధ పార్టీల నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో వేగం పెంచాలి: జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ జిల్లా మార్చి 30, తెలంగాణ పత్రిక





జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొని ప్రజల నుంచి నేరుగా వినతులు స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల నుంచి వచ్చిన ప్రతి దరఖాస్తును సంబంధిత అధికారులు తక్షణమే పరిశీలించి, నిర్ణీత కాలంలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారాన్ని అత్యంత ప్రాధాన్యతగా తీసుకుని, పారదర్శకంగా వేగవంతంగా సేవలు అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు సాంకేతికతను వినియోగిస్తూ, తహసీల్దార్లు, ఎంపీడీవోలు మరియు ఇతర సంబంధిత అధికారులతో గూగుల్ మీట్ ద్వారా నేరుగా అనుసంధానం చేసి, ఎల్ఈడి స్క్రీన్ ద్వారా దరఖాస్తుదారులతో ప్రత్యక్షంగా మాట్లాడే విధానాన్ని అమలు చేశారు. ఈ విధానంతో సంబంధిత అధికారులు సమస్యను వెంటనే అర్థం చేసుకుని, తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకునే అవకాశం కలిగిందని కలెక్టర్ తెలిపారు. అలాగే, నిరక్షరాస్యులైన దరఖాస్తుదారులకు సహాయం అందించేందుకు హెల్ప్ డెస్క్ను ఏర్పాటు చేసి, సీనియర్ సిటిజన్లు రిటైర్డ్ ఉద్యోగుల సేవలను వినియోగిస్తూ ప్రతి వారం గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమానికి వచ్చిన దరఖాస్తుదారుల కోసం ఆరోగ్య పరీక్షల హెల్త్ క్యాంప్ను కూడా ఏర్పాటు చేశారు. సోమవారం రోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 165 దరఖాస్తులు అందినట్లు తెలిపారు. అందులో రెవెన్యూ శాఖకు సంబంధించినవి71,జీడబ్ల్యూఎంసీకి సంబంధించినవి 23, ఇతర శాఖలకు సంబంధించినవి 71 దరఖాస్తులు ఉన్నట్లు వెల్లడించారు. రెవెన్యూ శాఖకు సంబంధించిన దరఖాస్తులు అధికంగా వచ్చిన నేపథ్యంలో, వాటిని సంబంధిత తహసీల్దార్లకు పంపించి త్వరితగతిన పరిష్కారం కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జి. సంధ్యారాణి, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) వై.వి. గణేష్, జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మి, డీఆర్డీఓ రాంరెడ్డి, నర్సంపేట ఆర్డీవో ఉమారాణి, హౌసింగ్ పీడీ శ్రీవాణి, డీఎంహెచ్వో డాక్టర్ సాంబశివరావు, తదితర శాఖల జిల్లా అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

# మోసపూరిత కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు,విద్యార్థులకు ఇచ్చిన హామీలను అమలు చెయ్యాలి

జోగులాంబగద్వాలజిల్లాప్రతినిధి(తెలంగాణపత్రిక)మార్చి30





ఆర్ఎస్వీఆధ్వర్యంలో నిర్వహించిన పోరు దీక్ష కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు మాజీ మున్సిపల్ చైర్మన్ బీఎస్.కేశవ్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ వైయస్సార్ చౌక్ నందు బిఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కురవ పల్లయ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నిరుద్యోగులకు, విద్యార్థులకు ఇచ్చిన హామీల అమలుకై "పోరు దీక్ష" కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై,సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుద్యోగులకు,విద్యార్థులకు మోసపూరిత కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చెయ్యకపోవడం ప్రభుత్వం యొక్క సిగ్గుచేటు అని మండిపడ్డారు... కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సరంలోపు 2 లక్షలు ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పి,మోసం చేశారని అన్నారు....ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు 10,000 వేల కోట్లు ఉంటే బడ్జెట్ లో 4 వేల కోట్లే కేటాయింపులు చేసి విద్యార్థులను,కళాశాల యాజమాన్యాలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని మండపడ్డారు..ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకుండా,జాబ్ క్యాలెండర్ ఇవ్వకుండా మోసం చేస్తుందని అన్నారు.గురుకులాలలో మౌలిక సదుపాయాలు కల్పించకుండగా, కలుషిత ఆహారం తినడం వలన రాష్ట్రంలో ఇప్పటికి 126 మంది విద్యార్థులు చనిపోవడం జరిగింది ఈ మరణాలకు బాధ్యత రేవంత్ రెడ్డి సర్కార్ దే అని అన్నారు...ఎస్సి, ఎస్టి విద్యార్థులు 10 వ తరగతి పాస్ అయితే 10,000,ఇంటర్ పాస్ అయితే పదిహేను వేలు, డిగ్రీ పాసైతే 25,000, పిజి పాస్ అయితే లక్ష, పిహెచ్డి పాస్ అయితే ఐదు లక్షలు ఇస్తా అని ప్రభుత్వం మోసం చేసిందన్నారు.6 గ్యారంటీ లకు పంగనామాలు పెట్టిన నయవంచన 420 రేవంత్ రెడ్డి సర్కార్ కు రాబోయే ఎన్నికలు బుద్ధి చెప్పాలని అన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేసే వరకు బి ఆర్ ఎస్ పార్టీ పోరాటం ఆగదు అని ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతూనే ఉంటాం అని హెచ్చరించారు.. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ పద్మ వెంకటేశ్వర్ రెడ్డి,చక్రధర్ రావు, జీ.రాఘవేంద్ర రెడ్డి, సూర్య గౌడ్,కోటేష్,మోనేష్,కౌన్సిలర్లు పులపాటి వెంకటేష్ జగదీష్, దుబన్న, చంటన్న, నరసింహులు,చిత్తరి కిరణ్,గంజిపేట రాజు,రంజిత్ కుమార్,గోవిందు,మహేష్, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, బి ఆర్ఎస్వీ నాయకులు, నిరుద్యోగులు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎండ తీవ్రతలు ఎక్కువగా ఉన్నందున జాగ్రత్తలు పాటించాలి

జోగులాంబ గద్వాల జిల్లా (తెలంగాణ పత్రిక)మార్చి30





జిల్లాలో ఎండ తీవ్రతలు 40 డిగ్రీలు ఉన్నందున వడదెబ్బకు గురి కాకుండా అన్ని ప్రభుత్వ కార్యాలయాల వద్ద చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ సూచించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఎండల తీవ్రతపై వైద్యశాఖ ఆధ్వర్యంలో జిల్లా అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో ఎక్కడ కూడా ఏ ఒక్కరు వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్త చర్యలు చేపట్టాలని, ఇందులో భాగంగా మండలాలలోని అన్ని ఎంపీడీవోలు, తహసీల్దార్ కార్యాలయాలు, గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద చలివేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. పాఠశాల విద్యార్థులు అంగన్వాడి చిన్నారులకు వడదెబ్బ తగలకుండా అన్ని జాగ్రత్తలు చర్యలు చేపట్టాలని, పాఠశాల విద్యార్థులకు ఇప్పటికే సగం రోజు పాఠశాలలను నిర్వహించడం జరుగుతుందన్నారు. వసతిగృహాలలో ఉండే విద్యార్థులు ఎండ పూట బయటకు వెళ్లకుండా ఉపాధ్యాయులు తగు జాగ్రత్తలు చేపట్టాలని సూచించారు. జిల్లా అధికారులు కూడా వడదెబ్బకు గురి కాకుండా టోపీలను వినియోగించాలని, తరచుగా నీరు సేవించాలని అన్నారు. గ్రామీణ ఉపాధి హామీ కూలీలు కూడా మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు నిర్వహించాలని అన్నారు. వైద్యాధికారులు అన్ని గ్రామ పంచాయతీలు మున్సిపాలిటీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్ లు పంపిణి చేయాలన్నారు. పక్షులు, పశువులకు కూడా నీటిని అందించేలా ఏర్పాటు చేయాలన్నారు. అత్యవసరమైతే తప్ప మధ్యాహ్నం వేళల్లో బయటకు వెళ్లకూడదని, ముఖ్యంగా పిల్లలు, వృద్దులు, గర్భిణీలు చాలా జాగ్రత్తగా ఉండాలన్నారు. తరచుగా తాగునీరు, మజ్జిగ, నిమ్మరసం, కొబ్బరి నీళ్లు, లేదా ఓఆర్ఎస్ ద్రావణం తీసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ ప్రజలకు సూచించారు. వడదెబ్బ బారిన పడకుండా తీసుకోవలసిన చర్యలపై ఏప్రిల్ రెండవ తేదీ నుండి నిర్వహించే ప్రజా పాలన గ్రామ సభలలో ప్రజలకు అవగాహన కలిగించాలని అధికారులకు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలపై ముద్రించిన గోడ పత్రికలను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశం ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, జిల్లా వైద్యాధికారి సంధ్య కిరణ్మయి, ఆర్డిఓ శ్రీనివాసరావు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు....

# ఏప్రిల్ 2 నుండి నిర్వహించే గ్రామ సభలకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలి

-కామారెడ్డిజిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి ,మార్చి 30, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)






ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అమలు చేస్తున్న 99 రోజుల కార్యాచరణలో, ఏప్రిల్ 2న నిర్వహించనున్న గ్రామ సభలను విజయవంతంగా నిర్వహించేందుకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కామారెడ్డిజిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్ల తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి గ్రామ సభలు, వార్డు , మున్సిపల్ సభల నిర్వహణపై దిశానిర్దేశం చేశారు. గ్రామ సభలు, మున్సిపల్ సభలను పండుగ వాతావరణంలో నిర్వహించడంతో పాటు ప్రజలు, ప్రజా ప్రతినిధులు చురుకుగా పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామ సభల నిర్వహణపై నివేదికలను సిద్ధం చేసి గ్రామ పంచాయతీల్లో ప్రదర్శించాలని, ప్రజా ప్రతినిధులకు ముందస్తుగా ఆహ్వానాలు పంపించాలని ఆదేశించారు. గ్రామాల్లో టామ్‌టామ్ ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు, ఖర్చు చేసిన నిధులు తదితర వివరాలను గ్రామ సభల సందర్భంగా ప్రజలకు తెలియజేయాలని సూచించారు. రైతు భరోసా, రుణమాఫీ, ధాన్యం సేకరణ, రైతులకు 500 బోనస్, ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 500 సిలిండర్ వంటి పథకాల లబ్ధిదారుల వివరాలను కరదీపికల రూపంలో తయారు చేసి సభకు వచ్చే ప్రతి ఒక్కరికి అందజేయాలని, అలాగే అర్జీలు స్వీకరించేందుకు ప్రత్యేక హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేయాలని, గ్రామ సభలకు ప్రజలు అధికంగా హాజరయ్యేలా రెండు రోజుల ముందుగానే ప్రచారం నిర్వహించాలని సూచించారు. సభకు వచ్చే ప్రజలకు టెంట్లు, షామియానాలు, మంచినీరు వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని, మినిట్ టు మినిట్ కార్యక్రమ ప్రణాళికను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ముందస్తు ఏర్పాట్లపై ఎంపీడీఓలు, ప్రత్యేక అధికారులు సమావేశాలు నిర్వహించి కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు.

# కామారెడ్డిజిల్లాస్థాయి విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశం

కామారెడ్డి ,మార్చి 30, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధ్యక్షతన మినీ సమావేశ మందిరంలో సోమవారం షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆద్వర్యం లో పిసిఆర్ చట్టం, 1955, ఎస్సీ/ఎస్టీ (అత్యాచార నిరోధక) చట్టం, 1989 అమలును సమీక్షించేందుకు జిల్లా స్థాయి విజిలెన్స్ ఽ మానిటరింగ్ కమిటీ సమావేశం సోమవారం నిర్వహించబడింది. ఈ సమావేశంలో జిల్లాలో ఎస్సీ/ఎస్టీ వర్గాలపై జరుగుతున్న అఘాయిత్యాల నివారణ, కేసుల విచారణ ప్రగతి, బాధితులకు అందిస్తున్న సహాయం తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా 26.03.2026 నాటికి ఎస్సీ/ఎస్టీ బాధితులకు ఎక్స్‌గ్రేషియా చెల్లింపుల స్థితి సమీక్షించి, 17.03.2026 నాటికి ఎస్సీ/ఎస్టీలపై జరిగిన అఘాయిత్యాలకు సంబంధించిన కొన్ని కేసులు ఇంకా విచారణలో పెండింగ్ లో ఉన్నట్లు గుర్తించారు. పెండింగ్ లో ఉన్న కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. ఎస్సీ/ఎస్టీలపై జరిగిన అఘాయిత్యాల కేసుల విచారణ వేగవంతం చేయడంపై దృష్టి సారించాలని సూచించారు. ప్రత్యేక కోర్టులో పీసీఆర్ ఎస్సీ/ఎస్టీ చట్టాల కింద నమోదైన కేసుల స్థితిని సమీక్షించారు. జిల్లాలో ఎస్సీ/ఎస్టీ వర్గాల భద్రత , సంక్షేమం కోసం అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశం లో చైతన్య రెడ్డి , అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ , విక్టర్ అడిషనల్ కలెక్టర్( బాన్సువాడ, యెల్లారెడ్డి ,.పి. వెంకటేష్ , జిల్లా షెడ్యూల్డ్ కులాల అధికా రి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వానికి మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి డెడ్ లైన్

-రంగాయ చెరువు ప్రాజెక్ట్ పనులు పూర్తి చేయకుండా రైతుల పంటలు ఎండబెడుతున్నారు..
-బీఆర్ఎస్ కు పేరు వస్తుందనే పెండింగ్ లో పనులు..
-నేల రోజుల్లో కాలువల పనులు పూర్తి చేయకపోతే రైతుల తిరుగుబాటు తప్పదు..
-రామప్ప - రంగాయి చెరువు - పాకాల ప్రాజెక్ట్ లో భాగమైన కాలువల నిర్మాణ పనులను పూర్తి చేయకుండా కాంగ్రెస్ రైతులను ఇబ్బందులు పెడుతుందని మాజీ
-ఎమ్మెల్యే, బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నేత పెద్ది సుదర్శన్ రెడ్డి మండిపడ్డారు.

నర్సంపేట మార్చి 30 తెలంగాణ పత్రిక





నర్సంపేట నియోజకవర్గం నల్లబెల్లి మండలం రుద్రగూడెంలో రంగయ్య చెరువు కాలువల పనులు పూర్తి చేసి పంటలకు నీళ్లు ఇవ్వాలని రైతులు నిరసన తెలిపారు..రుద్రగూడెం రంగయ్య చెరువు కాలువ వద్ద రోడ్డుపై బైఠాయించి రైతులు నిరసన తెలిపారు.. ఈ నిరసనకు బీఆర్ఎస్ పార్టీ మద్దతు తెలిపింది. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ సీనియర్ నేత మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరయ్యారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వం లో గోదావరి జలాలను నర్సంపేట నియోజక వర్గానికి తరలించే క్రమంలో 3.5 టీఎంసీ నీళ్లను రంగాయి చెరువుకు తరలించే పనులు విజయవంతంగా పూర్తి చేసాం..కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పటై 2ఏండ్లు పూర్తి ఐనా నేటికీ కాలువల నిర్మాణం పనులు పూర్తి చేయలేదు..గోదావరి జిల్లాలు రంగాయ చెరువు లో అందుబాటులో ఉన్న కాలువల పనులు పూర్తిగా గత రెండు సంవత్సరాలుగా పంటలు ఎండిపోతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం చోద్యం చూస్తుంది..సుమారు 87% పనులు పూర్తయిన మిగిలిన పనులను పూర్తి చేయకుండా రైతుల పంటలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎండబెడుతుంది..నర్సంపేట రైతాంగం బంగారు పంటలు పండించాలని గోదావరి జలాలను నర్సంపేటకు తీసుకురావడం జరిగింది..తలాపుల నీళ్లు ఉన్నా చిన్న చిన్న పనులు పూర్తి చేయగా రైతుల పంటలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎండబెడుతుంది..బిఆర్ఎస్ హయంలో పూర్తయిన ప్రాజెక్టును అక్కడక్కడ మిగిలిపోయిన పనులను రెండేళ్లుగా పూర్తి చేయకుండా రైతులను కాంగ్రెస్ మోసం చేస్తుంది..నర్సంపేట, నల్లబెల్లి, దుగ్గొండి మండలాల 68 గ్రామాల రైతుల పంటలకు సాగు నీటిని అందించే రంగయ్య చెరువు ప్రాజెక్ట్ ను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నాది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ,జిల్లాకు అనేక సార్లు వచ్చిన ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి రంగయ్య చెరువు ప్రాజెక్టు పై ఒక్కసారి కూడా అధికారులతో సమీక్ష చేయలేదు ,32 వేల 500 ఎకరాలకు సాగు నీరు ఇచ్చే ఈ ప్రాజెక్టు కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడూ నేను శాసన సభ్యుడిగా అద్భుతమైనటువంటి ప్రాజెక్టుగా తీర్చిదిద్దడం జరిగింది ,రీ డిజైన్ చేసి ఒక్క ఎకరం ముంపు లేకుండా, ప్రతి చెరువు కుంట ప్రత్యేక సర్వే నిర్వహించి , అనేక అనుమతులు తీసుకువచ్చి, లెఫ్ట్ కెనాల్, రైట్ కెనాల్ లింక్ మెయిన్ కెనాల్, ద్వారా 32వేల 500 ఎకరాల పంటకు నీళ్ళు ఇచ్చే ప్రాజెక్ట్ గా రూపొందించాము 87శాతం పనులను పూర్తి చేసాము, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 28 నెలలు గడిచిన ఒక్క శాతం పనులు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టలేదు. ఒక్కనాడు కూడా సమీక్ష చేయలేదు, కొత్తగా నిధులు రావాల్సిన అవసరం లేదు, నిధులు మెగా ఏజెన్సీ టెండర్ ద్వారా 40 కోట్ల రూపాయలు నిల్వ ఉన్నాయి, ఆ నిల్వ ఉన్న నిధులు ఖర్చుపెట్టండి ... దొంతి మాధవరెడ్డి కాంట్రాక్టర్ కాబట్టి ఎప్పుడూ ఊర్లు ముంచుదామ, వేల ఎకరాల పంటను ముంచుదామా, అమాయకు గిరిజన భూములలో ప్రాజెక్టు కట్టి, పెద్ద ఎత్తున కోట్ల రూపాయలు సంపాదించుకోవాలని ఆశ మాత్రమే ఉన్నదీ ,కాలువల పనుల నిర్మాణం గురించి,మరమ్మతుల గురించి ఎన్నడు ఆలోచించలేదు,నిర్మాణమైన కాలువల నుండి గోదావరి జలాలు ప్రతి ఎకరానికి పోయే విధానంగా పంట కాలువలు, చిన్న కాలువలు, తవ్వించడానికి ఇంకా 40 కోట్ల రూపాయలు నిధులు నిల్వ ఉన్నాయి....40 కోట్ల రూపాయలు వెంటనే ఖర్చు చేయాలి, అధికారులతో వెంటనే సమీక్ష నిర్వహించాలి , ఎండాకాలం సీజన్ పూర్తయ్యే వరకు పంట కాలువలను పూర్తి చేసి రెండో పంటకు నిరందించాలి, నేషనల్ హైవే 365 కి సంబంధించి కాలువ అటు ఇటు తవ్వడం జరిగింది 365 నేషనల్ హైవే కాబట్టి డిల్లీ నుంచి అనుమతులు రావాలని ఆనాడు నేను శాసన సభ్యుడిగా ఉన్నప్పుడూ ఢిల్లీకి అనుమతులు కొరకు పంపివ్వడం జరిగింది...దానికి సంబంధించి ఒక్కనాడు అధికార పార్టీ వాళ్ళు సమీక్షించే పరిస్థితి లేదు ,ఇప్పటికీ కూడా వాళ్ళు తవ్వే పరిస్థితి లేదూ, అనుమతులు తెచ్చే పరిస్థితి లేదు, రాజకీయ కుట్రలు ఏమైనా ఉంటే నాపైన చేయండి కానీ రైతులకు ఉపయోగపడే ప్రాజెక్టుపైనా కాదు,రంగయ్య చెరువు ప్రాజెక్టు కాలువనిర్మానం పైన గత రెండేళ్లుగా ఒక సమీక్ష కూడా స్థానిక ఎమ్మెల్యే నిర్వహించకపోవడం రైతుల పాలిట శాపంగా మారింది..కాలువలను నిర్మాణం మరమ్మత్తుల కోసం 40 కోట్ల నిధులు నిల్వ ఉన్నప్పటికీ పనులు చేయకుండా ఎమ్మెల్యే రైతులను మోసం చేస్తున్నారు..నిధులు ఉన్నప్పటికీ పనులు చేయించే నాయకత్వం లేకపోవడం నర్సంపేట రైతుల పాలిట శాపంగా మారింది..కాలువలు నిర్మాణం కోసం భూసేకరణలో భాగంగా నాడు రైతులకు మార్కెట్ ధరను మించి పరిహారం ఇప్పించడం జరిగింది..నేడు మిగిలిన కాలువలకు మార్కెట్ ధరను మించి రైతులకు చెల్లించాల్సిందే.. ఆ బాధ్యత బిఆర్ఎస్ తీసుకుంటుంది..మిగిలిన పనులు పూర్తి చేసేందుకు కాంగ్రెస్కు నెలరోజుల డెడ్లైన్ విధిస్తున్నం..లేనిపక్షంలో రైతుల తిరుగుబాటును కాంగ్రెస్ ప్రభుత్వం ఎమ్మెల్యే మాధవరెడ్డి చవి చూడాల్సి ఉంటుంది..తక్షణమే కాలువల పనులు పూర్తి చేసి రైతాంగానికి నీరు ఇవ్వాలి..ఈ నిరసన ఆరంభం మాత్రమే.. తదుపరి నర్సంపేట నియోజకవర్గం కలెక్టరేట్ ను ముట్టడిస్తాం.. నీళ్లిస్తే కేసీఆర్కు పేరు వస్తుందని పనులను ప్రాజెక్టును నిర్వీర్యం చేసే కుట్ర జరుగుతుంది..నీళ్లు ఉన్న పనులు పూర్తి చేయలేని కాంగ్రెస్ అసమర్థత వల్ల వేల ఎకరాల్లో రైతుల పంటలు ఎండుతున్నాయి..నెల రోజుల్లో పనులను పూర్తి చేసి రైతులకు నీళ్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం.. లేనిపక్షంలో రైతులు ఎమ్మెల్యేను గ్రామాల్లో తిరగనివ్వరని హెచ్చరిస్తున్నాం.. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ లు నియోజకవర్గ కోఆర్డినేటర్ మండల పార్టీ అధ్యక్షులు మండల ఎన్నికల కన్వీనర్ మాజీ ఎంపీపీలు మాజీ జడ్పిటిసిలు, నియోజకవర్గ నాయకులు, మండల పార్టీ నాయకులు, క్లస్టర్ బాధ్యులు,వైస్ ఎంపీపీ, అనుబంధ సంఘాల నాయకులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు సర్పంచులు,ఉపసర్పంచ్ లు, పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు...

# గంగాపూర్ చెరువు వద్ద ఘోర ప్రమాదం

-ఆ మార్గంలో వస్తున్న జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు వెంటనే స్పందించారు





మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 30 మార్చి

రామాయంపేట వెళ్లే మార్గంలో గంగాపూర్ చెరువు సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. డీసీఎం వాహనం, ఆటో ఢీకొనడంతో ఆటో పూర్తిగా నుజ్జునుజ్జు అయింది. అప్పటికే ఆ మార్గంలో వస్తున్న జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ప్రమాదాన్ని గమనించి వెంటనే స్పందించారు. తన వెంట ఉన్న క్యూ ఆర్ టీ (QRT) సిబ్బందిని సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు.సిబ్బంది అక్బర్, హరీష్, యాదగిరి చాకచక్యంగా వ్యవహరించి క్షతగాత్రులను బయటకు తీసారు. అక్కడ ఒక్క స్ట్రెచర్ మాత్రమే ఉండగా, కాలు విరిగిన మహిళను కానిస్టేబుల్ యాదగిరి స్వయంగా చేతులపై ఎత్తుకుని అంబులెన్స్‌లో ఎక్కించి ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి గురైన వాహనాన్ని రోడ్డుపక్కకు జరిపి ట్రాఫిక్ అంతరాయం లేకుండా క్లియర్ చేశారు.త్వరగా స్పందించి సహాయక చర్యలు చేపట్టిన సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

# ఆరెగూడెం గ్రామంలో మేకల సంత వేలంపాట



వెల్దుర్తిమండల ప్రతినిధి, మార్చ్ 30 (తెలంగాణ పత్రిక):

వెల్దుర్తి మండలం ఆరెగూడెం గ్రామంలో సోమవారం మేకల సంత వేలంపాట నిర్వహించారు. సర్పంచ్ చైతన్య హనుమంత్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన బహిరంగ వేలంపాటలో 2026-27 సంవత్సరానికి గాను కర్రే నర్సింలు అనే వ్యక్తి 61 500 రూపాయలకు మేకల సంత వేలంపాట ద్వారా దక్కించుకున్నారు. 12 నెలల పాటు మేకల సంత నిర్వహించుకునేందుకు అవకాశాన్ని కల్పించారు.పంచాయతీ కార్యదర్శి తెలిపారుఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శేఖర్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వేసవి కాలంలో పరిశ్రమలలో అగ్ని ప్రమాదల నివారణకు చర్యలు చేపట్టాలి

-ప్రజా పాలన 99 రోజుల ప్రగతి ప్రణాళికజిల్లాలో పటిష్టంగా అమలు కావాలి.
-జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్







మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 30 మార్చి

వేసవికాలం పరిశ్రమలలో అగ్ని ప్రమాదం జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ పరిశ్రమల మేనేజర్ ప్రకాష్ రావు ను పరిశ్రమల అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. వివిధ శాఖల అనుమతులను నిర్నీత గడువు లోగా మంజూరు చేయవలసిందిగా ఆదేశించడం జరిగింది.జిల్లాస్థాయి రాయితీలను మంజూరు చేయడం జరిగింది. వేసవి కాలంలో పరిశ్రమలు ఎటువంటి అగ్నిప్రమాదాలు, ప్రమాదాలు జరగకుండా ముందస్తు నియంత్రణ చర్యలు తీసుకోవాలని కర్మాగార శాఖ అధికారులకు సూచించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం జిల్లాలో అమలు కావాలని మున్సిపాలిటీ బడ్జెట్ సమావేశాలు సమర్థవంతంగా నిర్వహించాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కర్మగారా అధికారులు పాల్గొన్నారు.

# ఈరోజు జిహెచ్ఎంసి మేడ్చల్

## రూరల్ జిల్లా అబ్జర్వర్ ఎస్ రామచంద్ర రెడ్డి





జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)30 మార్చి

పలు డివిజన్ల కమిటీల కోసం అభిప్రాయం సేకరించి రాష్ట్ర పార్టీకి పంపడం జరిగింది ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు బుద్ధిశ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శోభరెడ్డి, ప్రధాన కార్యదర్శిలు మోహన్ రెడ్డి, గోనె శ్రీనివాస్, జోగులాంబ గద్వాల జిల్లా ఉప అధ్యక్షులు సంఘాల సంజీవరెడ్డి,పలువురు డివిజన్ అధ్యక్షులు, రాష్ట్ర జిల్లా నాయకులు మరియు స్థానిక బీజేపీ నాయకులు పాలుగోన్నారు.

# కుల వివక్ష లేని సమాజమే లక్ష్యం



-ఎస్సై శ్రీనివాస్ గౌడ్

పాపన్నపేట, ప్రతినిధి మార్చి 30:(తెలంగాణ పత్రిక)

కుల వివక్ష లేని సమాజ నిర్మాణమే ధ్యేయమని ఎస్సై శ్రీనివాస్ గౌడ్ అన్నారు. సోమవారం నామాపూర్‌లో నిర్వహించిన పౌర హక్కుల దినోత్సవంలో ఆయన మాట్లాడారు. రాజ్యాంగం కల్పించిన సమాన హక్కులను గౌరవిస్తూ, గ్రామాల్లో అందరూ సోదరభావంతో మెలగాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బేతమ్మ దశరథ్, ఆర్ఐ సత్తు స్వామి, కార్యదర్శి స్నేహ పాల్గొన్నారు.ద

# పచ్చర్ల గ్రామ ప్రజల విన్నపం

-గౌరవనీయులైన పచ్చర్ల గ్రామ సర్పంచ్ గారికి మరియు సంబంధిత

అధికారుల దృష్టికి..

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)మార్చి 30

నమస్కారం. మన పచ్చర్ల గ్రామంలో పెండింగ్‌లో ఉన్న పంచాయతీ భవనం మరియు అంగన్‌వాడీ భవన నిర్మాణాల గురించి గ్రామ ప్రజల తరపున ఈ విన్నపం చేస్తున్నాము. ప్రస్తుతం మాకు ఎదురవుతున్న సమస్యలు గ్రామ సభల ఇబ్బంది పంచాయతీ భవనం అందుబాటులో లేకపోవడం వల్ల గ్రామ సభలు నిర్వహించినప్పుడు ప్రజలు కూర్చోవడానికి, చర్చలు జరపడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సరైన వసతి లేక గ్రామ సమస్యల పరిష్కారంలో ఆలస్యం జరుగుతోంది. చిన్న పిల్లల అంగన్‌వాడీ మన గ్రామ చిన్నారులకు పౌష్టికాహారం మరియు విద్య అందే అంగన్‌వాడీ కేంద్రం నిర్మాణం త్వరగా పూర్తి కావాలి. ప్రస్తుతం భవనం లేక చిన్న పిల్లలు చాలా ఇబ్బంది పడుతున్నారు. కావున, సర్పంచ్ గారు మరియు అధికారులు స్పందించి, మన పచ్చర్ల గ్రామ చిన్నారుల భవిష్యత్తు కోసం మరియు గ్రామ పరిపాలన సౌలభ్యం కోసం ఈ భవన నిర్మాణాలను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని కోరుతున్నము.

## బోధన్ పోలీస్ స్టేషన్ పరిధిలో 8 మందికి జైలు శిక్ష

తెలంగాణ పత్రిక ప్రెస్ రిపోర్టర్ మోహన్ బోధన్. మార్చి 30

బోధన్ పట్టణంలో పాత బస్టాండ్ వద్ద ప్రజలను ఇబ్బంది కలిగించే విధంగా ఇరువర్గాలు గొడవ పడుతూ ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్న ఆరు గురికి బోధన్ పోలీసులు వారిపై కేసు నమోదు చేసి బోధన్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ శేష తల్ప సాయి ముందు హాజరుపరచగా వారందరికీ రెండు రోజుల జైలు శిక్ష విధించినారు. గోశాల ఏరియాలో మట్కా నిర్వహిస్తున్న షేక్ రసూల్ కు 5000 రూపాయల జరిమానా తో పాటు నాలుగు రోజుల జైలు శిక్ష విధించినారు. గోశాల కి చెందిన అయూబ్ తన ట్రాక్టర్ ను నిర్లక్ష్యంగా, అతివేగంగా నడిపినందుకు గాను ఐదువేల జరిమానా తో పాటు (వారం) 7 రోజుల జైలు శిక్ష సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ శేషతల్ప సాయి గారు విధించారు.

# చిత్తశుద్ది ఉంటే ఓవైసీ పై చర్య తీసుకోండి

-మొదటిపేజీ తరువాయి

హేట్ స్పీచ్ బిల్లుపై చిత్తశుద్ధి ఉంటే, మొదట తెలంగాణ ప్రభుత్వం.. అక్బరుద్దీన్ ఓవైసీపై చర్యలు తీసుకోవాలని ఎంపీ లక్ష్మణ్ డిమాండ్ చేశారు. కానీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు. రాజ్యసభలో ఓబీసీ రిజర్వేషన్ల అంశాన్ని ప్రస్తావనకు తీసుకువస్తే కాంగ్రెస్ సహా విపక్షాలు అడ్డుకున్నాయని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ విమర్శించారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. ప్రతిపక్ష పార్టీ కాంగ్రెస్, అన్ని విపక్షాలు ఏకమై తన గొంతు నొక్కే ప్రయత్నం చేశారని మండిపడ్డారు. ఓబీసీల్లో ముస్లింలను మూకుమ్మడిగా చేరుస్తున్నారని.. ఓబీసీలు వెనకపడటానికి కారణమవుతున్నారని ఆరోపించారు. ఓబీసీల పొట్ట కొట్టే ప్రయత్నం చేస్తున్నారని ఎంపీ అన్నారు. ప్రతిపక్ష నాయకుడు మల్లికార్జున ఖర్గేతో సహా అందరూ అడ్డుకున్నారని తెలిపారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లిం సమాజాన్ని కులంగా గుర్తించి ఓబీసీ జాబితాలో చేర్చిందని... 4 శాతం రిజర్వేషన్ ఇచ్చినట్లు ఎంపీ చెప్పారు. బెంగాల్, తమిళనాడు, కేరళ, తెలంగాణలోనూ ముస్లింలకు రిజర్వేషన్లు కల్పించారని తెలిపారు. పోటీపడి ఒక వర్గం ఓట్ల కోసం కక్కుర్తి పడుతున్నారని అన్నారు. గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల స్థానాల్లో ముస్లింలే పోటీ చేశారన్నారు.

## జిల్లా న్యాయమూర్తి నిర్మల గీతాంబ ని మర్యాద పూర్వకంగా కలిసిన నర్సంపేట బార్ అసోసియేషన్ కార్యవర్గము



నర్సంపేట మార్చి 30 తెలంగాణ పత్రిక

హనంకొండ, పిడిజే కోర్ట్ వరంగల్ జిల్లా జడ్జి చాంబర్ లో ఇటీవల ఎన్నికైన తెలంగాణ బార్ కౌన్సిల్ మెంబెర్ ముద్దసాని.సహోధర్ రెడ్డి, సీనియర్ అడ్వకెట్ అంబటి. శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఇటీవల ఎన్నుకోబడ్డ నర్సంపేట బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం 2026-27 అధ్యక్షులుగా సిలువేరు.కిరన్ కుమార్, కార్యదర్శి అంబటి.రాజకుమార్, ఉపాధ్యక్షులు కోడిదేల.సాత్విక, సహాయ కార్యదర్శి మహమ్మద్ రఫి, కోశాధికారి. బొడ్డుపల్లి. అజయ్ పుష్ప గుచ్చముతో కలిశారు, ఈ సందర్బంగా అంబటి. శ్రీనివాస్ సీనియర్ న్యాయవాది మాట్లాడుతు నర్సంపేట న్యాయస్థాన సంబంధిత భవనాలు బార్ లో ఉన్న అవసరమైన సదుపాయలు తదితర కీలక అభివృద్ధి అంశాలు న్యాయమూర్తి శ్రీమతి నిర్మలా గీతాంబ వద్ద చర్చించడం జరిగింది, వారు వెంటనే స్పందించి స్పందించి హైకోర్టు అనుమతికై పంపిస్తానని చెప్పారు, ఇట్టి కార్యక్రమం లో పూర్వ అధ్యక్షులు కోడిదేల. సంజయ్ కుమార్, జన్ను.మహేందర్, రంగనాధ స్వామి, సురేందర్ ఎజీపి పాల్గొన్నారు, చివరగా నూతన కార్యవర్గమునకు శుభాకాంక్షలు తెలిపారు.

# ఉపాధ్యాయ వృత్తి మహోన్నతమైనది



ఎలిగేడు, మార్చ్30, (తెలంగాణ పత్రిక)

అన్ని రంగాల్లోని వృత్తుల కంటే ఉపాధ్యాయ వృత్తి మహోన్నతమైనదని సర్పంచ్ కవ్వంపల్లి బాపయ్య అన్నారు. సోమవారం ఎలిగేడు మండల్ సుల్తాన్ పూర్ గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పనిచేస్తున్న ఎస్ఏ ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుడు రాములు ఉద్యోగ పదవీ విరమణ సన్మాన సభ పాఠశాల ఆవరణలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాల్సింది ఉపాధ్యాయులేనన్నారు. ఎంఈఓ నరేంద్ర చారి మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి పదవి విరమణ తప్పనిసరిగా ఉంటుందని ఉద్యోగ కర్తవ్యంలో సమయపాలన పాటిస్తూ ఎంతోమంది విద్యార్థులను ఉత్తమ విద్యార్థులు అతిధి ఘనత రాములు సార్ కే దక్కిందని అన్నారు. ఉద్యోగ విరమణ పొందిన రాములు దంపతులను పూలమాలలు శాలువలతో ఘనంగా ఘనంగా సన్మానించి మెమొంటోల్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ నరేంద్ర చారి గ్రామ ప్రత్యేక అధికారి జాలి రంగారెడ్డి, జిల్లా విద్యాశాఖ తరపున జగదీశ్వర్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సిరికొండ భాగ్యలక్ష్మి, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం అప్పిడి సంతోష్ రెడ్డి, పాఠశాల మాజీ హెచ్ఎఫ్ సుదర్శన్, మాజీ సర్పంచ్ అర్చనపల్లి వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సింగరేణి గ్యాస్ సరఫరాలో అవకతవకలు

-నెలలుగా వంట గ్యాస్ లేక ప్రజల ఇబ్బందులు
-బ్లాక్ మార్కెట్ ఆరోపణలు
-దర్యాప్తు కోరుతున్న వినియోగదారులు




కొత్తగూడెం, మార్చి 30 (తెలంగాణ ప్రతినిధి):

సింగరేణి గ్యాస్ సరఫరాలో అవకతవకలు జరుగుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. గత మూడు నెలలుగా గ్యాస్ సిలిండర్లు అందక వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు బాధితులు వెల్లడించారు. తలారి శ్రీనివాస్ (భార్య అనురాధ) మాట్లాడుతూ, తాము మూడు నెలలుగా గ్యాస్ కోసం ఎదురుచూస్తున్నప్పటికీ సరఫరా జరగడం లేదని తెలిపారు. పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా ఎటువంటి స్పందన లేకపోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు. వనందస్ గడ్డకు చెందిన బానోతు లక్ష్మణ్ కుటుంబ సభ్యులు ఫిబ్రవరి 27న గ్యాస్ బుక్ చేసినప్పటికీ ఇప్పటివరకు సిలిండర్ అందించలేదని తెలిపారు. ఇదే పరిస్థితి పలువురు వినియోగదారులకు ఎదురవుతోందని పేర్కొన్నారు. మేధరబస్తీకి చెందిన బానోతు కృష్ణ మాట్లాడుతూ, వినియోగదారులకు రావాల్సిన గ్యాస్ సిలిండర్లను బ్లాక్ మార్కెట్‌లో అధిక ధరలకు విక్రయిస్తున్నారని ఆరోపించారు. గ్యాస్ సరఫరా పేరుతో మోసం జరుగుతోందని అన్నారు. కొంతమంది వినియోగదారుల ఆరోపణల ప్రకారం, సింగరేణి కార్మికుల మొబైల్‌లకు వచ్చే ఓటీపీ నంబర్లను సేకరించి, ఆ సిలిండర్లను ఇతరులకు మళ్లిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారంపై సింగరేణి సూపర్ బజార్ డివిజనల్ మేనేజర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు. సంబంధిత కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ ఘటనపై సింగరేణి యాజమాన్యం వెంటనే స్పందించి, సమగ్ర విచారణ జరిపించి, బ్లాక్ మార్కెట్‌లో గ్యాస్ విక్రయిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు.

# ఏఐకేఎంఎస్ జాతీయ కార్యవర్గం కరపత్రాల ఆవిష్కరణ



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం మార్చి 30. (తెలంగాణ పత్రిక ప్రతినిధి)

మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రం లోని సీపీఐ (ఎం ఎల్) న్యూ డెమొక్రసీ పార్టీ కార్యాలయం లో ఏ ఐ కె ఎమ్ ఎస్. జాతీయ కార్యవర్గం ముద్రించిన కరపత్రాలను ఆవిష్కరించారు. అఖిల భారత రైతు కూలి సంఘం ( ఏఐకేఎంఎస్) జాతీయ జనరల్ కౌన్సిల్ ను జయ ప్రదం చేయండని పిలుపునిచ్చారు. 2026 ఏప్రిల్ 4,5 తేదిల్లో గుంటూరు లో కామ్రేడ్ మాదాల నారాయణ స్వామి హాల్ (వైన్ మర్చంట్స్ అసోసియేషన్ భవనం) లో జరిగే ఏఐకేఎంఎస్. జాతీయ జనరల్ కౌన్సిల్ ను జయ ప్రదం చేయాలని, అఖిల భారత రైతు కూలి సంఘం ( ఏఐకేఎంఎస్) రాష్ట్ర అధ్యక్షుడు కామ్రేడ్ మొగిలి ప్రతాప్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ జనరల్ కౌన్సిల్ లో దేశ వ్యాప్తంగా వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న సంక్షోభం - పరిస్థితులు పై చర్చించి భవిష్యత్ కార్యాచరణను రూపొందించుకోవడం జరుగుతుందన్నారు. దేశంలో రైతాంగం, రైతులు, కూలీలు, పీడిత ప్రజానీకం ఎదుర్కొంటున్న సమస్యల పై, రైతాంగ పంటలకు గిట్టుబాటు ధరల కై ఏఐకేఎంఎస్. నిరంతరం ఉద్యమిస్తుందని కామ్రేడ్ ప్రతాప్ రెడ్డి అన్నారు. బడా భూర్జువా- బడా భూస్వామ్య వర్గాల ప్రభుత్వా లు ఎన్ని మారిన పేద ప్రజలు కూడు, గూడు, గుడ్డ, భూమి కరవై అల్లాడుతున్నారన్నారు. భూమి, భుక్తి, విముక్తి కోసం నాటి సంతాలులు, ముండాలు దగ్గర నుండి తేబాగా , తెలంగాణా సాయుధ రైతాంగ పోరాటం, నక్షల్ బరి, శ్రీకాకుళ, గోదావరి లోయ ప్రతిఘటన పోరాటాలు, దండకారణ్య పోరాటాలు రాజ్యహింసను , అణచి వేతను తట్టుకుని మళ్లీ మళ్లీ తలెత్తుతూనే ఉన్నాయన్నారు. అర్ధ వలస - అర్ధ భూస్వామ్య వ్యవస్థ రద్దుకై, దున్నేవానికే భూమికై, వ్యవసాయక విప్లవ సాధనకై రైతు- కూలీలు, పీడిత ప్రజానీకం ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో కామ్రేడ్ లు జోగ రణధీర్, సాంబరాజు, పడిగే శ్రీను, భూక్య వాగ్య, పర్షియా, జే. మధు, ఎస్ కె. బాబన్న, సాజిద్, సీపీఐ (ఎంఎల్ ) న్యూ డెమొక్రసీ పార్టీ వివిధ ప్రజా సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## జన గణన తొలి విడత ఇండ్ల ప్రక్రియ సమర్ధవంతంగా నిర్వహించాలి



-భారతి హోళీ కేరి డైరెక్టర్ ఆఫ్ సెన్సెస్

కామారెడ్డి ,మార్చ్ 30, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

జనగణన--2027 తొలి విడతలో భాగంగా ఇండ్ల గణన ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని డైరెక్టర్ ఆఫ్ సెన్సస్ భారతి హోళీకేరి సూచించారు. సోమవారం హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా జనగణన అధికారులతో జనగణన, ఇండ్ల గణన విధానాలు, మ్యాప్ తయారీ, ఎన్యుమరేటర్లు సూపర్వైజర్ల నియామకంపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జనగణన కార్యక్రమంలో ఇండ్ల గణనను కచ్చితంగా నిర్వహించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రక్రియ నిర్వహణలో సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కలిగి ఉండాలని, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా డిజిటల్ పద్ధతిలో గణన చేపట్టాలని సూచించారు. దేశంలో తొలిసారిగా జనగణన పూర్తిగా డిజిటల్ విధానంలో నిర్వహించబడుతోందని పేర్కొన్నారు. మే 11 నుండి జూన్ 9 వరకు ఇండ్ల గణన కార్యక్రమం కొనసాగుతుందని, ఈ సమయంలో కుటుంబాల వివరాలను పూర్తిగా నమోదు చేయనున్నట్లు తెలిపారు. ముందస్తు సన్నాహక పనులు వెంటనే ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. యాప్ నిర్వహణలో సాంకేతిక సమస్యలు తలెత్తినట్లయితే వెంటనే పరిష్కరించాలని సూచించారు. మండలాల వారీగా ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్ల నియామకం చేపట్టి, ఎన్యుమరేటర్ బ్లాక్/హౌస్ లిస్టింగ్ బ్లాక్‌లను రూపొందించాలని, క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా విధులు నిర్వహించాలని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, ఇప్పటికే సంబంధిత అధికారులకు శిక్షణ ఇవ్వడం జరుగుతున్నదని తెలిపారు. జిల్లాలో జనగణన--2027 తొలి విడత ఇండ్ల గణనను అధికారులు, సిబ్బంది సమన్వయంతో విజయవంతంగా నిర్వహిస్తామని ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ప్రక్రియను పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు విక్టర్, మధుమోహన్, సబ్ కలెక్టర్ కిరణ్మయి, ముఖ్య ప్రణాళిక అధికారి రఘునందన్ రావు , సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# ఘనంగా “ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక

**-ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తీగలవేణి**

**పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం మార్చి 30. (తెలంగాణ పత్రిక ప్రతినిధి)**

మహబూబాబాద్ జిల్లా, ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక లో భాగంగా, తీగలవేణి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణ లో, మెగా స్పెషాలిటీ హెల్త్ క్యాంపు ను జిల్లా వైద్యా ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి. రవి రాథోడ్ ఆదేశానుసారం, డాక్టర్ సారంగం అధికారి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఓర రాంబాబు పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమాన్ని, తీగలవేణి గ్రామ సర్పంచ్ ధరావత్ రాజు, ఉపసర్పంచ్ జాటోత్ శోభ, రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ మాట్లాడుతూ.. ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ ప్రాధాన్యతని, నిపుణులైన వైద్యులతో స్థానికంగానే ఉచిత వైద్య సేవలు



అందించడం శుభపరిణా మమని కొనియాడారు. ఈ శిబిరంలో, జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్, స్త్రీ వైద్య నిపుణులు, కంటి, దంత, శిశు వైద్య నిపుణులు, మొత్తం 132 మంది బాధితులకు పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సారంగం, స్థానిక వైద్యాధికారి డాక్టర్ రాంబాబు, స్పెషాలిటీ వైద్యులు, జనరల్ మెడిసిన్ వైద్యురాలు



డాక్టర్ అపూర్వ, స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్ పూజిత, డాక్టర్ కార్తీక్ పీడియాట్రిషన్, డాక్టర్ శ్రీవల్లి ఆప్తమాలోజి, డాక్టర్ రాజ్ కుమార్ డెంటిస్ట్, ఆర్థోపెడిక్ డాక్టర్ ఓం ప్రకాష్, కె.వి.రాజు హెల్త్ ఎడ్యుకేటర్, హెచ్ ఈ ఓ లోక్య, సూపర్వైజర్స్ రమేష్, శానుబేగం, సీనియర్ అసిస్టెంట్ ఉమామని, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ పి వి టీకా పంపిణి శిబిరం ను ప్రారంభించిన సర్పంచ్

**కామారెడ్డి ,మార్చి 30, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**



ప్రభుత్వం నిర్వహిస్తున్న గర్భశయ ముఖ కాన్సర్ నివారణ టీకా పంపిణి శిబిరాన్ని కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలోనిసామజిక ఆరోగ్య కేంద్రంలో గ్రామ సర్పంచ్ ఐరేణి నర్సయ్య సోమవారం ప్రారంభించారు. మొదటి రోజు 34 మంది బాలికలకు హెచ్ పి వి టీకా ఇవ్వడం జరిగింది.14 నుండి 15 సంవత్సరాల బాలికలందరు ఇట్టి టీకా తీసుకోవాలని డిప్యూటీ డిఎంహెచ్వో రాంరెడ్డి తెలిపారు.ఇట్టి కార్యకరములో సిహెచ్సి సూపెరండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు, బీబీపేట్ వైద్యాధికారి డాక్టర్సంతోష్ కుమార్, మాజీ జడ్పీటీసీ తిర్మల్ గౌడ్, ఉపర్పంచ్ బొమ్మెర శ్రీనివాస్, దోమకొండ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అనంతరెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సీతారామ మధు ఏఎంసీ డైరెక్టర్ గోపాల్ రెడ్డి, డీసీసీ నాయకులు తాట్పల్లి శ్రీకాంత్ స్వామి, ఆశవర్కర్లు, ఆరోగ్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వైద్య శిబిరంలో 216 మందికి వైద్య సేవలు





**తెలంగాణ పత్రిక, పినపాక నియోజకవర్గం ప్రతినిధి, మార్చి 30.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,పినపాక మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ ఆదేశాల మేరకు సోమవారం ప్రత్యేక ఆరోగ్య శిబిరం విజయవంతంగా నిర్వహించారు. ఈ శిబిరాన్ని ప్రత్యేక అధికారి తాతారావు, పినపాక సర్పంచ్ అలివేలు, తహసీల్దార్ గోపాల కృష్ణ ప్రారంభించారు.ఈ శిబిరంలో మొత్తం 216 మంది రోగులు వైద్య సేవలు పొందగా, అందులో పురుషులు 75 మంది, మహిళలు 141 మంది ఉన్నారు. మొత్తం 28 పరీక్షలు నిర్వహించారు.విభాగాల వారీగా చూస్తే ఆర్థోపెడిక్ విభాగంలో 36 మంది, పిల్లల వైద్య విభాగంలో 8 మంది, కంటి వైద్య విభాగంలో 21 మంది, జనరల్ మెడిసిన్‌లో 90 మంది, ప్రసూతి ఒ గైనకాలజీ విభాగంలో 61 మంది సేవలు పొందారు.ఈ శిబిరం ద్వారా గ్రామీణ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం జరిగిందని పినపాక మెడికల్ ఆఫీసర్లు దుర్గా భవాని, వేణు తెలిపారు.ఈ కార్యక్రమంలో నిపుణులైన వైద్యులు, మెడికల్ ఆఫీసర్లు, ఆర్బీఎస్కే బృందం, సూపర్వైజర్లు, ఎంఎల్హెచ్‌పీలు, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమస్యలపై నిర్భయంగా ఫిర్యాదు చేయండి

**-అదనపు జిల్లా ఎస్పీ శ్రీ ఎస్. మహేందర్**

**మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 30 మార్చి**

మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు జిల్లా ఎస్పీ ఎస్. మహేందర్ ప్రజల నుండి పిర్యాదులను స్వీకరించారు. జిల్లాలోని పలు గ్రామాల నుంచి వచ్చిన బాధితులు తమ సమస్యలు, వివాదాలు, పోలీసు సంబంధిత ఇబ్బందులను అదనపు ఎస్పీకి నేరుగా వివరించారు. ఈ సందర్భంగా ప్రతి ఫిర్యాదుదారునితో అదనపు ఎస్పీ గారు వ్యక్తిగతంగా మాట్లాడి, వారి సమస్యలను వివరంగా తెలుసుకున్నారు. అందిన పిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, సబ్‌ఇన్‌స్పెక్టర్లకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కొన్ని కేసుల విషయంలో సంబంధిత ఎస్‌హెచ్‌ఓలతో ఫోన్‌లో మాట్లాడి, సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ మాట్లాడుతూ, పోలీస్ శాఖ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని, ఎలాంటి పైరవీలు అవసరం లేకుండా నేరుగా పోలీస్ అధికారులను సంప్రదించాలని సూచించారు. చట్టపరమైన మార్గంలో ప్రతి ఒక్కరికీ న్యాయం అందించడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజలు నిర్భయంగా తమ సమస్యలను వెల్లడించాలని, పోలీస్ వ్యవస్థ పూర్తిగా ప్రజల కోసమేనని స్పష్టం చేశారు.



ప్రజావాణి కార్యక్రమం ద్వారా ఇప్పటికే అనేక సమస్యలు పరిష్కారమై, ప్రజల్లో పోలీస్ శాఖపై నమ్మకం మరింత పెరుగుతోందని అదనపు ఎస్పీ గారు పేర్కొన్నారు.

# ఆశా వర్కర్ల జీతాల సమస్యలపై నిరసన కార్యక్రమం

**తెలంగాణ పత్రిక, పినపాక ప్రతినిధి, మార్చి 30.**

చాలీచాలని జీతాలతో విధులు నిర్వహిస్తున్న ఆశా కార్యకర్తలకు సకాలంలో వేతనాలు అందడం లేదని పినపాక మండల ఆశా వర్కర్లు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద మాట్లాడారు. ఆశా వర్కర్లు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కొద్దిరోజులుగా కొత్తగూడెం జిల్లా కేంద్రంగా నిరసన తెలియజేస్తున్నామన్నారు . తమపై అనవసర నిర్బంధాలు విధించడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తూ, సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని ఆశా వర్కర్లు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పినపాక మండల



ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# ఆశ వర్కర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**-సమస్యల సాధన నిమిత్తం పరకాల మహా ధర్నాలో పాల్గొన్న ఆత్మకూరు ఆశ వర్కర్లు**

**ఆత్మకూరు మార్చి30, (తెలంగాణ పత్రిక):**

సోమవారం ఆత్మకూరు మండల ఆశ వర్కర్ల సమస్యల పరిష్కార నిమిత్తం పరకాల లో అంబేద్కర్ సెంటర్లో చేపట్టిన మహా ధర్నాలో పాల్గొన్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల ముందు మేనిఫెస్టోలో 18 వేల కనీస వేతనం ఇస్తామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని మాటలు చెప్పి అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడిచినా ఆ దిశగా చర్యలు లేవని అన్నారు. మొన్న ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్లో ఆశ వర్కర్లకు ఒక రూపాయి కూడా కేటాయించకుండా 18వేల వేతనం ఎలా చెల్లిస్తారని ప్రశ్నించారు . 20 రోజులుగా ఆశ ఆడబిడ్డలు రోడ్లమీదికి వస్తున్నా ఎవరికి పట్టింపు లేదని ఆవేదన వ్యక్తం చేశారు .రెండు నెలలుగా వేతనాలు పెండింగులో ఉంటే తమ కుటుంబాలు జీవనం కొనసాగడం ఎలా అని ప్రశ్నించారు.



ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు పోరాటం చేస్తామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆత్మకూరు ఆశ వర్కర్లు పెరుమాండ్ల రమ, పెరుమాండ్ల అన్నపూర్ణ ,తనుగుల ప్రసన్న ,కొమ్ము కోమల, కోయిల అన్నపూర్ణ, కోయిల రాధా ,ఇరస వడ్ల విజయలక్ష్మి, ఎలగొండ సుగుణ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శికి సన్మానం



**ఎలిగేడు, మార్చి30, (తెలంగాణ పత్రిక)**

రాకల్ దేవుపల్లి, జిపి కార్యాలయంలో నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన కార్యదర్శి అశోక్. నూతనంగా వచ్చిన పంచాయతీ కార్యదర్శి అశోకుని గ్రామ సర్పంచ్ మద్దెల రమాదేవి సంపత్ ఉపసర్పంచ్ శివకృష్ణలు శాలువాతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఇప్పటివరకు , ఇన్చార్జిగా సేవలందించిన పంచాయతీ కార్యదర్శి హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త పెన్షన్లను వెంటనే అమలు చేయాలి జిల్లా యాదగిరి




**వేములపల్లి ప్రతినిధి మార్చి30( తెలంగాణ పత్రిక)**

వృద్ధులు వితంతువులు వికలాంగులకు కొత్త పెన్షన్లు వెంటనే అమలు చేయాలని సిపిఐ పార్టీ మండల కార్యదర్శి జిల్లా యాదగిరి ఎంపీడీవో జితేందర్ రెడ్డి కి వినతి పత్రం అందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు మూడు సంవత్సరాలు అయినప్పటికీ రాష్ట్రంలో ఏ ఒక్కరికి కూడా కొత్త పెన్షన్లు అమలు చేయలేదని మండిపడ్డారు ఎన్నికల హామీలో భాగంగా వృద్ధులు వితంతువులకు 4000 రూపాయలు వికలాంగులకు 6000 రూపాయలు పెన్షన్ ఇస్తామని మభ్యపెట్టి అధికారం వచ్చిన తర్వాత మొండి చేయి చూపించడం తగదన్నారు ఇచ్చిన హామీతో పాటు కొత్త పెన్షన్ కూడా మంజూరు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బస్కా పరమేష్ జిల్లా యశ్వంత్, వెంకన్న,శీను, సత్యం, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వేం వెంకట కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో





**పెద్ద గూడూరు/కొత్తగూడ/గంగారం:మార్చి 30.(తెలంగాణ పత్రిక ప్రతినిధి)**

మహబూబాబాద్ జిల్లా, గూడూరు పట్టణ కేంద్రంలో గతనాలుగు రోజుల క్రితం అనారోగ్య కారణాలతో మరణించిన, బిఆర్ఎస్ పార్టీ కి చెందిన కషిరబోయిన కొమురయ్య అలాగే మహీబూబి మృతి చెందగా, వారిరువురి స్వగృహాలకు వెళ్లి, వారి కుటుంబ సభ్యులకు పరామర్శించి, వారికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. తదానంతరం వారి ఒక్కొక్క కుటుంబానికి 50 పేజీల చొప్పున బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమం లో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం సంపత్ రావు, టౌన్ ప్రెసిడెంట్ చీదురు వెంకన్న, మండల మాజీ కో ఆప్షన్ ఎండి. రహీం పాషా, సీనియర్ నాయకులు వాంకుడోత్ కటార్ సింగ్, సంపంగి రాములు, వల్లెపు శ్రీనివాస్, భూక్య సురేష్ నాయక్, ఏదునూరి వెంకన్న, నూకల అశోక్ యాదవ్, తండా శ్రీహరి గౌడ్, తదితరులు ఉన్నారు.

## ట్రాక్టర్ ప్రమాదంలో గాయపడిన వృద్ధురాలు చికిత్స పొందుతూ మృతి



**వీణవంక ప్రతినిధి, మార్చి 30 ( తెలంగాణ పత్రిక).**

వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామంలో శ్రీరామనవమి ఉత్సవాలలో ట్రాక్టర్ ప్రమాదంలో గాయపడిన ఇరువురి మహిళలలో, ఒకరైన కనకంటి మణ్ణేమ్మ(85) చికిత్స పొందుతూ, సోమవారం ఉదయం మరణించగా వారి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేయడం జరుగుతుందని వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి తెలిపారు.